

# కేంద్ర సహకారం

## రాష్ట్ర పార్టీల అసత్య ప్రచారం

# కేంద్ర సహకారం

## రాష్ట్ర పార్టీల అసత్య ప్రచారం

భారతీయ జనతాపార్టీ, ఆంధ్రప్రదేశ్

విలువైన సలహాలు, సూచనలు చేసినందుకు....

**శ్రీ సోము వీర్రాజు**

**శ్రీమతి దగ్గుబాటి పురంధేశ్వరి**

**శ్రీ సునీల్ దేవ్‌ధర్**

**శ్రీ వై. సత్యకుమార్**

**శ్రీ జి.వి.ఎల్.నరసింహారావు**

**శ్రీ పాకా సత్యన్నారాయణ**

**శ్రీ దుగ్గరాజు శ్రీనివాసరావు**

ధన్యవాదాలు

సంపాదకులు

**శ్రీ సుధీష్ రాంభొట్ల**

**శ్రీ ఐ.వై.ఆర్. కృష్ణారావు**

భారతీయ జనతా పార్టీ
ఆంధ్రప్రదేశ్

# విషయ సూచిక


| | | |
|---|---|---|
| | మోసపూరిత ప్రచారాన్ని తిప్పికొడదాం | 7 |
| 1. | పోలవరం ... ఇదీ నిజం- ప్రధాని తలచుకోకుంటే పోలవరం పనులు సాగేనా? | 7 |
| 2. | వంధిమాగధులకు సాయం కోసమే చంద్రబాబు టేక్ ఓవర్ | 9 |
| 3. | కాంగ్రెస్ హయాంలోనే టెండర్... అప్పుడూ అవినీతి కంపు | 11 |
| 4. | జగన్ ప్రభుత్వమైనా చేసిందేమిటి? | 12 |
| 5. | ప్రధానపక్షాలకు ఏటీఎంలా మారిన పోలవరం | 12 |
| 6. | ఆర్ సిసి నివేదిక మేరకు ప్రాజెక్టు వ్యయం రూ. 47,725.74 కోట్లు | 15 |
| 7. | పోలవరం పూర్తి బాధ్యత కేంద్రానిదే- కేంద్ర జలశక్తి మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ | 15 |
| 8. | రెవెన్యూ లోటు | 17 |
| 9. | లక్షల కోట్ల ద్రవ్యం వచ్చినా అంతకుమించే ఖర్చులు | 19 |
| 10. | ఆంధ్రప్రదేశ్ కు రుణపరిమితిని పెంచిన కేంద్రం | 21 |
| 11. | విభజన చట్టంలో ఇచ్చిన విద్యాసంస్థలు.. ప్రాజెక్టులు | 22 |
| 12. | జాతీయ విద్యాసంస్థల స్థితిగతులు | 23 |
| 13. | చట్టంలో లేని మరో పది విద్యాసంస్థలు | 37 |
| 14. | ప్రధానమంత్రి ఆవాస్ యోజన (PMAY)లో ఆంధ్రప్రదేశ్ కే అగ్రస్థానం | 41 |
| 15. | మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట | 42 |
| 16. | National Infrastructure Pipeline (NIP) ద్వారా 8,16,583 కోట్ల పెట్టుబడులు | 46 |

17. ప్రభుత్వ పరిశీలనలోని ప్రాజెక్టులు 48

18. రాష్ట్రం వాటా చెల్లించక నెమ్మదించిన రైల్వే పనులు 49

19. పారిశ్రామిక ప్రగతికి తోడ్పడే ఇండస్ట్రియల్ కారిడార్లు 51

20. ప్రత్యేక హోదా...ప్రత్యేక సాయం 60

21. ప్యాకేజీ ఫార్ములా ముఖ్యమైన అంశాలు 64

22. నీతి ఆయోగ్ సిఫార్స్ తోనే వెనుకబడిన జిల్లాలకు
ప్రత్యేక అభివృద్ధి నిధులు 69

23. పారిశ్రామిక రాయితీలు 70

24. ఆంధ్రప్రదేశ్ రాజధాని నిర్మాణానికి కేంద్రం సాయం 70

25. విజయవాడ, విశాఖపట్నాలకు మెట్రో రైలు 71

26. విశాఖపట్నానికి రైల్వే జోన్ 71

27. జిల్లాల వారీగా కేంద్రం చేపట్టిన అభివృద్ధి పనులు 72

# మోసపూరిత ప్రచారాన్ని తిప్పికొడదాం

ఆంధ్రప్రదేశ్ అభ్యున్నతి కోసం భారతీయ జనతా పార్టీ కట్టుబడి వుంది. తెలుగు ప్రజల గుండెచప్పుడును ఎప్పటికప్పుడు కేంద్రానికి చేరవేస్తూ, వారి సమస్యల పరిష్కారానికి రాష్ట్ర పార్టీ నాయకులు నిరంతరం కృషి చేస్తున్నారు.

రాష్ట్ర విభజనానంతరం అయిదేళ్ల పాలనలో చంద్రబాబు నాయుడు రాజధానిని కూడా పూర్తి చేయలేని స్థితిలో నిలిచారు. తర్వాత ఏలుబడిలోకి వచ్చిన వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ సారథి జగన్ మోహన్ రెడ్డి మూడు రాజధానుల పేరుతో ప్రజలలో మళ్లీ భావోద్వేగాలను రెచ్చగొట్టారు.

ఎవరికి వారు తమ తమ స్వార్థ ప్రయోజనాల కోసం రాష్ట్ర భవిష్యత్తును, ప్రజాభ్యున్నతిని తాకట్టు పెట్టారు. ఉచిత పథకాల పేరుతో రాష్ట్రాన్ని రుణాంధ్రప్రదేశ్‌గా మార్చి ప్రజల జీవితాలతో ఆటలాడుకుంటున్నారు. పోలవరం సాగునీటి ప్రాజెక్టును నాటి ఏలికలు, నేటి పాలకులు కూడా ఒక ఏటీఎంలా చూస్తున్నారు. ప్రాజెక్టు పూర్తికి కేంద్రం నిధులివ్వడం లేదంటూ ప్రజానీకంలో భావోద్వేగాలను రెచ్చగొడుతూ ఎవరికి వారు తమ పబ్బం గడుపుకుంటున్నారు.

ఈ రెండు పక్షాలకు పోలవరం పూర్తి చేయడంపై చిత్తశుద్ధి లేదు. ఎన్నికల వేళ ఇదో ఆయుధంగా వాడుకుంటూ, ప్రజల ఓట్లు రాబట్టుకునే ప్రయత్నాలే వారికి ముఖ్యం. కేంద్రంలో పటిష్ఠమైన రీతిలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధి విషయంలో ఎక్కడా రాజీపడబోదు.

బీజేపీ రాష్ట్ర పార్టీ నాయకులు ఎప్పటికప్పుడు ఇక్కడి సమస్యలను, ప్రజల సాధకబాధకాలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారు. కల్లబొల్లి కబుర్లతో ప్రజల మనసులలో ఆశల మోసులు రేకెత్తించి మోసం చేస్తున్న రాజకీయ పక్షాల దుర్బుద్ధిని తెలుసుకోండి.

# కేంద్రం తెచ్చిన విభజన చట్టం..
# ఆంధ్రప్రదేశ్ రూపురేఖలు మార్చేస్తోంది

యునైటెడ్ ప్రోగ్రెసివ్ అలయెన్స్ (యూపీఏ) ప్రభుత్వ హయాంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన జరిగింది. పార్లమెంట్ తలుపులు మూసేసి, సెషన్స్ లైవ్ కవరేజిని నిలుపుదల చేసి మరీ ఆంధ్రప్రదేశ్ పునర్విభజన బిల్లును కేంద్రం పాస్ చేయించుకుంది. ఈ బిల్లులో లోపాలను, ఇంకా పొందుపర్చాల్సిన అంశాలపై నాటి ప్రతిపక్ష భారతీయ జనతా పార్టీ పెద్దలు పలువురు నిలదీశారు. ప్రత్యేక హోదా అంశాన్ని నాటి ప్రభుత్వం దాన్ని నోటిమాటగా అంగీకరించినట్టు చెప్పింది తప్ప చట్టంలో పొందుపర్చలేదు.

వాస్తవానికి రాజధాని అమరావతి నిర్మాణానికి ఇతోధిక ఆర్థిక సహాయం చేయడంతో పాటు, రాష్ట్ర పునర్విభజన చట్టం–2014లో పేర్కొన్న అనేక అంశాలను కేంద్రంలో అధికారంలో వున్న భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం నెరవేర్చింది. విభజన చట్టంలో పేర్కొన్న, లేని పలు కేంద్ర విద్యాసంస్థలను ప్రారంభించడంతోపాటు, పోలవరం వంటి ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా గుర్తించి ఆర్థిక సహాయం అందించింది. విశాఖపట్నంలో రైల్వేజోన్ ఏర్పాటు చేసింది. విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి విమానాశ్రయాలను అంతర్జాతీయ విమానాశ్రయాలుగా రూపుదిద్దింది భారతీయ జనతా పార్టీ ప్రభుత్వమే.

**విభజన చట్టంలో పేర్కొనని అనేక సంస్థలను కూడా రాష్ట్రంలో కేంద్రం ఏర్పాటు చేసింది.** అసలు ఆంధ్రప్రదేశ్ విభజన జరిగింది ఎందుకు? విభజన చట్టంలో ఉన్న అంశాలేమిటి? కేంద్రంలో అధికారంలో గల భారతీయ జనతా పార్టీ సారథ్యంలోని ప్రభుత్వం చేసిన సాయమేమిటి? పనిగట్టుకుని కొందరు నాయకులు ప్రజలలో కల్పిస్తున్న అపోహలను తొలగింపు చేయడానికి చేస్తున్న ప్రయత్నమే ఇది.

## పోలవరం... ఇదీ నిజం

- **ప్రధాని తలుచుకోకుంటే పోలవరం పనులు సాగేనా?**

జాతీయ ప్రాజెక్టుగా గుర్తించినా కూడా పోలవరం విషయంలో కేంద్రం పట్టించుకోవడం లేదని కొంతమంది విషప్రచారం చేస్తున్నారు. నిజంగా కేంద్రప్రభుత్వం, మరీ ముఖ్యంగా ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారు తలచుకోకుంటే.. పోలవరం ప్రాజెక్టు పనులు ముందుకు సాగేవా అన్నది తెలుసుకోవాలి. ప్రధానిగా శ్రీ నరేంద్ర మోదీ గారు బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలి కేబినెట్ సమావేశంలోనే పోలవరం ముంపు గ్రామాల బదలాయింపుపై నిర్ణయం తీసుకున్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఆర్డినెన్స్ తీసుకువచ్చేందుకు ఒకింత సంకోచించినా కూడా ఎక్కడా వెనకడుగు వేయలేదు.

తెలంగాణకు చెందిన ఏడు మండలాలను.. అందులో అయిదు మండలాలు పూర్తిగా, రెండు మండలాలు పాక్షికంగా ఆంధ్రప్రదేశ్ లో కలిపే సాహసోపేత నిర్ణయం తీసుకున్నారు. **తెలంగాణ ప్రాంత ప్రజలు, నాయకుల నుంచి పూర్తి వ్యతిరేకత వ్యక్తమైనా కూడా ఎక్కడా రాజీపడలేదు. నాడు ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు తీసుకున్న నిర్ణయం వల్లనే ఈ రోజు పోలవరం ప్రాజెక్టు పనులు ముందుకు సాగుతున్నాయి.**

పోలవరం ప్రాజెక్టు చివరికి నాటి ఏలికలకు, నేటి పాలకులకు కూడా ఒక డబ్బులు ఇచ్చే యంత్రంగా మారింది. రాష్ట్ర విభజనానంతరం అయిదేళ్లు పాలించిన తెలుగుదేశం పార్టీకిగానీ, 2019లో అధికారంలోకి వచ్చిన వైఎస్ ఆర్ కాంగ్రెస్ కు గానీ ఈ ప్రాజెక్టు పూర్తి చేయాలన్న చిత్తశుద్ధి ఏకోశానా కనిపించడం లేదన్నది సుస్పష్టం. ఎన్నికల నాటికి ప్రజలలో భావోద్వేగాలను పురిగొలిపి ఓట్ల రాజకీయం నెరపాలంటే, ఈ ప్రాజెక్టు పూర్తవకూడదు మరి. విభజన చట్టంలో పోలవరాన్ని జాతీయ ప్రాజెక్టుగా గుర్తించినా, బంధుజనం బాగుకోసం పనులు తామే చేపడతామంటూ నాటి ప్రభుత్వం ముందుకొచ్చింది. మూడేళ్లు ముసుగుతన్ని, ఆ తర్వాత అరకొర పనులతో మమ అనిపించింది. తదనంతరం

అధికారంలోకి వచ్చిన ఏలికలు కూడా గత ప్రభుత్వ అవినీతిపై గగ్గోలు పెడుతూ రంకెలు వేస్తున్నారు తప్ప అక్రమాలు నిగ్గుతేల్చేలా అడుగుముందుకు వేయడం లేదు. ఇప్పుడు తాజాగా ఎప్పటికిది పూర్తవుతుందో చెప్పలేమని పేర్కొనడం, వారి చిత్తశుద్ధికి ప్రబల నిదర్శనం.

## వందిమాగధులకు సాయం కోసమే చంద్రబాబు టేక్ ఓవర్

నాటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తన వందిమాగధులకు సాయపడేందుకు గాను పోలవరం ప్రాజెక్టును తామే నిర్మిస్తామని పట్టుపట్టి మరీ కేంద్రం నుంచి ఆ బాధ్యతలను తీసుకున్నారు. సాధారణంగా **జాతీయ ప్రాజెక్టుగా గుర్తించిన ప్రాజెక్టులను కేంద్రమే పూర్తి చేస్తుంది. ఇక్కడ కేంద్రం పనులు చేస్తే, తమకేమిటి అన్న స్వార్థ పూరిత ఆలోచనలతోనే ఈ ప్రాజెక్టు నిర్మాణ బాధ్యతలను పూర్తిగా తమకే అప్పగించాలని చంద్రబాబు ప్రభుత్వం డిమాండ్ చేసి మరీ తీసుకున్న విషయం గమనార్హం.**

పోలవరం ప్రాజెక్టు పనులు మరింత వేగవంతంగా జరగడానికి నాటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఏమి చర్యలు తీసుకున్నారు? అంటే శూన్యమేనని చెప్పాలి. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్ట ప్రకారం కేంద్ర ప్రభుత్వం పోలవరాన్ని జాతీయ ప్రాజెక్టుగా గుర్తించింది. సాధారణంగా జాతీయ ప్రాజెక్టుగా కేంద్రం గుర్తించినపుడు, నిర్మాణ బాధ్యత, పూర్తి చేయడం అన్నీ కేంద్ర ప్రభుత్వమే చూసుకోవాలి. అలా జరిగివుంటే, ఈ పాటికి ప్రాజెక్టు నిర్మాణం పూర్తయ్యేది. కానీ చంద్రబాబునాయుడు ప్రత్యేకంగా కేంద్రాన్ని అడిగిమరీ, తన అనుయాయులకు లబ్ధి చేకూర్చేందుకే ప్రాజెక్టు నిర్మాణ బాధ్యతలు రాష్ట్ర ప్రభుత్వ అజమాయిషీలోకి తీసుకున్నారు.

2014 మే 28న కేంద్రం జారీ చేసిన పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ (పీపీఏ) గెజిట్ నోటిఫికేషన్ లో సెక్షన్–9(1) ప్రకారం ప్రాజెక్టు పనులలో కాంట్రాక్టర్ ను తొలగించాలన్నా, కొత్తగా టెండర్లు పిలవాలన్నా, పనులు రద్దు చేయాలన్నా, కొత్తగా పనులు చేర్చాలన్నా పీపీఏ అనుమతి తప్పనిసరి. ఇదే అంశాన్ని గుర్తు

చేస్తూ 2015 సెప్టెంబరు 8న రాష్ట్ర ప్రభుత్వానికి పీపీఏ ఒక లేఖను కూడా రాసింది. అయితే ప్రభుత్వం ఈ అంశాన్ని పట్టించుకోకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరించింది. పీపీఏ సూచనలేవీ పరిగణనలోకి తీసుకోకుండానే, నవయుగ కాంట్రాక్ట్ సంస్థకు చంద్రబాబు పనులు అప్పగించారు. **ఏవిధమైన టెండర్ ప్రక్రియ లేకుండానే ట్రాన్స్ ట్రాయ్ నుంచి నవయుగకు ఇక్కడ పనులు అప్పగించడం గమనార్హం.**

పోలవరం ప్రాజెక్టు నిర్మాణ బాధ్యతలను పూర్తిగా తమ పరిధిలోకి తీసుకున్న తర్వాత, ఆ ప్రాజెక్టు విషయాన్నే విస్మరించిన చంద్రబాబునాయుడు, తాను సొంతంగా పథక రచన చేసిన పట్టిసీమ ఎత్తిపోతల ప్రాజెక్టును ఆగమేఘాలపై పూర్తి చేశారు. ఈ పట్టిసీమ ఎత్తిపోతల పథకం ఏర్పాటులో కూడా భారీ స్థాయిలో ముడుపులు చేతులు మారినట్టు ఆరోపణలు ఉన్నాయి. ఈ ప్రాజెక్టు కింద పరిహారం చెల్లింపులో ఒక వర్గం వారికి భారీ మేలు చేకూర్చారన్న ఆరోపణలు ఉన్నాయి. దీనిపై నాటి ప్రతిపక్ష పార్టీ వైఎస్సార్ కాంగ్రెస్ కూడా తమ సొంత పత్రిక సాక్షిలో ఎన్నో కథనాలు ప్రచురించింది. ఏదైతేనేం.. చివరికి పోలవరం ప్రాజెక్ట్ కోల్డ్ స్టోరేజికి వెళ్లిపోయింది.

ఇక 2017లో ఎన్నికలు తరుముతున్న వేళలో అకస్మాత్తుగా మేల్కొన్న చంద్రబాబు పాత టెండరు రద్దు చేయకుండానే పోలవరం ప్రాజెక్టు పనులను తమకు అనుకూలమైన నవయుగ కంపెనీకి అప్పగిస్తూ, భారీ ప్రచారం చేసుకున్నాడు. ఇక్కడ ప్రచారార్భాటమే తప్ప పనులేమీ ముందుకు సాగిన దాఖలాలు లేవు. ఈ సందర్భంలో అప్పటి ప్రతిపక్షంలో వున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ దీనిపై తీవ్రమైన ఆరోపణలు గుప్పించింది. నిర్మాణ పనులతో పాటు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ విషయంలో భారీస్థాయిలో అవినీతి జరిగిందని పేర్కొంది. ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టుపై పెట్టాల్సినంత దృష్టి పెట్టి వుంటే, అది ఎప్పుడో పూర్తయ్యేది.

## కాంగ్రెస్ హయాంలోనే టెండర్.. అప్పుడూ అవినీతి కంపు

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ఏలుబడిలో పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి టెండర్ ఖరారైంది. ప్రతిపాదిత మొత్తానికంటే తక్కువగా కోట్ చేసిన ట్రాన్స్ ట్రాయ్ కంపెనీకి కాంట్రాక్ట్ కట్టబెడుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ కాంట్రాక్ట్ అప్పగింత విషయంలోనూ అవినీతి వ్యవహారాలు చోటు చేసుకున్నట్టుగా కూడా ఆరోపణలు ఉన్నాయి. ప్రాజెక్టు పనులు తీసుకున్న ట్రాన్స్ ట్రాయ్ కంపెనీ 2014లో రాష్ట్ర విభజన జరిగిన వరకు వీసమెత్తు పని కూడా చేయలేదు. పోలవరం ప్రాజెక్టు హెడ్ వర్క్స్ పనులను 4054 కోట్ల రూపాయలకు 2013లో ట్రాన్స్ ట్రాయ్ కంపెనీ దక్కించుకుంది.

సాగునీటి ప్రాజెక్టుల అనుభవంలేని సంస్థకు ఇంత పెద్ద పోలవరం హెడ్ వర్క్స్ పనులను ఎలా అప్పగిస్తారంటూ అప్పట్లో విపక్ష నేత హోదాలో ఉన్న చంద్రబాబునాయుడు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. **ఆ తర్వాత ఎన్నికలకు ముందు ట్రాన్స్ ట్రాయ్ కంపెనీ అధినేత రాయపాటి సాంబశివరావు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ కంపెనీకి పోలవరం ప్రాజెక్టు పనులు చేసే సామర్థ్యం లేదని పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ (పీపీఏ)తో పాటు నిపుణులు తేల్చి చెప్పినా చంద్రబాబు పట్టించుకోలేదు.** చివరికి 2016 సెప్టెంబర్ 7న ప్రాజెక్టు నిర్మాణ బాధ్యతలను రాష్ట్ర ప్రభుత్వం దక్కించుకుంది. ఆ వెంటనే హెడ్ వర్క్స్ పనుల అంచనా వ్యయాన్ని 5,535.41 కోట్లకు పెంచి, ట్రాన్స్ ట్రాయ్ ద్వారా ఆ పనులన్నీ సబ్ కాంట్రాక్టర్లకు అప్పగిస్తూ కమీషన్లు దండుకున్నారన్నది ప్రధాన ఆరోపణ.

విభజన తర్వాత రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం ప్రభుత్వానికి పోలవరం ప్రాజెక్టుపై నిజంగా చిత్తశుద్ధి ఉండివుంటే, ఆ టెండర్ రద్దు చేసి ట్రాన్స్ ట్రాయ్ పై వచ్చిన ఆరోపణలపై విచారణ జరిపి ఉండాల్సింది. ట్రాన్స్ ట్రాయ్ సంస్థకు అనుకూలంగా మాత్రం అంచనాలను పలుసార్లు పెంచారు. పనిలో ప్రగతి సున్నా... మట్టిపనుల్లో రేట్లు అమాంతం పెంచేసి దోచుకున్నారు. రాజు

మనవాడైతే దోపిడీకి హద్దుల్లేవన్నట్టు... ఈ రకంగా ట్రాన్స్ ట్రాయ్ నిర్వాకం ఆరోజుల్లో సాగింది.

## జగన్ ప్రభుత్వమైనా చేసిందేమిటి?

పోలవరం ప్రాజెక్టు పనులలో తెలుగుదేశం అవినీతిపై నానా యాగీ చేసిన జగన్ మోహన్ రెడ్డి సారథ్యంలోని వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వమైనా చేసిందేమిటంటే శూన్యమనే చెప్పాలి. ట్రాన్స్ ట్రాయ్ కంపెనీకి ప్రభుత్వం చెల్లింపులపై విచారణకు వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్ర జలసంఘం నిపుణులతో ఒక కమిటీని నియమించింది. ట్రాన్స్ ట్రాయ్ కంపెనీకి అదనపు మొత్తం చెల్లించినట్టు ఆ కమిటీ నిర్ధారించింది.

2019, జులైలో కమిటీ ఇచ్చిన నివేదికలో ప్రభుత్వం ట్రాన్స్ ట్రాయ్ కంపెనీకి 2346.85 కోట్ల రూపాయలు అదనంగా చెల్లించినట్టు నిర్ధారించింది. 2015-16 ఎస్ఎస్ఆర్ ప్రకారం అగ్రిమెంట్ లో సవరించిన అంచనాల ప్రకారం 1331 కోట్ల రూపాయలు, మొబిలైజేషన్ అడ్వాన్సులపై వడ్డీ 84.43 కోట్లు, ఇంప్రెస్ట్ కింద 144.22 కోట్లు, హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్ట్ అప్పగింతకు ముందు అడ్వాన్సుగా 787.20 కోట్ల రూపాయలు... వెరశి **2346.85 కోట్ల రూపాయలు చెల్లించినట్టుగా నిపుణుల కమిటీ నిర్ధారించింది. అయితే, దీనిపై వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ఏవిధమైన చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు.**

## ప్రధాన పక్షాలకు ఏటీఎంలా మారిన "పోలవరం"

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గతంలో అధికారం వెలగబెట్టిన, ప్రస్తుతం అధికారంలో వున్న పార్టీలు తెలుగుదేశం, వైఎస్సార్ కాంగ్రెస్ పోలవరం ప్రాజెక్టును కోరిన కోర్కెలు తీర్చే ఒక కామధేనువుగానే చూశాయి.. ఇప్పటికీ చూస్తున్నాయనడంలో ఎటువంటి సందేహం లేదు. పోలవరం కాంట్రాక్ట్ ను చేజిక్కించుకున్న ట్రాన్స్ ట్రాయ్ కంపెనీ, ఏవిధమైన పనులు చేయకుండానే ప్రభుత్వ నిధులు కాజేసిందని నాడు ప్రతిపక్షంలో ఉన్నప్పటి నుంచి కూడా వైఎస్సార్ కాంగ్రెస్ ఆరోపణలు గుప్పిస్తోంది. ఈ కంపెనీపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో ఏలికలకే తెలియాలి.

గత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి నిర్వాకమే పోలవరం ప్రాజెక్టుకు శాపమయ్యిందని ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆరోపించారు. జాతీయ ప్రాజెక్టు అయిన పోలవరం పనులను తన చేతిలోకి తీసుకుని, అరకొర నిర్మాణాలతో అడ్డంగా ముంచేశాడని అసెంబ్లీ సాక్షిగా ఆరోపించారు.

పోలవరం ప్రాజెక్టు పేరుతో తెలుగుదేశం ప్రభుత్వం వేల కోట్ల రూపాయల అవినీతికి పాల్పడిందంటూ, నేరుగా ప్రభుత్వ సారథి చంద్రబాబునాయుడుపై "అవినీతి చక్రవర్తి" పేరుతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గతంలో ఒక పుస్తకాన్ని కూడా ముద్రించింది. అందులో పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి, భూసేకరణ, నిర్వాసితులకు పరిహారం పంపిణీ, కాంట్రాక్ట్ కంపెనీలకు పనుల అప్పగింత, ప్రాజెక్టు వ్యయం అమాంతం పెరిగిపోవడం.. సేకరించాల్సిన భూముల విస్తీర్ణం పెంచేయడం.. ఇలా ఎన్నో అంశాలపై చంద్రబాబునాయుడి హయాంలో పోలవరం పేరుతో జరిగిన దోపిడీని ప్రస్తావించింది.

**ప్రతిపక్షంలో ఉన్నపుడు పుస్తక రూపంలో అవినీతి చక్రవర్తిగా చంద్రబాబునాయుడిని అభివర్ణించిన వైఎస్సార్ కాంగ్రెస్, 2019లో ఆంధ్రప్రదేశ్ లో అధికారంలో లోకి వచ్చిన తర్వాత చేసిందేమిటి? చంద్రబాబు నాయుడి ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమాలు, అవకతవకలపై ఎందుకు విచారణ జరపలేకున్నారు?** ప్రతి చిన్న పనికి శంకుస్థాపనల పేరుతో ప్రజాధనాన్ని దుబారా చేశారని స్వయంగా సీఎం జగన్ మోహన్ రెడ్డి నాటి ముఖ్యమంత్రిని విమర్శించారు. పోలవరానికి ప్రజాయాత్రల పేరుతో బస్సులలో జనాన్ని తీసుకెళ్లి దాదాపు 83.45 కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని ఆరోపించారు.

ఇప్పుడు అధికారం మీ చేతిలోనే ఉంది కదా.. చంద్రబాబు నాయుడి హయాంలో జరిగిన అవినీతిపై ఎందుకు విచారణ చేయడం లేదు. ప్రాజెక్టు పనులలో అవినీతికి బాధ్యులను పట్టుకుని వారికి తగిన శిక్ష పడేలా ప్రభుత్వం

ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు. డిజైన్ లు సరిగా లేకపోవడం వల్ల, గత ప్రభుత్వం అవినీతి కారణంగానే కాఫర్ డ్యామ్ వరదలకు కొట్టుకుపోయిందని అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి, ఇటీవలే నీటి పారుదల శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అంబటి రాంబాబు కూడా ఆరోపించారు. డయాఫ్రమ్ వాల్ వరదల్లో కొట్టుకుపోవడం వల్ల పోలవరం ఎప్పటికి పూర్తవుతుందో కూడా చెప్పలేమని మంత్రి సెలవివ్వడాన్ని ఏమనుకోవాలి. మొత్తం మీద నాటి ఏలికలు, నేటి పాలకులకు కూడా పోలవరం పూర్తికాకపోవడం వల్లనే లాభమన్నది సుస్పష్టం. ఈ ప్రాజెక్టు పనులు సాగుతున్నంతకాలం ఎన్నికల వేళ దీనినే ఒక ఆయుధంగా మల్చుకుని, ప్రజల మనసుల్లో భావోద్వేగాలను పురిగొలిపి లాభపడేందుకే ప్రయత్నిస్తున్నాయి. **నాడు చంద్రబాబు, నేడు జగన్ మోహన్ రెడ్డిలు కూడా తమ వందిమాగధులకు లాభం చేకూర్చేందుకే ప్రయత్నిస్తున్నారు తప్ప యావత్ ఆంధ్రప్రదేశ్ ప్రజల సౌభాగ్యం వీరికి పట్టడం లేదు.**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కోసం పాటుపడుతున్నది కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వమే. ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలో పనిచేస్తున్న యంత్రాంగమంతా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి దిశగా, పోలవరం పూర్తికి చిత్తశుద్ధితో కృషి చేస్తోంది. ఇటీవలే కేంద్ర జలవనరుల శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ పోలవరం ప్రాజెక్టు ప్రాంతాలను పరిశీలించి అధికారులకు తగు సూచనలు జారీ చేశారు. పోలవరం ప్రాజెక్టులో ఇప్పటిదాకా జరిగిన, జరుగుతున్న పనులను సమీక్షించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు విషయంలోనూ, ఇతర అనుమతుల విషయంలోనూ సానుకూలంగా స్పందించారు.

అయినప్పటికీ ఆంధ్రప్రదేశ్ లోని ప్రస్తుత పాలకులు, ప్రతిపక్ష నాయకులు కూడా పోలవరం త్వరగా పూర్తయితే, తమ స్వలాభానికి, ఓటు రాజకీయాలకు గండిపడుతుందనే ఉద్దేశంతో కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వంపై నిందారోపణలు చేయడం మాత్రం మానుకోవడం లేదు. కేంద్ర ప్రభుత్వం సకాలంలో నిధులు ఇవ్వకపోవడం, ప్రధాన డ్యామ్ డిజైన్లు సకాలంలో

ఆమోదించకపోవడం వల్లే పనులలో జాప్యం జరుగుతోందన్న ఒక విద్వేష భావాన్ని ప్రజానీకంలో ప్రోది చేయడానికి పాలక వైఎస్సార్ కాంగ్రెస్, ప్రతిపక్షంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కృషి చేస్తున్నారనడంలో ఎంతమాత్రం సందేహం లేదు.

## ఆర్ సీసీ నివేదిక మేరకు ప్రాజెక్టు వ్యయం 47,725.74 కోట్లు

రాష్ట్ర విభజన తర్వాత 2014, జూన్ 2 నుంచి 2021 డిసెంబరు దాకా కేంద్ర ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టుపై 17,319 కోట్ల రూపాయలు వెచ్చించినట్టు వెల్లడించింది. ఈ మేరకు కేంద్ర జలశక్తి శాఖ వార్షిక నివేదిక వెల్లడించింది. దీన్ని జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించిన తర్వాత 11,600.16 కోట్ల రూపాయలు ఇచ్చినట్టు వెల్లడించింది. ఏప్రిల్ 2, 2019న ఏర్పాటైన రివైజ్డ్ కాస్ట్ కమిటీ (ఆర్ సిసి) ప్రాజెక్టు వ్యయాన్ని 47,725.74 కోట్లుగా ఖరారు చేస్తూ, 2020, మార్చి 17న నివేదించినట్టు జలశక్తి వార్షిక నివేదిక పేర్కొంది.

## ప్రాజెక్టు పురోగతి ఇలా...

పోలవరం ప్రాజెక్టు మొత్తం పనులు 77.81 శాతం పూర్తయ్యాయి. 2021 నవంబరు నాటికి ప్రాజెక్టు హెడ్ వర్క్ 75.15 శాతం, కుడిప్రధాన కాలువ 92.57 శాతం, ఎడమ ప్రధాన కాలువ 71.24 శాతం పనులు పూర్తయ్యాయి.

## పోలవరం పూర్తి బాధ్యతను కేంద్రమే తీసుకుంటుంది

**పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసే బాధ్యతను కేంద్రప్రభుత్వం తీసుకుంటుందని కేంద్ర జలశక్తి మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్టు పనులపై ఆయన అధికారులకు కీలక ఆదేశాలు ఇచ్చారు.** గత మార్చి నెలలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డితో కలిసి ఆయన పోలవరం ప్రాజెక్టును సందర్శించారు. త్వరలో డిజైన్లపై తుది నిర్ణయం తీసుకోవాలని ఆదేశించారు. అవసరమైతే డిజైన్ల విషయంలో అంతర్జాతీయ నిపుణులతో సంప్రదించాలని సూచించారు. పోలవరం నిర్వాసితులకు పరిహారం చెల్లింపును నేరుగా

లబ్ధిదారులకు నగదు బదిలీ ద్వారా చెల్లించాలన్న రాష్ట్ర ప్రభుత్వ అభ్యర్థనను ఆయన సమ్మతించారు. పోలవరం పనుల ప్రగతిపై ప్రతి 15 రోజులకు ఒకసారి సమీక్ష జరుపుతానని ఆయన వెల్లడించారు.

పోలవరం ప్రాజెక్టు సందర్శించిన సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసిన పలు విజ్ఞాపనలపై కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ సానుకూలంగా స్పందించారు. అక్కడికక్కడే పీపీఏ సహా తన శాఖకు సంబంధించిన అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

- పోలవరం ముంపు బాధితులను పునరావాస కాలనీలకు తరలించడంపై నిర్దిష్ట కార్యాచరణ ఉండాలని అధికారులను ఆదేశించారు. నెలవారీ కార్యాచరణ తయారు చేయాలన్నారు.
- పీపీఏ స్థాయిలో, మంత్రిత్వశాఖ స్థాయిలో ప్రతి వారం ప్రగతి నివేదికలు ఇవ్వాలని ఆదేశించారు.
- **ప్రాజెక్టు ముంపు బాధితులకు ప్రత్యక్ష నగదు బదిలీ పథకం ద్వారా పరిహారం ఇవ్వాలంటూ ముఖ్యమంత్రి చేసిన ప్రతిపాదనను అంగీకరించారు. ఈ మేరకు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.**
- ముఖ్యమంత్రి విజ్ఞాపన మేరకు పోలవరం ప్రాజెక్టు అథారిటీ (పీపీఏ) కార్యాలయాన్ని రాజమండ్రికి తరలించాలని, వెంటనే దీనికి సంబంధించిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.
- దిగువ కాఫర్ డ్యామ్, ఎర్త్ కం రాక్ ఫిల్ డ్యామ్ వద్ద కోతకు గురైన ప్రాంతాన్ని పూడ్చడంపై, నిర్మాణాలు పటిష్ఠంగా చేయడంపై వెంటనే డిజైన్లు ఖరారు చేయాలని, ఈ విషయంలో జాప్యం ఉండకూడదని స్పష్టం చేశారు. దీని కోసం అవసరమైతే అంతర్జాతీయ స్థాయి సంస్థల సేవలను వినియోగించుకొనేందుకు ఒక నిర్ణయం తీసుకోవాలని సూచించారు.

- ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కోరిన మేరకు పోలవరం ప్రాజెక్టుపై తరచూ సమీక్ష నిర్వహిస్తామని కేంద్ర మంత్రి ప్రకటించారు. పోలవరం ప్రాజెక్టు అథారిటీ అధికారులు, కేంద్ర జలసంఘం అధికారులు కూడా ఈ సమావేశానికి హాజరుకావాలని ఆదేశించారు.
- పోలవరం పనుల పురోగతిపైన ఒక డ్యాష్ బోర్డును ఏర్పాటు చేయాలని, తద్వారా ఎప్పటికప్పుడు పనుల ప్రగతి తెలుస్తుందని అన్నారు.

పోలవరం ప్రాజెక్టుపై కేంద్ర ప్రభుత్వానికి గల చిత్తశుద్ధి ఏమిటో కేంద్రమంత్రి పర్యటనతో తేటతెల్లమైంది. రాష్ట్రంలోని భారతీయ జనతా పార్టీ నాయకులు కూడా నిత్యం కేంద్రంలోని ఉన్నతస్థాయి అధికారులు, మంత్రులతో మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు సహా ఇతర అనేక అభివృద్ధి కార్యక్రమాల విషయంలో శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారు.

## రెవెన్యూ లోటు

2014-15 ఆర్థిక సంవత్సరానికి వనరుల అంతరం, రెవెన్యూ లోటు అంశాలను కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) నిర్ధారించదు. రాష్ట్ర ఆర్థికలోటునే కాగ్ నివేదిక ప్రతిబింబిస్తుంది. ఆ లోటు ఆధారంగా, దానిలో ఎంతమేరకు రీఎంబర్స్ చేయడానికి అర్హమైనదన్న విషయాన్ని గుర్తించిన తర్వాత కేంద్ర ప్రభుత్వం ఆ మేరకు సహాయం చేస్తుంది.

14వ ఫైనాన్స్ కమిషన్ నివేదిక 2015-16 నుంచి 2019-20 వరకు మదించిన రెవెన్యూ లోటును భర్తీ చేసింది. ఈశాన్య రాష్ట్రాలు, పర్వత ప్రాంత రాష్ట్రాలను మినహాయిస్తే, దేశంలోని మిగిలిన రాష్ట్రాలలో రెవెన్యూ లోటు రాష్ట్రంగా గుర్తించబడి ఈ అయిదు సంవత్సరాలకు నిధులు పొందిన ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. ఈ అయిదు సంవత్సరాల కాలంలో తెలంగాణను మిగులు రాష్ట్రంగా గుర్తించారు కాబట్టి, వారికి ఎటువంటి నిధులు రాలేదు.

Table 11.3 : Grants-in-aid for Revenue Deficit (2015-20)

(Rs. crore)

| State | 2015-16 | 2016-17 | 2017-18 | 2018-19 | 2019-20 | 2015-20 |
|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
| Andhra Pradesh | 6609 | 4930 | 4430 | 3644 | 2499 | 22113 |

ఇక ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర విభజన జరిగిన మొదటి సంవత్సరం 9 నెలల పాటు 2014 జూన్ 2 నుంచి 2015 మార్చి వరకు రాష్ట్ర రెవెన్యూ లోటును కేంద్ర ప్రభుత్వం భరించాల్సి ఉంటుంది. ఈ కాలానికి 16,000 కోట్ల రూపాయలు రెవెన్యూ లోటు ఉన్నట్టు కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం నివేదించింది. కానీ కేంద్ర ప్రభుత్వం విధి విధానాలకు లోబడి నిర్ధారించిన లోటుకు, రాష్ట్ర ప్రభుత్వం నివేదించిన లోటుకు వ్యత్యాసం భారీగా ఉంది. ఇప్పటికే అందులో సుమారు 4000 కోట్ల రూపాయలు కేంద్రం చెల్లించింది. ఫైనాన్స్ కమిషన్ నిర్ధారణకు లోబడి, చెల్లించాల్సిన అదనపు మొత్తాన్ని భరించడానికి కేంద్రం అంగీకరించింది.

**2015-16 ఆర్థిక సంవత్సరానికి 14 వ ఆర్థిక సంఘం నిపుణులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించి గణించిన ఆర్థికలోటు ఏడాదిలో మొత్తం 6609 కోట్ల రూపాయలు. అలాంటిది 2014-15 సంవత్సరానికి, అదీ కేవలం 9 నెలల కాలానికి 16000 కోట్ల ఆర్థిక లోటుగా కావాలని పెంచి మరీ రాష్ట్ర ప్రభుత్వం చూపడం గమనార్హం.** ఇంత భారీస్థాయిలో అంకెల గారడీ చేసి, ప్రజలలో తప్పుడు సంకేతాలు పంపించడం అత్యంత హేయమైన చర్య. దీన్ని ప్రజానీకం కూడా గమనించకపోరు. రెవెన్యూ లోటుభర్తీ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన రుణమాఫీ, ఇతర ఉచిత పథకాలకు వర్తించదు. 2013-14లో ఉమ్మడి రాష్ట్ర ఆదాయంలో ఆంధ్ర వాటాను లెక్కిస్తే, 2015లో ఎంత తగ్గిందో అదే రెవెన్యూ లోటుగా కేంద్రం వాదన. కాదు మా కొత్త పథకాల వల్ల వచ్చిన లోటును కూడా కలిపి భర్తీ చేయాలని రాష్ట్రం వాదన. దీనికి ఒప్పుకుంటే, అన్ని రాష్ట్రాలు అదే డిమాండ్ చేస్తాయి.

ఈ విషయంలో ఇంకా ఆలస్యం జరిగిపోతూ ఉన్న తరుణంలో బీజేపీ పెద్దలు చొరవ తీసుకుని, వివిధ మంత్రిత్వ శాఖల అధికారులతో మాట్లాడి ఆంధ్రప్రదేశ్‌కు మామూలుగా ఇచ్చిన పథకాలతో పాటు అదనంగా ఏమేమి చేయగలమో పరిశీలించమని కోరారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక దృష్టితో సహాయం చేయాలనే ఆలోచనతో అన్ని మంత్రిత్వశాఖలు కలిసి సుమారు మూడు లక్షల కోట్ల విలువ గల పథకాలు, ప్రాజెక్టులు రాష్ట్రానికి మంజూరు చేయాలని నిర్ణయించాయి.

కర్తవ్య నిర్వహణలో భాగంగా ఆంధ్రప్రదేశ్ లో దాదాపు అన్ని శాఖల కేంద్రమంత్రులు కూడా కేవలం రెండేళ్ల వ్యవధిలోనే పర్యటించారు. ఈ నిధులు ఏదో ఒక పథకం, ప్రాజెక్టు లేదా మరో విధానంలో అమలు చేయడం కోసమే వారి పర్యటనల ముఖ్య ఉద్దేశం. విద్యాసంస్థలు, రవాణా వ్యవస్థ, పరిశ్రమలు, కేంద్ర పథకాలు అన్నీ ఇందులో ఉంటాయి. అంతేగానీ నేరుగా నిధులు రాష్ట్ర ఖజానాకు జమ చేయరు. విడుదల చేసే నిధులు పథకాల ద్వారా ఖర్చు పెడతారు. ఈ పథకాలలో ఇప్పటికే చాలావరకు అమలయ్యాయి, కొన్ని అమలు కానున్నాయి. ఇది కూడా ఎవరూ కాదనలేని సత్యం. ఇప్పటికే 85 శాతం మంజూరయ్యాయి. పనులు వేగంగా జరుగుతున్నాయి. **కేంద్రం చేస్తున్న సహాయాన్ని అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూడా పలుమార్లు, పలు సందర్భాలలో ప్రశంసించిన విషయం ఎవరూ కాదనలేనిది.**

## లక్షల కోట్లు ద్రవ్యం వచ్చినా.. అంతకుమించే ఖర్చులు

రాష్ట్ర ప్రభుత్వం అంచనాకు మించి వివిధ పథకాల కింద వ్యయం చేయడం ద్వారా రెవెన్యూ లోటు భారీగా పెరిగినట్టు కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) తన నివేదికలో పేర్కొంది.

కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 2014–15 ఆర్థిక సంవత్సరం నుంచి 2021–22 వరకు పన్నులలో వాటాకింద 2,04,882.91 కోట్ల రూపాయలు మంజూరు చేసింది. 2014–15లో 15,299 కోట్లు, 2015–16లో 21,894 కోట్లు, 2016–17లో 26264 కోట్లు, 2017–18లో 29,001

కోట్లు, 2018–19లో 32,787 కోట్లు, 2019–20లో 28,242 కోట్లు, 2020–21లో 24460.59 కోట్లు, 2021–22లో 26,935.32 కోట్ల రూపాయలు విడుదల చేసింది.

ఇక దీంతో పాటు వివిధ గ్రాంట్ల కింద కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు 2,22,010.74 కోట్ల రూపాయలు మంజూరు చేసింది. దీన్ని పరిశీలిస్తే.. 2014–15లో 21779 కోట్లు, 2015–16లో 21927 కోట్లు, 2016–17లో 23346 కోట్లు, 2017–18లో 22761 కోట్లు, 2018–19లో 19457 కోట్లు, 2019–20లో 21876 కోట్లు, 2020–21లో 32934.12 కోట్లు, 2021–22లో 57930.62 కోట్ల రూపాయలు విడుదల చేసింది.

అలాగే రుణాలు, అడ్వాన్సుల కింద కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి 2014–15 నుంచి 2021–22 దాకా మొత్తం 14,093.80 కోట్ల రూపాయలు అందించింది, 2014–15లో 697 కోట్లు, 2015–16లో 685 కోట్లు, 2016–17లో 814 కోట్లు, 2017–18లో 946 కోట్లు, 2018–19లో 1990 కోట్లు, 2019–20లో 2030 కోట్లు, 2020–21లో 4931.80 కోట్లు, 2021–22 ఆర్థిక సంవత్సరంలో 2000 కోట్ల రూపాయలు విడుదల చేసింది.

## అంచనాకు మించిన వ్యయం

రాష్ట్ర విభజన అవార్డు సమయంలో 14వ ఆర్థిక కమిషన్ అమలులో ఉన్న 2015–2020 మధ్య కాలంలో.. అలాగే 15వ ఆర్థిక కమిషన్ అమలులో ఉన్న 2020–21 ఆర్థిక సంవత్సరంలోనూ ప్రతిపాదించిన మొత్తం కంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎక్కువ మొత్తం వ్యయం చేసింది. 2015 నుంచి 2021 దాకా ప్రతిపాదించిన వ్యయం 7,10,594 కోట్ల రూపాయలు కాగా, అందులో తీసుకున్న రుణాలపై వడ్డీల కింద 83,319 కోట్ల రూపాయలు వ్యయం చేయాలని, పెన్షన్ల కింద 83,235 కోట్ల రూపాయలు వ్యయం చేయాలని నిర్ణయించింది. అయితే, అంతకుమించే వ్యయం అయ్యింది. వాస్తవంగా వ్యయం అయిన మొత్తం పరిశీలిస్తే, 7,52,413.89 కోట్లు ఖర్చు చేసింది. ఇక్కడ దాదాపు 41,819.89 కోట్లు అదనంగా వ్యయం చేసింది.

రాష్ట్రానికి సంబంధించిన 2020 మార్చి 31తో ముగిసిన ఆర్థిక సంవత్సరానికి కాగ్ స్టేట్ ఫైనాన్స్ ఆడిట్ నివేదిక ప్రకారం ఆంధ్రప్రదేశ్ ఆదాయాన్ని వాస్తవికంగా అంచనా వేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైంది. రాష్ట్ర విభజన అనంతరం వికేంద్రీకరణ ద్రవ్యలోటు గ్రాంట్ ను అందుకున్నప్పటికీ, 14, 15వ ఆర్థిక సంఘం అంచనాల మేరకు ద్రవ్యలోటు గణనీయంగా పెరిగింది. **2015-16 నుంచి రాష్ట్ర ప్రభుత్వం ద్రవ్యలోటు అంచనా 28,009 కోట్లుగా రాష్ట్ర ప్రభుత్వం గణించింది. కానీ రాష్ట్ర ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలు, అమ్మఒడి తదితర పద్దుల కింద చేసిన వ్యయం కలిపి 1,15,951.80 కోట్ల రూపాయలు అయ్యింది.**

## ఆంధ్రప్రదేశ్‌కు రుణపరిమితిని పెంచిన కేంద్రం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 2020–21వ సంవత్సరానికి రుణపరిమితిని కేంద్రం పెంపుచేసింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డేటాబేస్ నుంచి సేకరించిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ బహిరంగ మార్కెట్ లో నుంచి రుణాలు (ఓపెన్ మార్కెట్ బారోయింగ్ –ఓఎంబీ) 50,896 కోట్లుగా ప్రతిపాదించింది. అయితే, 15వ ఆర్థిక సంఘం నిబంధనల మేరకు స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తి (గ్రాస్ స్టేట్ డొమెస్టిక్ ప్రోడక్ట్ – జిఎస్ డిపి)లో 4 శాతం వరకు మాత్రమే.. అంటే 42,472 కోట్ల రూపాయల మేరకు ఓపెన్ మార్కెట్ బారోయింగ్ కు అనుమతి ఉంది.

రాష్ట్రాల జీఎస్ డిపీలో 0.5 శాతం 2021–22 ఆర్థిక సంస్థ మూలధన వ్యయానికి కేటాయించాలన్న నిబంధన ఉంది. అలాగే విద్యుత్తు రంగంలో కొన్ని సంస్కరణలు చేపట్టడం ద్వారా జీఎస్ డిపీలో మరో 0.5 శాతం రుణం తీసుకోవడానికి కూడా అనుమతులు వచ్చాయి. ఆత్మనిర్భర్ భారత్ ప్యాకేజీలో భాగంగా, 2020–21 సంవత్సరానికి రాష్ట్రాలు తమ GSDPలో 2 శాతం అదనపు రుణ పరిమితిని అనుమతించాయి. ఇందులో 1 శాతం GSDP షరతులు లేనిది మరియు మరో 1 శాతం నాలుగు పౌర కేంద్రీకృత సంస్కరణలను పూర్తి చేయడంతో ముడిపడి ఉంది. అదనపు రుణాల ద్వారా వచ్చే ఆదాయాన్ని వినియోగించుకోవడానికి రాష్ట్రాలపై ఎలాంటి పరిమితి విధించబడలేదు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఒక దేశం ఒకే రేషన్ కార్డు, సులభతర వ్యాపారం, మరియు పట్టణ స్థానిక సంస్థల సంస్కరణలు అనే మూడు అంశాలలో నిర్దేశించిన సంస్కరణలను పూర్తి చేసింది. అలాగే ఆంధ్రప్రదేశ్ విద్యుత్ రంగం పునరుద్ధరణలో నిర్దేశించిన సంస్కరణలను పాక్షికంగా పూర్తి చేసింది. సంస్కరణ ప్రమాణాలకు అనుగుణంగా, రాష్ట్రం GSDPలో 0.90 శాతం అదనపు రుణం పొందేందుకు అర్హత పొందింది. ఈ విధంగా, GSDPలో 1.90 శాతం అదనపు రుణ అనుమతి మొత్తం రూ. 2020–21లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి 19,192 కోట్లు జారీ అయ్యింది.

## విభజన చట్టంలో రాష్ట్రానికి ఇచ్చిన విద్యాసంస్థలు, ప్రాజెక్టులు

**విభజన చట్టం ఏమి చెబుతోంది..**

The Government of India shall take steps to establish institutions of national importance in the 12th and 13th Plan periods in the successor State of Andhra Pradesh. This would include one IIT, one NIT, one IIM, one IISER, one Central University, one Petroleum University, one Agricultural University and one IIIT.

(జాతీయస్థాయి హోదా వున్న **ఈ విద్యాలయాలను 12, 13 పంచవర్ష ప్రణాళికల సమయంలో.. అంటే పదేళ్ల సమయంలో ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం స్పష్టంగా పేర్కొంది. అయితే, కేవలం రెండేళ్లలోనే ఈ విద్యాసంస్థలన్నింటినీ కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసింది.** ప్రస్తుతం ఆయా విద్యా సంస్థలన్నింటిలో కూడా తరగతులు ప్రారంభమయ్యాయి.)

ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలోని 13వ షెడ్యూల్ సెక్షన్ 93 ప్రకారం విభజిత ఆంధ్రప్రదేశ్ లో సమాన విద్యావకాశాలు కల్పించేందుకు వివిధ కేంద్ర ప్రభుత్వ సంస్థలు ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. వాటిని 12, 13వ ప్రణాళికా కాలంలో పూర్తి చేస్తామని తెలిపారు. ఆ తర్వాత ప్రణాళికా సంఘం రద్దుకావడం, నీతి ఆయోగ్ అమలులోకి వచ్చినప్పటికీ 10 ఏళ్లలో అంటే 2024 నాటికి వాటిని

పూర్తి చేయాల్సి ఉంది. నిర్ణయించిన గడువుకి ఇంకా రెండేళ్ల సమయం వున్నా ఇప్పటికే ఆ 11 విద్యాసంస్థలను కేంద్రం ప్రారంభించింది.

విభజన చట్టం ప్రకారం ఏపీలో ఐఐటీ, ఐఐఎం, ఐఐఐటీ, ఎన్ ఐ టీ, ఐఐఎస్ఈఆర్, సెంట్రల్ యూనివర్సిటీ, పెట్రో యూనివర్సిటీ, అగ్రికల్చర్ యూనివర్సిటీ ఒక్కొక్కటి చొప్పున ఏర్పాటు కావల్సి ఉంది. ఎయిమ్స్ తరహాలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, మెడికల్ కాలేజ్ కూడా ఏపీలో సిద్ధం చేయాలని చట్టంలో పేర్కొన్నారు. ఏపీతో పాటుగా తెలంగాణాలో కూడా ట్రైబల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలి. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డిజాస్టర్ మేనేజ్ మెంట్ కూడా ఏపీలో రావాలి. తెలంగాణలో ఉద్యానవన విశ్వవిద్యాలయం కూడా ఏర్పాటు కావాలి.

**ఆంధ్రప్రదేశ్‌కి 11 విద్యాసంస్థలు రావాల్సి ఉండగా వాటన్నింటిని కేంద్రప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం రాష్ట్రానికి కేటాయించిన 11 సంస్థలకు గానూ దాదాపుగా అన్నింటిలో కార్యకలాపాలు ప్రారంభమయ్యాయి.** తాడేపల్లిగూడెంలోని ఎన్ఐటీ, మంగళగిరిలోని ఎయిమ్స్ రూపుదిద్దుకున్నాయి. గుంటూరులోని వ్యవసాయ విశ్వవిద్యాలయం కూడా అదే రీతిలో కనిపిస్తోంది. ఐఐటీ తిరుపతి, ఐఐఐటీడీఎం కర్నూలు, ఐఐసీఈఆర్ తిరుపతి వంటివి సొంత భవనాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి. ఐఐఎం విశాఖపట్నం తాత్కాలిక భవనాల్లో సాగుతూ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. అనంతపురం సెంట్రల్ యూనివర్సిటీ పనులు సాగుతున్నాయి. విశాఖలోని పెట్రో యూనివర్సిటీ, విజయనగరం జిల్లా సాలూరులో ట్రైబల్ వర్సిటీ నిర్మాణాలకు ఇటీవలే భూములు కేటాయించారు. పనులు ప్రారంభం కావాల్సి ఉంది. ఎన్ఐడీఎం కూడా నిర్మాణ దశలో ఉంది.

## జాతీయ విద్యాసంస్థల స్థితిగతులు

2014 మే నెలకు ముందు రాష్ట్రంలో మూడు జాతీయ విద్యాసంస్థలు ప్రారంభమయ్యాయి. చిత్తూరు జిల్లా శ్రీసిటీలో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్

ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐఐఐటీ) ప్రారంభమయ్యింది. అలాగే విజయవాడలో స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్, తిరుపతిలో జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం ప్రారంభమయ్యాయి.

రాష్ట్ర విభజన జరిగిన తర్వాత 2014 మే అనంతరం రాష్ట్రంలో మరో ఏడు విద్యాసంస్థలు ప్రారంభమయ్యాయి. తిరుపతిలో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, విశాఖపట్నంలో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజిమెంట్, తాడేపల్లి గూడెంలో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, తిరుపతిలో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రిసెర్చ్, కర్నూలులో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ డిజైన్ అండ్ మాన్యుఫేక్చరింగ్, అనంతపురంలో కేంద్ర విశ్వవిద్యాలయం, విజయనగరంలో గిరిజన విశ్వ విద్యాలయం ఏర్పాటయ్యాయి.

తిరుపతిలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ శాశ్వత భవన సముదాయం నవంబరు 2022 నాటికి పూర్తవుతుంది. ఈ సంస్థకు మొత్తం 1074.40 కోట్ల రూపాయలు కేటాయించగా, 719.77 కోట్ల రూపాయలు విడుదల చేశారు. 22,674 చదరపు మీటర్ల వైశాల్యంలో స్టేజ్ –1ఎ భవన సముదాయ నిర్మాణం పూర్తయి వాడుకలోకి వచ్చాయి. అలాగే 7,156 చదరపు మీటర్ల వైశాల్యంలో స్టేజ్ –1బి భవన నిర్మాణం కూడా పూర్తయి వాడుకలోకి వచ్చింది. చివరి దశలో 1,24,184 చదరపు మీటర్ల వైశాల్యంలో స్టేజ్ –1 సి భవన నిర్మాణం కూడా 50 శాతం పనులు పూర్తయ్యాయి.

విశాఖపట్నంలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజిమెంట్ 2015లో ఏర్పాటయ్యింది. ఇప్పటికి 34 శాతం భవన నిర్మాణ పనులు పూర్తయ్యాయి. భవన నిర్మాణాల ఫేజ్ –1 పనులు సెప్టెంబర్ 2022 నాటికి పూర్తవుతాయని భావిస్తున్నారు. ఈ సంస్థకు మొత్తం 445 కోట్ల రూపాయలు కేటాయించగా, ఇప్పటికి 147 కోట్ల రూపాయలు విడుదల చేశారు.

తాడేపల్లిగూడెంలో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ 2015 నుంచి కార్యకలాపాలు ప్రారంభించింది. ఈ సంస్థ శాశ్వత భవన నిర్మాణం పూర్తయ్యింది. 2019 నుంచే సొంత భవనంలో సంస్థ కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. ఈ సంస్థకు కేంద్రం మొత్తం 533.55 కోట్లు కేటాయించగా, మొత్తం 533.55 కోట్ల రూపాయలు విడుదలయ్యాయి.

తిరుపతిలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రిసెర్చ్ సంస్థ శాశ్వత భవనాల నిర్మాణం 2018లో ప్రారంభమయ్యింది. ఈ సంస్థకు కేంద్ర ప్రభుత్వం 1491.34 కోట్ల రూపాయలు కేటాయించగా, ఇప్పటిదాకా 417.13 కోట్ల రూపాయలు విడుదల చేసింది. ఇద్దరేసి విద్యార్థులు ఉండేలా నిర్మించిన హాస్టలు భవనం 2020 ఆగస్టులో పూర్తయ్యింది. అలాగే అండర్ గ్రాడ్యుయేట్ ప్రయోగశాల 2020 అక్టోబరులో నిర్మాణం పూర్తి చేసుకుంది. ప్రధాన భవన నిర్మాణ పనులు అక్టోబర్ 2020లో ప్రారంభమయ్యాయి. ఈ భవన నిర్మాణం జూన్ 2023 నాటికి పూర్తి చేయాలని నిర్ణయించారు.

కర్నూలు లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ డిజైన్ అండ్ మాన్యుఫేక్చరింగ్ సంస్థ శాశ్వత క్యాంపస్ లోనుంచే కార్యకలాపాలు నిర్వహిస్తోంది. కర్నూలులోని జగన్నాథ గట్టు కొండ ప్రాంతంలో ఈ సంస్థ శాశ్వత క్యాంపస్ నిర్మించారు. క్యాంపస్ పూర్తిస్థాయి నిర్మాణం ఈ ఏడాది (2022) డిసెంబరు కల్లా పూర్తవుతుంది. ఈ సంస్థకు కేంద్ర ప్రభుత్వం 297 కోట్ల రూపాయలు కేటాయించగా, అందులో 133.84 కోట్ల రూపాయలు విడుదలయ్యింది.

## 1. ఐఐటీ తిరుపతి



ఏపీకి కేటాయించిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ)ని తిరుపతి సమీపంలో ఏర్పాటుకి పూను కున్నారు. 548.11 ఎకరాల స్థలం కేటాయించారు. మూడు దశల్లో నిర్మాణం పూర్తి చేయాలని ప్రణాళికలు వేశారు. తొలిదశ పూర్తయినట్టు అధికారికంగా ప్రకటించారు. తిరుపతి నగరంలోని చదలవాడనగర్ లోని కృష్ణతేజ విద్యాసంస్థలలోని తాత్కాలిక ప్రాంగణలో 2015–16 విద్యా సంవత్సరం నుంచే తరగతులు ప్రారంభమయ్యాయి.

సివిల్, కంప్యూటర్స్, ఎలక్ట్రికల్, మెకానికల్ ఇంజినీరింగ్ విభాగాలలో, ఒక్కో విభాగానికి 30 మంది విద్యార్థులను చేర్చుకునేలా బీటెక్ తరగతులు ప్రారంభమయ్యాయి. 106 మంది విద్యార్థులతో తొలి విద్యాసంవత్సరం ప్రారంభించారు. 2020–21 విద్యాసంవత్సరంలో 1250 మందికి పెరిగారు. తిరుపతి– రేణిగుంట రోడ్డులో తాత్కాలిక భవనాల్లో తొలుత క్యాంపస్ ఏర్పాటు చేశారు. ప్రస్తుతం క్యాంపస్ భవనాలు నిర్మాణదశలో ఉన్నాయి. కొన్ని భవనాలు పూర్తి చేశారు. అందుకు తగ్గట్టుగా కొన్ని కార్యకలాపాలు శాశ్వత సొంత భవనాల్లో నిర్వహిస్తున్నారు. వచ్చే విద్యాసంవత్సరం నుంచి పూర్తిగా సొంత భవనాల్లో నిర్వహిస్తామని చెబుతున్నారు.



## 2. ఐఐఎం విశాఖపట్నం



ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్ మెంట్ (ఐఐఎం) విశాఖపట్నంలో ప్రారంభించారు. 2015లోనే కార్యకలాపాలు మొదలయ్యాయి. విశాఖ నగరానికి సమీపంలో గంభీరం గ్రామ పరిధిలో 241 ఎకరాల భూమి కేటాయించారు. క్యాంపస్ నిర్మాణ పనులు పూర్తయి ప్రస్తుతం సొంత భవనాలలోనే తరగతులు జరుగుతున్నాయి. పూర్తిస్థాయి సౌకర్యాలతో గంభీరంలోని క్యాంపస్ పనిచేస్తోంది. ప్రస్తుతం ఒక్కో సెక్షన్ లో 75 మంది విద్యార్థులతో నాలుగు సెక్షన్లలో 300 మంది విద్యార్థులు చదువుతున్నారు. వీరందరికీ గంభీరంలోని నూతన క్యాంపస్ భవనాల్లోనే హాస్టల్ వసతి కల్పించారు.



## 3. ఐఐఐటీడీఎం కర్నూలు

ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, డిజైన్ అండ్ మాన్యుఫాక్చరింగ్ (ఐఐఐటీడీఎం) కర్నూలులో ఏర్పాటయ్యింది. ఇందులో కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజినీరింగ్, మెకానికల్ ఇంజినీరింగ్, డిపార్ట్ మెంట్ ఆఫ్ సైన్సెస్ విభాగాలలో విద్యార్థులకు ప్రవేశం కల్పిస్తున్నారు. తొలుత తమిళనాడులోని కాంచీపురం ఉన్న ఐఐఐటీడీఎంలో భాగంగా 2015లో ప్రారంభించారు. 2018లో కర్నూలుకి తరలించారు. కర్నూలులో ఈ విద్యా సంస్థ కోసం ఏపీ ప్రభుత్వం 151 ఎకరాలు కేటాయించింది. వివిధ పనులు నిర్మాణ దశలో ఉన్నాయి. క్లాసులు సొంత భవనాల్లో జరుగుతున్నాయి.




కానీ వసతి మాత్రం తాత్కాలికంగా ప్రైవేటు సంస్థలకు చెందిన భవనాల్లో ఏర్పాటు జరిగింది. త్వరలోనే వాటిని పూర్తి చేసి శాశ్వత భవనాల్లోకి మారుస్తామని చెబుతున్నారు.






## 4. ఎన్ఐటీ తాడేపల్లిగూడెం


నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, ఆంధ్రప్రదేశ్ (ఎన్ఐటీ)ని పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో ఏర్పాటు చేశారు. తొలుత అద్దె భవనాల్లో ఏర్పాటు చేశారు. 2016 లో శాశ్వత భవనాల నిర్మాణానికి శంకుస్థాపన జరిగింది. తొలిదశ నిర్మాణపనులు పూర్తయ్యాయి. సుమారుగా రూ. 416 కోట్లను వెచ్చించి క్లాసులు, హాస్టళ్లతో పాటు ఇతర వసతుల కల్పన కొంత వరకూ జరిగింది. రెండోదశలో మరో రూ. 750 కోట్ల నిధులు సుమారుగా అవసరం అవుతాయని అంచనా వేస్తున్నారు. ఆ మేరకు కేంద్రానికి ప్రతిపాదనలు పంపించారు. ఎన్ఐటీ తాడేపల్లిగూడెంలో 2600 మంది వరకు విద్యార్థులు ఉన్నారు. వారిలో 150 మంది విదేశీ విద్యార్థులు సైతం ఉన్నారు. 2019 నుంచి సొంత భవనాల్లో క్లాసులు జరుగుతున్నాయి. రెండోదశ నిర్మాణపనులు పూర్తయితే ఆధునిక పరిశోధనశాలలతో పాటు ఇతర సదుపాయాలు అందుబాటులోకి వస్తాయి.



## 5. ఐఐఎస్ఈఆర్ తిరుపతి

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (ఐఐఎస్ఈఆర్) ని తిరుపతిలో ప్రారంభించారు. ఈ విభాగంలో దేశంలో ఏడో సంస్థ ఇది. 2015లోనే తాత్కాలిక అద్దె భవనాల్లో తరగతులు ప్రారంభించారు. ఏర్పేడు మండలంలోనే ఐఐటీ తిరుపతికి సమీపంలో శాశ్వత భవనాలు నిర్మిస్తున్నారు. 2020లో నిర్మాణ పనులు వేగవంతమయినట్టు అధికారికంగా ప్రకటించారు.

540 మంది విద్యార్థులకు అవసరమైన తరగతి గదులు, హాస్టల్ వసతి కూడా సిద్ధమయినట్టు తెలిపారు. ప్రస్తుతం తరగతులు సొంత భవనాల్లో నిర్వహిస్తున్నారు. ఇతర సదుపాయాలు ఏర్పాటు చేయాల్సి ఉంది.








## 6. సెంట్రల్ యూనివర్సిటీ అనంతపురం

సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ పేరుతో అనంతపురంలో ఏర్పాటు చేశారు. 2015 నుంచి తాత్కాలిక భవనాల్లో తరగతులు నిర్వహిస్తున్నారు. జేఎన్టీయూకి చెందిన భవనంలో క్లాసులు, హాస్టల్ ఏర్పాటు చేశారు. శాశ్వత భవనాల నిర్మాణం సాగుతోంది. 491 ఎకరాల భూమిని 2019లో ఏపీ ప్రభుత్వం అప్పగించింది. కేంద్ర ప్రభుత్వం ఈ యూనివర్సిటీ నిర్మాణం పూర్తిచేయాలంటే రూ. 1500కోట్లు అవసరం ఉంటుందని అధికారులు చెబుతున్నారు. 2020–21 బడ్జెట్ లో రూ. 60.35 కోట్లు, అంతకుముందు బడ్జెట్లో రూ. 4.85 కోట్లు వచ్చాయి. ఈసారి బడ్జెట్ లో రూ. 56.66 కోట్లు కేటాయించినట్టు ప్రకటించారు.

## 7. ఐఐపీఈ, వైజాగ్

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం అండ్ ఎనర్జీ(ఐఐపీఈ)ని విశాఖకి కేటాయించారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో వివిధ ప్రభుత్వ రంగ ఆయిల్, నేచురల్ గ్యాస్ సంస్థలు నడిపే సంస్థ ఇది. అటానమస్ విద్యాసంస్థగా ఉంటుంది. 2016లో కార్యకలాపాలు మొదలయ్యాయి. ఆంధ్రా యూనివర్సిటీ పరిధిలోని ఇంజనీరింగ్ కాలేజీలో తాత్కాలికంగా నడుపుతున్నారు. క్యాంపస్ నిర్మాణం కోసం సబ్బవరం సమీపంలో 210 ఎకరాల భూమి కేటాయింపు ప్రతిపాదనలు వచ్చాయి. ఎట్టకేలకు గత నెలలో సబ్బవరం మండలం వంగలి గ్రామ పరిధిలో 156.36 ఎకరాల భూమి కేటాయించారు. కేంద్ర ప్రభుత్వం దీనిని పెట్రోయూనివర్సిటీగా పేర్కొంటోంది.




ఐఐపీఈ, విశాఖపట్నం

## 8. అగ్రికల్చర్ యూనివర్సిటీ



కేంద్రం విభజన చట్టంలో పేర్కొన్న వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని గుంటూరు జిల్లాలో ఏర్పాటు చేశారు. హైదరాబాద్ లో ఆచార్య ఎన్జీరంగా యూనివర్సిటీ 1964లో ఏర్పాటు చేశారు. అది తెలంగాణ పరిధిలో ఉండటంతో రాష్ట్ర విభజన తర్వాత దాని పేరును ఆచార్య జయశంకర్ యూనివర్సిటీ అని మార్చారు. ఆంధ్రప్రదేశ్ లో అప్పటికే గుంటూరుజిల్లా లామ్ వద్ద వ్యవసాయ పరిశోధనా కేంద్రం ఉంది. అందులోనే కొత్తగా ప్రతిపాదించిన వ్యవసాయ యూనివర్సిటీ ప్రారంభించారు. తరగతులు జరుగుతున్నాయి. 2015లో పలు భవనాలకు శంకుస్థాపన జరిగింది. కొన్ని భవనాలు అందుబాటులోకి వచ్చాయి.



**వ్యవసాయ విశ్వవిద్యాలయం, గుంటూరు**

## 9. ఎయిమ్స్ మంగళగిరి




ఆలిండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్) ని మంగళగిరిలో ప్రారంభించారు. 2015 నుంచి కొంతకాలం తాత్కాలికంగా విజయవాడలో నిర్వహించారు. గత ఏడాది మెడికల్ కాలేజీ నిర్వహణ, హాస్టల్ కూడా సొంత భవనంలోకి మార్చారు. భవనాలను సిద్ధం చేశారు. ఇక మెడికల్ సేవలకు సంబంధించి ఓపీ అందుబాటులోకి వచ్చింది. కొన్ని పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు చేశారు. "పూర్తిస్థాయిలో ఎయిమ్స్ అందుబాటులోకి రావడానికి మరికొంత సమయం పడుతుంది. ప్రస్తుతం కార్యకలాపాలు జరుగుతున్నాయి.



సొంత భవనాలు సిద్ధమయ్యాయి. ఇన్ పేషెంట్లకు అనుమతించాలంటే మరిన్ని సదుపాయాలు అవసరం. వాటిని సిద్ధం చేస్తున్నాము. ఓపీకి డిమాండ్ కనిపిస్తోంది. దూర ప్రాంతాల నుంచి సైతం వస్తున్నారు. వీలయినంత త్వరగా ఇన్ పేషెంట్ ట్రీట్మెంట్ అందుబాటులోకి తీసుకురావాలని చూస్తున్నాం" అని ఎయిమ్స్ అధికారులు చెబుతున్నారు.

## 10. గిరిజన విశ్వవిద్యాలయం

ఆంధ్రప్రదేశ్ లో గిరిజన విశ్వ విద్యాలయం ఏర్పాటులో తొలుత తీవ్ర గందరగోళం ఏర్పడింది. రాష్ట్ర ప్రభుత్వం తొలుత కొత్తవలస సమీపంలో 526 ఎకరాల భూమిని కేటాయించింది. కొన్ని పనులు కూడా చేశారు. కానీ గిరిజన ప్రాంతంలోనే ఏర్పాటు చేయాలని ఏపీ ప్రభుత్వం తర్వాత భావించింది. దానికి తగ్గట్టుగా పంపించిన ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన తర్వాత విజయనగరం జిల్లా సాలూరు సమీపంలో విశ్వ విద్యాలయం ఏర్పాటుకి కేంద్రం అనుమతి లభించింది. దుగ్గి సాగరం గ్రామ సమీపంలో 354 ఎకరాల విస్తీర్ణం భూమిని ఏపీ ప్రభుత్వం కేటాయించింది. 2019లో యూనివర్సిటీ కార్యకలాపాలు ప్రారంభమయ్యాయి. విజయనగరంలోని ఆంధ్రా యూనివర్సిటీ పీజీ సెంటర్ లో ప్రస్తుతం క్లాసులు జరుగుతున్నాయి. త్వరలో శాశ్వత భవనాల నిర్మాణం ప్రారంభిస్తామని విశ్వవిద్యాలయం అధికారులు చెబుతున్నారు.




కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం



ఎన్ఐడీఎం సదరన్ క్యాంపస్

## 11. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజాస్టర్ మేనేజ్ మెంట్ ( సదరన్ క్యాంపస్)

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజాస్టర్ మేనేజ్ మెంట్ (ఎన్ఐడీఎం) సదరన్ క్యాంపస్ పేరుతో ఏపీకి సంస్థను కేటాయించారు. గన్నవరం సమీపంలోని కొండపావులూరు గ్రామంలో ఈ సంస్థ నిర్మాణం కోసం 2018లోనే శంకుస్థాపన చేశారు. వచ్చే విద్యాసంవత్సరం నుంచి అక్కడ కార్యకలాపాలు మొదలవుతాయని నిర్వాహకులు చెబుతున్నారు. ప్రస్తుతం నాగార్జున యూనివర్సిటీలో ఈ సంస్థ కార్యాలయం ఉంది. శిక్షణ కార్యక్రమాలు కూడా కొన్ని నిర్వహించారు.

## విభజన చట్టంలో లేని మరో పది సంస్థలు

1. అనంతపురంలో నేషనల్ అకాడమీ ఆఫ్ కస్టమ్స్ అండ్ నార్కోటిక్స్ సంస్థను కేంద్ర ప్రభుత్వం అనంతపురం జిల్లాలో ఏర్పాటు చేసింది. అనంతపురం జిల్లా పాలసముద్రంలో ఈ సంస్థ భవనాల నిర్మాణం జరుగుతోంది. అయిదు వందల కోట్ల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేస్తున్న ఈ సంస్థలో 500 మందికి పైగా ఐఆర్ ఎస్ అధికారులకు, 8000 మంది ఇతర అధికారులకు శిక్షణ ఇస్తారు.




**నేషనల్ అకాడమీ ఆఫ్ కస్టమ్స్ అండ్ నార్కోటిక్స్, అనంతపురం**

2. నెల్లూరు జిల్లా తుప్పులిపాలెం గ్రామం వద్ద 250 కోట్ల రూపాయల వ్యయంతో సముద్ర పరిశోధనా సంస్థ ఏర్పాటయ్యింది. ఇక్కడ భవన నిర్మాణాలు కొనసాగుతున్నాయి.

3. నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ రిసెర్చ్ అండ్ ట్రెయినింగ్ (ఎన్‌సీఈఆర్టీ) రీజనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ (ఆర్ఐఈ) సంస్థను నెల్లూరు జిల్లాలో కేంద్రం ఏర్పాటు చేసింది.




బీఎస్ సీ, బీఎడ్ తో పాటు పరిశోధనా డిగ్రీలకు, ఉపాధ్యాయ శిక్షణ కేంద్రంగా ఈ సంస్థ ఉపయోగపడుతుంది. ఈ తరహా సంస్థ దక్షిణాదిలో ఇది రెండవది.



4. విశాఖపట్నంలోని అచ్యుతాపురం మండలం పూడి వద్ద ఎంఎస్ఎంఈ టెక్నాలజీ సంస్థ నిర్మాణమవుతోంది. స్టీల్, నౌకా నిర్మాణ పరిశ్రమలు, ఇతర ఇంజినీరింగ్ పరిశ్రమలకు నైపుణ్యం గల మానవ వనరుల అవసరాలను తీర్చడానికి వీలుగా ఈ సంస్థ నైపుణ్య శిక్షణను అందిస్తుంది.

5. దక్షిణాది రాష్ట్రాలకు ఉపయుక్తమైన నేషనల్ కామధేను బ్రీడింగ్ సెంటర్ నెల్లూరు జిల్లా చింతలదీవి వద్ద 2000 ఎకరాలలో నిర్మాణమవుతోంది.



6. విజయవాడలోని సూరంపూడి వద్ద సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్లాస్టిక్ ఇంజినీరింగ్ టెక్నాలజీ సంస్థను ఏర్పాటు చేయనున్నారు. కేంద్ర ప్రభుత్వం దీన్ని మంజూరు చేసింది.

7. రీజనల్ సెంటర్ ఫర్ హెల్త్ అండ్ రిహాబిలిటేషన్ సంస్థను నెల్లూరు జిల్లాలో కేంద్రం మంజూరు చేసింది. త్వరలో ఇది ప్రారంభం కానుంది.

8. దివ్యాంగుల కోసం ప్రత్యేక స్టేడియంను విశాఖపట్నంలో ఏర్పాటు చేయనుంది. ఇది ప్రస్తుతం డీపీఆర్ స్థాయిలో ఉంది.

9. ఝార్ఖండ్, ఛత్తీస్‌ఘడ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలు ఏర్పడి 17 ఏళ్లు అయినప్పటికీ స్వతంత్రంగా ఆయా రాష్ట్రాలలో ఆకాశవాణి, దూరదర్శన్ కేంద్రాలు ఏర్పాటు చేయలేదు. అలాంటిది ఆంధ్రప్రదేశ్ లో రాష్ట్ర విభజన జరిగిన ఆరు నెలలలోపే విజయవాడ ఆకాశవాణి, దూరదర్శన్ కేంద్రాలను ప్రత్యేక కేంద్రాలుగా చేసి మొత్తం కార్యకలాపాలు అన్నీ అక్కడి నుంచే నడుపుతున్నారు. పింగళి వెంకయ్య పేరును విజయవాడ ఆకాశవాణి కేంద్రానికి పెట్టారు. దాంతో పాటు ఆకాశవాణి విశాఖపట్నంలో కూడా వార్తా విభాగాన్ని విస్తారం చేస్తున్నారు. కేంద్ర మంత్రుల సమక్షంలో బీజేపీ పెద్దలు వీటిని ప్రారంభింప చేశారు.




**దూరదర్శన్ కేంద్రం, విజయవాడ**

10. విజయవాడలో కొత్త రీజనల్ పాస్ పోర్ట్ కేంద్రం ఏర్పాటయ్యింది. అలాగే పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో కొత్త పాస్ పోర్టు కేంద్రాన్ని కేంద్రప్రభుత్వం ప్రారంభించింది. **విభజన చట్టంలో పేర్కొనకపోయినా, ఈ పది సంస్థలను కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవతో ఆంధ్రప్రదేశ్ లో ఏర్పాటు చేసింది.**

## ప్రధానమంత్రి ఆవాస్ యోజనలో అగ్రస్థానం ఆంధ్రప్రదేశ్ కే...

### ఆంధ్రప్రదేశ్ లో ఇళ్ల నిర్మాణం.. ప్రస్తుత స్థితి

ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పీఎంఎవై) అర్బన్ కింద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్రం మొత్తం 20,71,776 ఇళ్లను మంజూరు చేసింది. వీటిలో 17,43,613 ఇళ్ల నిర్మాణం ప్రారంభం కాగా, వీటిలో 4,92,247 ఇళ్ల నిర్మాణం పూర్తయింది. పూర్తయిన ఇళ్లకు సంబంధించి మొత్తం 3,06,824 మంది లబ్ధిదారులు తమ ఇళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఇళ్ల నిర్మాణ వ్యయం మొత్తం 88,601.56 కోట్ల రూపాయలు కాగా, ఇందులో, కేంద్ర ప్రభుత్వం తన వాటాగా 31,555.35 కోట్ల రూపాయలు మంజూరు చేసింది. ఇందులో ఇప్పటికే 12,559.13 కోట్ల రూపాయలను విడుదల చేసింది.

కేంద్రంలోని అధికార పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి పట్ల ఎంతటి శ్రద్ధను చూపుతుందో తెలియపరిచేందుకు ఇదో గొప్ప ఉదాహరణ. **ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన (పీఎంఏవై) పథకం ఇళ్ల కేటాయింపుల్లో కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అగ్ర తాంబూలం ఇచ్చింది. ఈ పథకం కింద చేపట్టిన ఇళ్లలో 4,86,005 ఇళ్ల నిర్మాణం పూర్తికాగా, 17,04,366 ఇళ్లు ఇంకా నిర్మాణదశలోనే ఉన్నాయి. రాష్ట్రంలో 2,68,002 మంది ఏపీ టిడ్కో లబ్ధిదారులలో 84,635 మంది ఇంటి రుణానికి దరఖాస్తు చేశారు. వీరిలో 34,496 మందికి బ్యాంకు రుణం మంజూరయ్యింది.**

## మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట

రాష్ట్రంలో మౌలిక వసతుల కల్పనకు కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇచ్చింది. రకరకాల పథకాల కింద జాతీయ రహదారుల అభివృద్ధికి లక్ష కోట్ల రూపాయల పెట్టుబడి పెట్టడానికి కేంద్ర ప్రభుత్వం సంసిద్ధంగా ఉంది. ఇందుకు అనుగుణంగా ప్రాజెక్టుల ఎంపిక కూడా పూర్తయ్యింది. **2014 సంవత్సరం తర్వాత రాష్ట్రంలో 3720 కిలోమీటర్ల జాతీయ రహదారులు అభివృద్ధికి నోచుకున్నాయి. విభజన చట్టంలో లేకున్నా పెట్రోలియం మరియు సహజవాయువుల రంగంలో ప్రభుత్వ రంగ సంస్థలు 1,40,000 కోట్ల పెట్టుబడి పెట్టడానికి సిద్ధంగా ఉన్నాయి.** ఈ మేరకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాయి.

- హెచ్‌పీసీఎల్ మరియు గెయిల్ 30,000 కోట్ల పెట్టుబడితో కాకినాడ వద్ద గ్రీన్ ఫీల్డ్ పెట్రో కెమికల్ కాంప్లెక్స్ ప్రారంభించడానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తోంది.
- కృష్ణా, గోదావరి బేసిన్ లో ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కంపెనీ 68,000 కోట్ల రూపాయల ఆఫ్ షోర్ పెట్టుబడి పెట్టనుంది.
- హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ విశాఖపట్నం రిఫైనరీని 20,928 కోట్ల రూపాయల పెట్టుబడి వ్యయంతో ఆధునికీకరణ చేపడుతోంది.
- ఆంధ్ర ప్రాంత పారిశ్రామిక ముఖ చిత్రాన్ని మార్చే విశాఖపట్నం – చెన్నై పారిశ్రామిక కారిడార్ కు 4,211 కోట్ల రూపాయలు కేంద్రం మంజూరు చేసింది. ఇందులో మొదటి విడతగా ఆసియన్ డెవలప్ మెంట్ బ్యాంక్ 2500 కోట్ల రూపాయలను విడుదల చేసింది.
- కృష్ణా జిల్లా నిమ్మకూరు వద్ద రక్షణ రంగంలో ఉపయోగించే నైట్ విజన్ ఆప్టిక్ డివైసెస్ తయారు చేసే కర్మాగారం శంకుస్థాపనకు నోచుకుంది. నిర్మాణపనులు కొనసాగుతున్నాయి.

- విజయనగరం జిల్లా బొబ్బిలి వద్ద బాడంగిలో నౌకాదళ విమానాశ్రయాన్ని, కృష్ణా జిల్లా నాగాయలంక గుల్లలమోద గ్రామంలో డిఆర్‌డీవో మిసైల్ టెస్ట్ ఫెసిలిటీ, కర్నూలు జిల్లా ఓర్వకల్లు వద్ద నేషనల్ ఓపెన్ ఎయిర్ రేంజ్ ఎవాల్యుయేషన్ సెంటర్, విశాఖపట్నం జిల్లా రాంబిల్లి వద్ద నేవల్ ఆల్టర్నేటివ్ ఆపరేషనల్ బేస్ ల ఏర్పాటుకు సూత్రప్రాయ అంగీకారం జరిగింది. వీటికి సంబంధించిన కార్యాచరణ ప్రారంభమైంది.
- కంటైనర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారి మల్టీ మోడల్ లాజిస్టిక్ హబ్ విశాఖపట్నం లో నిర్మాణం జరుగుతోంది.
- **బకింగ్ హామ్ కెనాల్ ను 7,015 కోట్ల రూపాయల వ్యయంతో మూడు దశలలో అభివృద్ధి చేయడానికి కేంద్రం సంకల్పించింది.** ముక్త్యాల నుంచి విజయవాడ వరకు మొదటిదశ పనులు ఇప్పటికే మొదలయ్యాయి, ఈ కాలువ అభివృద్ధి పరచడం ద్వారా జలరవాణాకు శ్రీకారం చుట్టవచ్చును. ముఖ్యంగా అమరావతి రాజధాని నిర్మాణానికి సరకుల రవాణాకు ఇది దోహదపడుతుంది. **ఈ అభివృద్ధి కార్యక్రమం విభజన చట్టంలో లేదు.**
- ఆసియాలోనే మొట్టమొదటి వైద్య పరికరాల తయారీ పార్క్ విశాఖపట్నం లో ఏర్పాటవుతోంది. ఈ పార్కు ద్వారా 20,000 కోట్ల రూపాయల పెట్టుబడులు రాగలవని అంచనా. **ఇది కూడా విభజన చట్టంలో లేదు.**
- 2400 మెగావాట్ల బొగ్గు ఆధారిత విద్యుత్తు కర్మాగారం ఏర్పాటుకు ఏపీ జెన్ కోకు ఒడిషాలో బొగ్గు గనుల కేటాయింపు జరిగింది. **ఇది కూడా విభజన చట్టంలో లేనిది.**
- ఆంధ్రప్రదేశ్ లోని రైల్వే ప్రాజెక్టులకు బడ్జెట్ 2009–14తో పోల్చి చూస్తే 2014–19 మధ్య 214 శాతం పెరిగింది. 47,989 కోట్ల రూపాయల విలువైన ప్రాజెక్టులు అమలులో ఉన్నాయి. రైల్వే మౌలిక వసతుల అభివృద్ధి పనులు, కొత్త రైల్వే లైన్లు, రైల్వే లైన్ల డబ్లింగ్ పనులు, రైల్వే లైన్ల విద్యుదీకరణ, కొత్త రైళ్ల ఏర్పాటు ఇందులో ఉన్నాయి.

- **ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్యాకేజింగ్ (ఐఐపి) ను కాకినాడ ఎస్ఈజడ్ లో ప్రారంభిస్తున్నారు. దీని కోసం 25 ఎకరాల స్థలాన్ని కేటాయించారు. ఈ సంస్థ భవనాల నిర్మాణానికి శంకుస్థాపన కూడా జరిగింది. ఇది విభజన చట్టంలో లేదు.**

- ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారెన్ ట్రేడ్ (ఐఐఎఫ్ టి)ని కూడా కాకినాడ ఎస్ఈజడ్ లో ప్రారంభిస్తున్నారు. దీనికి కూడా శంకుస్థాపన జరిగింది. **(ఇది కూడా విభజన చట్టంలో లేదు)**

- **గుంటూరు జిల్లాలో సుగంధ ద్రవ్యాల పార్కు ఏర్పాటు కానుంది. ఇది కూడా విభజన చట్టంలో లేదు.**

- సెంటర్ ఫర్ ఎలక్ట్రో మాగ్నెటిక్ ఎన్విరాన్ మెంట్ ఎఫెక్ట్స్ (SAMEER) కు చెందిన పరిశోధన, అభివృద్ధి సెంటర్ ను విశాఖపట్నంలో నెలకొల్పుతోంది. ఈ సంస్థ మొదటిదశ నిర్మాణం పూర్తయ్యింది. ఈ ఏడాది అంతానికి ఇది పూర్తి కానుంది. **ఇది విభజన చట్టంలో లేదు.**

- విశాఖపట్నంలో ఎస్‌టిపిఐ – వుడా ఆధ్వర్యంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఇంక్యుబేషన్ సెంటర్ ప్రారంభం కానుంది. **ఇది కూడా విభజన చట్టంలో లేదు.**

- చిత్తూరు జిల్లా వికృతమాల గ్రామంలో 339.8 కోట్ల వ్యయంతో గ్రీన్ ఫీల్డ్ ఎలక్ట్రానిక్స్ మాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్ అభివృద్ధి చేస్తున్నారు. **ఇది కూడా విభజన చట్టంలో లేదు.**

- హుడ్కో ద్వారా రాష్ట్ర రాజధాని నిర్మాణానికి 7500 కోట్ల రూపాయల రుణ సహాయం.

- ఆంధ్రప్రదేశ్ లో తిరుపతి, విశాఖపట్నం, కాకినాడ, అమరావతి స్మార్ట్ సిటీలుగా ఎంపిక.

- ఆంధ్రప్రదేశ్ లోని 33 నగరాలను అటల్ మిషన్ ఫర్ రిజువినేషన్ అండ్ అర్బన్ ట్రాన్ఫర్ మేషన్(అమృత్) పథకం కింద అభివృద్ధి చేయడానికి కేంద్ర

ప్రభుత్వం నిర్ణయించింది. **అలాగే అమరావతిని కూడా ప్రత్యేక సహాయం కింద ఇందులో చేర్చారు.**

- అమరావతిని వారసత్వ నగరంగా సమగ్రాభివృద్ధి చేయడానికి “హృదయ్” పథకం కింద ఎంపిక చేశారు. **ఇది విభజన చట్టంలో లేదు.**
- ప్రైమ్ మినిస్టర్ ఆవాస్ యోజన (గ్రామీణ) కింద గడిచిన మూడేళ్లలో రాష్ట్రంలో 1,23,112 ఇళ్లను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసింది. వీటి నిర్మాణానికి అవసరమైన మేరకు నిధులు కూడా మంజూరయ్యాయి.
- విజయవాడ, అనంతపురం నగరాల్లోని ప్రభుత్వ వైద్యశాలల్లో సౌకర్యాల మెరుగుకు కేంద్ర సహాయం
- ఈ ఎస్ఐసీ ద్వారా విశాఖపట్నం నగరంలో 300 పడకల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం
- కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పదవీ విరమణ చేసిన పెన్షనర్ల కోసం విశాఖపట్నంలో సిజిహెచ్ఎస్ వెల్‌నెస్ సెంటర్ ప్రారంభం.
- కృష్ణా జిల్లాలో సెంట్రల్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ యోగ అండ్ నాచురోపతి ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది. **(ఇది విభజన చట్టంలో లేదు)**
- కాకినాడలో హోప్ ఐలాండ్ అభివృద్ధి, నెల్లూరులో కోస్టల్ టూరిజమ్ సర్క్యూట్. ఇవి ప్రాధాన్యం గల టూరిజం ప్రాజెక్టులు **(విభజన చట్టంలో పేర్కొని లేదు)**
- ఆంధ్రప్రదేశ్ లోని తిరుపతి, విశాఖపట్నం, విజయవాడ విమానాశ్రయాలను అంతర్జాతీయ విమానాశ్రయాలుగా కేంద్ర పౌరవిమానయాన మంత్రిత్వ శాఖ అప్‌గ్రేడ్ చేసింది. అలాగే తిరుపతిలో విమానాల నిర్వహణ, మరమ్మతులకు సంబంధించిన ఒక కేంద్రాన్ని ఇటీవలే ఏర్పాటు చేసింది.

## నేషనల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ పైప్ లైన్ (ఎన్ఐపి) ద్వారా 8,16,583 కోట్ల పెట్టుబడులు

**నేషనల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ పైప్ లైన్ (ఎన్ఐపి) ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి 503 మౌలిక వసతుల ప్రాజెక్టులను చేర్చారు. ఏప్రిల్ 20, 2020లో ఎన్ఐపి కేంద్ర ప్రభుత్వానికి ఇచ్చిన తన తుది నివేదికలో ఈ మేరకు పేర్కొంది.** 2020 ఆర్థిక సంవత్సరం నుంచి 2025 వరకు అమలయ్యే ఈ ప్రాజెక్టు ద్వారా ఆంధ్రప్రదేశ్‌కు 8,16,583 కోట్ల రూపాయల పెట్టుబడులతో కూడిన మౌలిక వసతుల ప్రాజెక్టులు వస్తాయి. ఇందులో ట్రాన్స్ పోర్ట్ అండ్ లాజిస్టిక్స్, ఎనర్జీ, సామాజిక మరియు వాణిజ్యపరమైన సదుపాయాలు (తాగునీరు, పారిశుధ్యం సహా), కమ్యూనికేషన్ రంగాలలో ప్రాజెక్టులకు ఈ పెట్టుబడులు వర్తిస్తాయి.

A total 503 infrastructure projects in Andhra Pradesh have been included in the National Infrastructure Pipeline (NIP) in its final report submitted on 29th April 2020. The estimate capital expenditure of the projects sector- wise, sub sector-wise and year-wise for the period Financial Year 2020 to 2025 is as below.

| Sector | Sub sector | Number of Projects | Sum of Total Capital Outlay for FY 2020-2025 (Rs in Crores) |
|---|---|---|---|
| Transport and logistics | Airports | 9 | 6044 |
| | Ports | 19 | 40175 |
| | Railways | 30 | 43681 |
| | Roads | 164 | 251470 |
| Energy | Power | 7 | 99010 |
| | Petroleum & Natural Gas | 2 | 1071 |
| Social and Commercial Infrastructure | Irrigation | 71 | 107242 |
| | Urban | 64 | 126959 |
| | Sports | 15 | 4651 |

| | | | |
|---|---|---|---|
| (Incl of water and Sanitation) | Tourism | 2 | 6194 |
| | Education | 23 | 16677 |
| | Healthcare | 16 | 16600 |
| | Agriculture | 19 | 6412 |
| | Food Processing | 1 | 71 |
| | Industrial Infrastructure | 55 | 85076 |
| Communication | Telecom | 6 | 5249 |
| **Total** | | **503** | **816583** |

I. ట్రాన్స్ పోర్ట్ అండ్ లాజిస్టిక్స్ విభాగంలో తొమ్మిది విమానాశ్రయాల అభివృద్ధికి 6,044 కోట్లు, 19 ఓడరేవుల అభివృద్ధికి 40,175 కోట్లు, రైల్వేరంగంలో 30 ప్రాజెక్టులకు సంబంధించి 43,681 కోట్లు, రహదారుల విభాగంలో 164 అభివృద్ధి పనులకు గాను 2,51,470 కోట్ల రూపాయలు వ్యయం చేయనున్నారు.

II. ఎనర్జీ విభాగంలో విద్యుత్తు రంగంలో 7 అభివృద్ధి పనులకు 99,010 కోట్ల రూపాయలు వ్యయం చేయనున్నారు. అలాగే పెట్రోలియం అండ్ నేచురల్ గ్యాస్ విభాగంలో 2 పనులకు 1071 కోట్ల రూపాయలు వ్యయం చేయనున్నారు.

III. సామాజిక మరియు వాణిజ్య సదుపాయాల విభాగంలో.... 71 ఇరిగేషన్ ప్రాజెక్టులకు 1,07,242 కోట్లు, పట్టణాలలో 64 పనులకు సంబంధించి 1,26,959 కోట్లు వ్యయం చేయనున్నారు. అలాగే క్రీడలకు సంబంధించి 15 పనులకు గాను 4651 కోట్లు ఖర్చు చేయనున్నారు. పర్యాటక రంగంలో రెండు ప్రాజెక్టులకు సంబంధించి 6194 కోట్లు, విద్యారంగంలో 23 పనులకు 16,677 కోట్లు, ఆరోగ్య రక్షణ రంగంలో 16 ప్రాజెక్టులకు 16,600 కోట్లు, వ్యవసాయరంగంలో 19 అభివృద్ధి పనులకు గాను 6412 కోట్ల రూపాయలు వ్యయం చేయనున్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ విభాగంలో ఒక్క ప్రాజెక్టు నకు 71 కోట్ల రూపాయలు ఖర్చు చేయనున్నారు.

పారిశ్రామిక మౌలిక వసతుల కింద 55 అభివృద్ధి పనులకు 85076 కోట్ల రూపాయలు వ్యయం చేయాలని ప్రతిపాదించారు.

IV. కమ్యూనికేషన్ రంగంలో ఆరు ప్రాజెక్టులకు 5249 కోట్లు ఖర్చు చేస్తారు.

అయిదేళ్ల పాటు 2025 ఆర్థిక సంవత్సరం దాకా అమలవుతున్న ఎన్ఐపి ద్వారా 2020లో 1,31,358 కోట్లు, 2021లో 1,74,340 కోట్ల రూపాయలు ఖర్చు చేశారు. 2022లో 1,59,787 కోట్లు, 2023లో 1,21,170 కోట్లు, 2024లో 1,00,818 కోట్లు, 2025లో 83,898 కోట్ల రూపాయలు ఖర్చు చేయనున్నారు.

ఈ 503 మౌలిక సదుపాయాల ప్రాజెక్టులలో, 362 ప్రాజెక్టులు మొత్తం మూలధన వ్యయం రూ. 678709 కోట్లు. 2020–2025 ఆర్థిక సంవత్సరాలలో కేంద్ర ప్రభుత్వంలోని వివిధ మంత్రిత్వ శాఖలు లేదా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ద్వారా ఇంజనీరింగ్, ప్రొక్యూర్‌మెంట్ మరియు కన్‌స్ట్రక్షన్ (ఈపీసీ) మోడ్‌లో తీసుకుంటారు. అయితే 111 ప్రాజెక్ట్‌లను పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ (పిపిపి) విధానంలో తీసుకుంటారు. వీటి మొత్తం మూలధన వ్యయం రూ.96338 కోట్లు. ఇక మిగిలిన 30 ప్రాజెక్టులను కేంద్ర ప్రభుత్వంలోని వివిధ మంత్రిత్వ శాఖలు లేదా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ద్వారా ఏ విధానంలో అమలు చేయాలన్నది ఇంకా ఖరారు కాలేదు.

## ప్రభుత్వ పరిశీలనలోని ప్రాజెక్టులు

కేంద్ర ప్రభుత్వం పరిశీలించాలని విభజన చట్టంలో పేర్కొన్న వాటిలో కడపలో ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు ప్రతిపాదన ఉంది. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం స్టీల్ ఆథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (సెయిల్) ఆధ్వర్యంలో ఒక నిపుణుల కమిటీని పరిశీలనకు నియమించింది. కడప జిల్లాలోని పలు ప్రాంతాలను పరిశీలించిన ఆ కమిటీ అక్కడ ఉక్కు పరిశ్రమ ఏర్పాటు అనుకూలం కాదని తన నివేదికలో పేర్కొంది. అయితే రాయలసీమ అభివృద్ధే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం దీనిపై ఒక ప్రత్యేక టాస్క్ ఫోర్స్‌ను పునఃపరిశీలన చేయాలని

కోరుతూ నియమించింది. అయితే ఈ స్పెషల్ టాస్క్ ఫోర్స్ నివేదిక కొంత అనుకూలంగా ఉంది. **ఈ నివేదిక ఆధారంగా ఇక్కడ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం కూడా సిద్ధంగా ఉంది.**

ఇక పరిశీలనలో ఉన్న మరో భారీ ప్రాజెక్టు, నెల్లూరు జిల్లా తీర ప్రాంతంలోని దుగరాజపట్నంలో ఓడరేవు నిర్మాణం. అయితే, దీనిపై కూడా పరిశీలన చేసిన సాంకేతిక నిపుణుల కమిటీ, ఆ ఓడరేవు వయబుల్ కాదని స్పష్టం చేసింది. సమీపంలోని పోర్టుల కారణంగా తీవ్ర పోటీ ఎదురవుతుందని పేర్కొంది. **దీంతో ఓడరేవు ఏర్పాటుకు మరో ప్రాంతాన్ని ఎంపిక చేసి ప్రతిపాదించాల్సిందిగా కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. అయితే ఇంతవరకు దీనిపై ఏవిధమైన స్పందన లేదు.**

## రాష్ట్రం వాటా చెల్లించక నెమ్మదించిన రైల్వే పనులు

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తన వాటాగా ఇవ్వాల్సిన మొత్తం సక్రమంగా చెల్లించకపోవడంతో అనేక రైల్వే ప్రాజెక్టులు అర్ధంతర నిర్మాణంలో, పెండింగ్ లో ఉన్నాయి.** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త వ్యయంతో రాష్ట్రంలో నిర్మిస్తున్న ఆరు రైల్వే ప్రాజెక్టుల అంచనా వ్యయం 15,846.35 కోట్ల రూపాయలు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం కొన్ని ప్రాజెక్టులకు 25 శాతం, మరికొన్నింటికి 50 శాతం మొత్తం చెల్లించాల్సి ఉంది. ఇందులో ఇప్పటిదాకా కేవలం 746.63 కోట్ల రూపాయలు మాత్రమే చెల్లించగా, ఇంకా 3,073.50 కోట్ల రూపాయలు తన వాటా మొత్తంగా చెల్లించాల్సి ఉంది. ఇది ఆయా ప్రాజెక్టుల నిర్మాణంపై ప్రభావం చూపుతోంది.

- నడికుడి – శ్రీకాళహస్తిల మధ్య కొత్త రైల్వే లైన్ కు ప్రతిపాదించారు. ఇందుకు గాను 2643.35 కోట్ల రూపాయలు ఖర్చవుతుందని అంచనా వేశారు. ఈ రైల్వేలైన్ నిర్మాణానికి అవసరమైన మేరకు భూమిని సేకరించి ఇవ్వడంతో పాటు, **50 శాతం ఖర్చును రాష్ట్ర ప్రభుత్వం భరించేలా అంగీకారం జరిగింది. అయితే, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటిదాకా ఈ ప్రాజెక్టుకు కేవలం 6 కోట్ల రూపాయలు మాత్రమే చెల్లించింది. ఇంకా 1315.50 కోట్ల రూపాయలు చెల్లించాల్సి ఉంది.**

- భద్రాచలం – కొవ్వూరుల మధ్య కొత్త రైల్వే లైన్ నిర్మాణానికి 2155 కోట్ల రూపాయలతో ప్రతిపాదించారు. ఇందుకు అయ్యే వ్యయాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరిసగం భరించాల్సి ఉంది. **ఈ ఖర్చును భరించేదీ లేనిదీ ఇంకా రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేయలేదు.**

- విజయవాడ నుంచి గుడివాడ మీదుగా భీమవరం, నర్సాపురం నుంచి గుడివాడ, మచిలీపట్నం, భీమవరం మీదుగా నిడదవోలుకు వెళ్లే రైల్ మార్గాన్ని డబ్లింగ్ తోపాటు విద్యుదీకరణ చేయడానికి 3377 కోట్ల వ్యయం అంచనాతో ప్రతిపాదించి చేపడుతున్న పనులకు గాను, **రాష్ట్ర ప్రభుత్వం 288 కోట్లు మాత్రమే చెల్లించింది. యాభై శాతం వాటా కింద ఇంకా 1400 కోట్ల రూపాయలు చెల్లించాల్సి ఉంది.**

- కడప నుంచి బెంగుళూరుకు ప్రతిపాదించిన రైలు మార్గం పనులు కూడా అలాగే ఉన్నాయి. ఈ రైలుమార్గం నిర్మాణాన్ని 3038 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ప్రతిపాదించి నిర్మిస్తున్నారు. ఇందులో **ఇప్పటిదాకా రాష్ట్ర ప్రభుత్వం కేవలం 189.94 కోట్ల రూపాయలు మాత్రమే చెల్లించింది.**

- కోటిపల్లి – నర్సాపురం మధ్య కొత్త రైల్వే లైన్ ను 2120 కోట్ల రూపాయలతో ప్రతిపాదించారు. **ఇందులో రాష్ట్ర ప్రభుత్వం 25 శాతం వాటా మొత్తాన్ని చెల్లించాల్సి ఉంది. ఇప్పటిదాకా 2.69 కోట్ల రూపాయలు మాత్రమే చెల్లించింది.**

- తుమకూరు – రాయదుర్గం రైల్వే లైన్ నిర్మాణాన్ని 2513 కోట్ల రూపాయల వ్యయంతో ప్రతిపాదించారు. ఇందులో **రాష్ట్ర ప్రభుత్వం 50 శాతం వ్యయాన్ని భరించాల్సి ఉంది. ఇప్పటిదాకా 260 కోట్లు మాత్రమే చెల్లించింది.**

ఆంధ్రప్రదేశ్ లో ఇప్పటికి 5706 కిలోమీటర్ల నిడివిగల 16 కొత్త రైలు మార్గాలు, 17 మార్గాల్లో డబ్లింగ్ పనులు జరుగుతున్నాయి. వీటికి అయ్యే అంచనా వ్యయం 63731 కోట్ల రూపాయలు.

## పెండింగ్ లో నేషనల్ ఇన్వెస్ట్ మెంట్ అండ్ మాన్యుఫ్యాక్చరింగ్ జోన్

2013 జనవరి 2న ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరు జిల్లాలో జాతీయ తయారీ విధానం (NMP) కింద నేషనల్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ మాన్యుఫ్యాక్చరింగ్ జోన్ (NIMZ) స్థాపనకు భారత ప్రభుత్వం 'సూత్రప్రాయంగా' ఆమోదం తెలిపింది. ఆ తర్వాత, మంజూరు చేయడానికి ప్రతిపాదన తుది ఆమోదం కోసం ఉన్నత స్థాయి కమిటీ (HLC) ముందు ఉంచబడింది. **దీనిపై రాష్ట్ర ప్రభుత్వం నుండి తగిన సమాచారం లేనందున మంజూరు చేయబడలేదు.** HLC సమావేశంలో, రాష్ట్ర ప్రభుత్వం భూమిని సేకరించి సంబంధిత అథారిటీ పేరుతో బదిలీ చేయాలని ఆదేశించింది. ఏది ఏమైనప్పటికీ, చిత్తూరులో NIMZ ఏర్పాటు కోసం ఇప్పటివరకు చేసిన భూసేకరణ మరియు ఇతర పురోగతిపై రాష్ట్ర ప్రభుత్వం సరైన వివరాలతో కూడిన ప్రతిపాదనను కేంద్రానికి సమర్పించాల్సి ఉంది.

## ఇండస్ట్రియల్ కారిడార్లు

కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా గుర్తించిన 11 పారిశ్రామిక కారిడార్ల ద్వారా 32 ఇండస్ట్రియల్ ప్రాజెక్టులను అభివృద్ధి పరుస్తోంది. **ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మీదుగా మూడు పారిశ్రామిక కారిడార్లు వెళ్తున్నాయి. విశాఖపట్నం - చెన్నై పారిశ్రామిక కారిడార్ (VCIC), చెన్నై - హైదరాబాద్ పారిశ్రామిక కారిడార్ (CHIC), చెన్నై-బెంగుళూరు పారిశ్రామిక కారిడార్ (CBIC) ఉన్నాయి. వీటి ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విశాఖపట్నం, కృష్ణపట్నం, శ్రీకాళహస్తి (చిత్తూరు), కడప, ఓర్వకల్లు ప్రాంతాలను పారిశ్రామికంగా అభివృద్ధి చేయడానికి నిర్ణయించారు.**

దేశంలో ప్రధానంగా గుర్తించిన ఇండస్ట్రియల్ కారిడార్లలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖపట్నం, కృష్ణపట్నం, శ్రీకాళహస్తి (చిత్తూరు), కడప, ఓర్వకల్లు (అనంతపురం) ప్రాంతాలను పారిశ్రామికంగా అభివృద్ధి చేయడానికి వీలుగా కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ గుర్తించింది.

విశాఖపట్నం – చెన్నై కారిడార్ పరిధిలో శ్రీకాళహస్తి (చిత్తూరు), విశాఖపట్నం, కడప ప్రాంతాలను గుర్తించింది. అలాగే చెన్నై – బెంగుళూరు ఇండస్ట్రియల్ కారిడార్ (సీబీఐసీ) పరిధిలో కృష్ణపట్నం, హైదరాబాద్ – బెంగుళూరు ఇండస్ట్రియల్ కారిడార్ (హెచ్ బిఐసీ) పరిధిలో ఓర్వకల్లును పారిశ్రామికంగా అభివృద్ధి చేయడానికి గుర్తించింది.

## Visakhapatnam – Chennai Industrial (VCIC) Corridor

విశాఖపట్నం – చెన్నై పారిశ్రామిక కారిడార్ లోని శ్రీకాళహస్తి పారిశ్రామిక జోన్ అభివృద్ధికి గాను నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎన్ఐసిడిసిఎల్) ఒక ప్రత్యేక కన్సల్టెంట్‌ను నియమించింది. మాస్టర్ ప్లానింగ్ మరియు ఇంజినీరింగ్ పనుల కోసం ఈ కన్సల్టెంట్ పనిచేస్తారు. అలాగే విశాఖపట్నం ప్రాంతాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయడానికి గాను రాష్ట్ర ప్రభుత్వమే కన్సల్టెంట్ ను నియమించింది. ఈ ప్రాంతాలు పారిశ్రామికంగా అభివృద్ధి చెందితే సుమారు 1,80,000 మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నది ఒక అంచనా. విశాఖపట్నం – చెన్నై పారిశ్రామిక కారిడార్ లో తొలిదశలో ఈస్ట్ కోస్ట్ ఎకనామిక్ కారిడార్ (ఈసీఈసీ) శ్రీకాళహస్తి (చిత్తూరు), విశాఖపట్నం, కడప పారిశ్రామిక ప్రాంతాలను అభివృద్ధి చేయాలని నిర్ణయించారు.

1. కడప – కడప జిల్లా కొప్పర్తి ప్రాంతంలో ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం సేకరించిన భూమిని పారిశ్రామికంగా అభివృద్ధి చేయడానికి నిర్ణయించారు. పారిశ్రామిక ప్రాంతానికి సంబంధించి నియమించిన కన్సల్టెంట్ తన సర్వే పనులు పూర్తి చేశారు. మార్కెట్ డిమాండ్ అంచనా, సైట్ సర్వే, బేస్ మ్యాప్ తయారీ, సాంకేతిక అంచనా & భూమి అనుకూలత మరియు ప్రిలిమినరీ మాస్టర్ ప్లాన్ తయారీతో సహా ప్రాజెక్ట్ అభివృద్ధి కార్యకలాపాలు కన్సల్టెంట్ ద్వారా పూర్తయ్యాయి. ప్రాజెక్ట్ డెవలప్ మెంట్ యాక్టివిటీ ఆధారంగా నిధుల అవసరత, ఉపాధి కల్పన, వ్యయ అంచనాలు ఖరారవుతాయి.

2. శ్రీకాళహస్తి – శ్రీకాళహస్తి (చిత్తూరు) పారిశ్రామిక ప్రాంతానికి సంబంధించి ఇంకా సర్వే కొనసాగుతోంది. దీనిపై వివరణాత్మక నివేదిక తయారీ కోసం కన్సల్టెంట్‌ని నియమించారు. మాస్టర్ ప్లాన్, మార్కెట్ డిమాండ్ అంచనా మరియు ప్రాథమిక ఇంజనీరింగ్ కార్యకలాపాలు జరగాల్సి ఉంది. మాస్టర్ ప్లానింగ్, ప్రిలిమినరీ ఇంజనీరింగ్‌తో సహా ప్రాజెక్ట్ డెవలప్‌మెంట్ యాక్టివిటీ ఆధారంగా నిధుల అవసరం, ఉపాధి కల్పన మరియు వ్యయ అంచనాలు నిర్ధారించబడతాయి.

3. విశాఖపట్నం – విశాఖపట్నం పారిశ్రామిక ప్రాంతాన్నిరాష్ట్ర ప్రభుత్వం సొంతంగా ఇంజనీరింగ్ కన్సల్టెంట్ ను నియమించడం ద్వారా అభివృద్ధి పరుస్తోంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వమే స్వంతంగా అభివృద్ధి చేస్తోంది. మాస్టర్ ప్లానింగ్ మరియు ప్రిలిమినరీతో సహా ప్రారంభ ప్రాజెక్ట్ అభివృద్ధి కార్యకలాపాలకు అవసరమైన నిధులు కేటాయింపు జరిగింది. అలాగే నిధుల వినియోగం కూడా జరిగింది.

విశాఖపట్నం – చెన్నై పారిశ్రామిక కారిడార్ ను అత్యాధునిక మౌలిక సదుపాయాలను అందించడం మరియు ఎగుమతి ఆధారిత పరిశ్రమలు మరియు తయారీలో పెట్టుబడులకు ఆకర్షణీయమైన గమ్యస్థానంగా ఉపయోగపడే పర్యావరణ వ్యవస్థను సృష్టించడం ద్వారా పారిశ్రామిక అభివృద్ధిని ప్రోత్సహించేలా గుర్తించారు. VCIC ప్రాజెక్ట్ లక్ష్యం పారిశ్రామిక ఉత్పత్తిని విస్తరించడం, ఉపాధి అవకాశాలను పెంచడం, రాష్ట్రంలో కొత్త మరియు పెరుగుతున్న శ్రామికశక్తికి అనువుగా మెరుగైన జీవనం మరియు సామాజిక సౌకర్యాలను అందించడం. దీనికి సంబంధించి ప్రభుత్వం నియమించిన కన్సల్టెంట్ చేసిన అధ్యయనం ప్రకారం....

I. ఈ ప్రాంతంలో GDPని 6 రెట్లు పెంచడం (2015లో INR 2,000 బిలియన్ల నుంచి 2035 నాటికి INR 11,600 బిలియన్లకు)

II. తయారీరంగంలో ఉత్పత్తిని 7 రెట్లు విస్తరించడం (2015లో INR 1,110 బిలియన్ల నుంచి 2035 నాటికి INR 7,823 బిలియన్లకు).

III. **సుమారు 11 మిలియన్ల అదనపు ఉపాధిని సృష్టించడం (2015లో 2.9 మిలియన్ల నుండి 2045 నాటికి 14 మిలియన్లకు).**

ఈ లక్ష్యాలు అమలు దిశగా విశాఖపట్నం – చెన్నై పారిశ్రామిక కారిడార్ పనిచేస్తుంది. నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్ మెంట్ ట్రస్టు ద్వారా శ్రీకాళహస్తి (చిత్తూరు), విశాఖపట్నం పారిశ్రామిక ప్రాంతాలను అభివృద్ధి చేయాలన్న రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞాపనను కేంద్రం ఆమోదించింది.

విశాఖపట్నం చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ (VCIC) కోల్‌కతా–చెన్నై–ట్యుటికోరిన్‌లను కలిపే ఈస్ట్ కోస్ట్ ఎకనామిక్ కారిడార్‌లో కీలకమైన భాగంగా గుర్తించబడింది. దీన్ని జాతీయ రహదారి స్వర్ణ చతుర్భుజితో అనుసంధానించారు. ఈ పారిశ్రామిక కారిడార్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 800 కిలోమీటర్ల కంటే ఎక్కువ తీరప్రాంతంతో పాటు రాష్ట్రంలోని తొమ్మిది జిల్లాలను అనుసంధానిస్తూ వెళుతుంది. విశాఖపట్నం – చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ ఆయా జిల్లాలలో GDPని 6 రెట్లు పెంచడం, తయారీ ఉత్పత్తిని ప్రస్తుత ఉత్పత్తి కంటే 7 రెట్లు పెంచడం మరియు 11 మిలియన్ల మందికి పైగా ఉపాధిని సృష్టించడం ప్రధాన లక్ష్యాలుగా పనిచేస్తుంది. విశాఖపట్నం – చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ లో ఐదు నోడ్‌లు గుర్తించబడ్డాయి,

1. విశాఖపట్నం 2. మచిలీపట్నం 3. దొనకొండ 4. శ్రీకాళహస్తి–ఏర్పేడు (చిత్తూరు) 5. వైఎస్ఆర్ కడప కేంద్రాలుగా అయిదు ఇండస్ట్రియల్ నోడ్స్ గుర్తించారు. ఈ అయిదు నోడ్ లలో మూడు ఇండస్ట్రియల్ క్లస్టర్స్ ను ఆసియన్ డెవలప్ మెంట్ బ్యాంక్ (ఏడీబీ) నిధులతో అభివృద్ధి చేస్తారు. విశాఖపట్నంలోని నక్కపల్లి, రాంబిల్లి, చిత్తూరు నోడ్ లోని దక్షిణ చిత్తూరు ఇండస్ట్రియల్ కస్టర్లు ఇందులో ఉన్నాయి. విశాఖ – చెన్నై పారిశ్రామిక కారిడార్ లో ఈ ప్రతిపాదించిన క్లస్టర్ల అభివృద్ధికి ఏడీబీ అంగీకరించింది. మల్టీ ట్రెంచ్ ఫైనాన్సింగ్ ఫెసిలిటీ

(ఎంఎఫ్ఎఫ్) కింద 500 మిలియన్ అమెరికన్ డాలర్లు, పాలసీ బేస్డ్ లోన్ (పీబీఎల్ ) కింద 125 మిలియన్ డాలర్లు ఆర్థిక సహాయం చేయనుంది.

ఈ ప్రాజెక్టు మొత్తం విలువ పీబీఎల్ కింద ఇచ్చే ఆర్థిక సాయం 125 మిలియన్ యూఎస్ డాలర్లతో కలిసి 5,544 కోట్ల రూపాయలు.

ఇందులో ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ (ఎంఎంఎఫ్) కింద ట్రెంచ్ –1లో ఏడీబీ రుణం 1617 కోట్ల రూపాయలు కాగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 712.80 కోట్ల రూపాయలు చెల్లించాల్సి ఉంది. అలాగే ట్రెంచ్ –2 కింద 1683 కోట్ల రూపాయలు ఏడీబీ రుణం కాగా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 706.20 కోట్ల రూపాయలు సమకూర్చాల్సి ఉంటుంది. మొత్తం మీద రెండు ట్రెంచ్లలో ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్ కోసం ఏసియన్ డెవలప్మెంట్ బ్యాంక్ 3300 కోట్ల రూపాయలు రుణంగా సమకూర్చుతుండగా, రాష్ట్ర ప్రభుత్వం తమ వాటాగా 1419 కోట్ల రూపాయలు చెల్లించాల్సి ఉంది.

## ఈ కారిడార్ తాజా స్థితి

1. రెండు ట్రెంచ్ లకు పాలసీ బేస్డ్ లోన్ (పీబీఎల్) కింద ఏడీబీ 125 మిలియన్ యూఎస్ డాలర్లు, అంటే 843 కోట్ల రూపాయలు విడుదల చేసింది.
2. ఎంఎంఎఫ్ సాయం (ఏడీబీ రుణం) 245 మిలియన్ డాలర్లతో 8 సబ్ ప్రాజెక్టులను అనుమంతించారు. అన్ని ప్రాజెక్టులు ఆచరణలోకి వచ్చాయి. వీటికి సంబంధించిన భౌతిక ప్రగతి 62.3 శాతం కాగా, ఆర్థిక ప్రగతి 41.2 శాతం. ఈ ప్రాజెక్టు 2023 జూన్ 30 నాటికి పూర్తి చేయాలన్నది లక్ష్యం.
3. ట్రెంచ్ –2కు సంబంధించి (ఏడీబీ రుణం) 255 మిలియన్ డాలర్లు రుణం కోసం చర్చలు జరుగుతున్నాయి. ట్రెంచ్ –2 కింద 12 సబ్ ప్రాజెక్టులను ఆమోదించారు. ఒక ప్రాజెక్టుకు 10.54 మిలియన్ డాలర్లు మంజూరైంది. ఇంకా నాలుగు ప్రాజెక్టులు (యూఎస్ డీ 56.4 మిలియన్) అవార్డు స్టేజిలో

ఉన్నాయి. మూడు ప్రాజెక్టులకు బిడ్లను ఆహ్వానించారు. మరో నాలుగు ప్రాజెక్టులకు గాను బిడ్లను ఆహ్వానించాల్సి ఉంది. రుణంపై చర్చలు ఈ ఏడాది.. అంటే 2022 జులైనాటికి పూర్తవుతాయని అంచనా వేస్తున్నారు.

మూడు ఇండస్ట్రియల్ నోడ్స్ ను నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ (ఎన్ఐసిడిసీ) ఆర్థిక సాయంతో అభివృద్ధి చేస్తున్నారు. (విశాఖపట్నం, నక్కపల్లి ఇండస్ట్రియల్ క్లస్టర్లలో మిగిలిన భాగం, చిత్తూరు నోడ్ లోని దక్షిణ చిత్తూరు ఇండస్ట్రియల్ క్లస్టర్ లో మిగిలిన భాగం, కడపలోని కొప్పర్తి ఇండస్ట్రియల్ నోడ్). నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్ మెంట్ అండ్ ఇంప్లిమెంటేషన్ ట్రస్ట్ (ఎన్ఐసిడిఐటి) ఆర్థిక సాయంతో అభివృద్ధి చేస్తున్న ఇండస్ట్రియల్ క్లస్టర్లను పరిశీలిస్తే...

1. నక్కపల్లి ఇండస్ట్రియల్ క్లస్టర్ 4,319 ఎకరాల విస్తీర్ణంలో అభివృద్ధి చేస్తున్నారు. 3,199 ఎకరాల అంతర్గత విస్తీర్ణంలో మౌలిక వసతుల కల్పన సాగుతోంది. డీటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్టు, మాస్టర్ ప్లాన్ కన్సల్టెంట్లుగా ఎల్ఎఎస్ఎ మరియు ఎల్ అండ్ టీ కంపెనీలు వ్యవహరిస్తున్నాయి. మాస్టర్ ప్లాన్ తయారీ, అంచనాలు రూపొందాయి. ప్రాథమిక డిజైన్ రిపోర్టు తయారీ పురోగతిలో ఉంది.

2. ఇక చిత్తూరు సౌత్ ఇండస్ట్రియల్ క్లస్టర్ ను 11,613 ఎకరాలలో ఏర్పాటు చేస్తున్నారు. ఇంకా మిగిలివున్న 8,967 ఎకరాల అంతర్గత విస్తీర్ణంలో మౌలిక వసతుల కల్పన సాగుతోంది. డీపీఆర్, మాస్టర్ ప్లాన్ తయారీ కన్సల్టెంట్ గా ట్రాక్టబుల్ మరియు ఎల్ అండ్ టీ నిర్మాణ కంపెనీలు వ్యవహరిస్తున్నాయి. డీటైల్డ్ ప్రాజెక్టు రిపోర్ట్ (డీపీఆర్) ఇంకా రూపొందిస్తున్నారు.

3. కడప జిల్లాలోని కొప్పర్తి పారిశ్రామిక వాడను 6800 ఎకరాలలో అభివృద్ధి పరుస్తున్నారు. మాస్టర్ ప్లాన్, అంచనాలు రూపొందించారు. ఇంకా ప్రాథమిక డిజైన్ రిపోర్టు తయారీ దశలో ఉంది.

## Chennai – Bangalore Industrial Corridor (CBIC)

## Present status

కృష్ణపట్నం – వివిధ ట్రంక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ భాగాల నిర్మాణం కోసం రూ.2139.44 కోట్ల (భూమితో సహా) ప్రాజెక్ట్ అంచనా వ్యయంతో 2020 డిసెంబర్ 30న CBIC కింద కృష్ణపట్నం నోడ్‌ను అభివృద్ధి చేయడానికి ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ (CCEA) ఆమోదం తెలిపింది. 'డిజైన్ కన్స్ట్రక్షన్, టెస్టింగ్, కమీషనింగ్ అండ్ ఆపరేషన్ & మెయింటెనెన్స్ ఆఫ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పనుల కోసం కాంట్రాక్టర్ నియామకానికి సంబంధించి టెండర్ డాక్యుమెంట్‌లను జారీ చేసింది. **ప్రాజెక్ట్ యొక్క స్పెషల్ పర్పస్ వెహికల్, NICDIT కృష్ణపట్నం ఇండస్ట్రియల్ సిటీ డెవలప్‌మెంట్ లిమిటెడ్ ద్వారా EPC ప్రాతిపదికన ప్రారంభించబడింది. దాదాపు 98,000 మందికి ఉపాధి కల్పన అంచనా వేయబడింది.**

చెన్నై – బెంగుళూరు ఇండస్ట్రియల్ కారిడార్ లోని కృష్ణపట్నం లో 2,500 ఎకరాలను పారిశ్రామికంగా అభివృద్ధి చేయడం కోసం వివరణాత్మక మాస్టర్ ప్లానింగ్ మరియు ప్రిలిమినరీ ఇంజనీరింగ్ కార్యకలాపాలు పూర్తయ్యాయి. భారత ప్రభుత్వం (GoI) ఆమోదించిన ప్రాజెక్ట్ మరియు ప్రాజెక్ట్ యొక్క SPV విలీనం చేయబడింది. 2,091.80 ఎకరాల భూమిని ఎస్‌పివికి బదలాయించారు.

ప్రాజెక్ట్ యొక్క SPVకి భారత ప్రభుత్వ ఈక్విటీ మొత్తం రూ.522.10 కోట్లు విడుదల చేయబడింది. రోడ్లు, ఇతర సౌకర్యాలు, తాగునీటి సరఫరా, అగ్నిమాపకం వంటి మౌలిక సదుపాయాల కోసం రూ.1190 కోట్ల అంచనా వ్యయంతో ఇంజనీరింగ్, సేకరణ మరియు నిర్మాణ ఒప్పందం (EPC) టెండర్ నోటీసు జారీ అయ్యింది. ఫైర్ ఫైటింగ్, రీసైకిల్ వాటర్ నెట్‌వర్క్, తుఫాను నీటి పారుదల, మురుగునీటి పారుదల, మురుగునీటి శుద్ధి కర్మాగారం, నీటి శుద్ధి ప్రణాళిక, కామన్ ఎఫ్లూయెంట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ (CETP), పవర్ మొదలైనవి ఈ పనులలో ఉంటాయి. **ఈ పారిశ్రామిక జోన్ ప్రారంభ అభివృద్ధిలో మొత్తం**

**ఉపాధి అంచనా సుమారు 98,000. ఇందులో దాదాపు 58,000 మంది వ్యక్తులు ఈ సైట్‌లో ఉపాధి పొందే అవకాశం ఉందని ప్రతిపాదించబడింది.**

చెన్నై – బెంగుళూరు ఇండస్ట్రియల్ కారిడార్ (సీబీఐసీ) దక్షిణ బారతదేశంలోని మూడు రాష్ట్రాల మీదుగా సాగుతుంది. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్నాటక రాష్ట్రాలు ఈ పారిశ్రామిక కారిడార్ ద్వారా లబ్ధి పొందుతాయి. ఈ ప్రాంతాల నుంచి పారిశ్రామిక ఉత్పత్తులను త్వరితగతిన తరలించడం ద్వారా దక్షిణ భారతం మరియు తూర్పు ఆసియా దేశాల మధ్య వాణిజ్యాన్ని పెంచుతుందని భావిస్తున్నారు. చెన్నై – బెంగుళూరు ఇండస్ట్రియల్ కారిడార్ (సీబీఐసీ) రానున్న 20 సంవత్సరాలలో 22 మిలియన్ల మేరకు అదనపు ఉద్యోగాలను సృష్టించనుంది. ఈ కారిడార్ లో భారీ పరిశ్రమలతో చిన్న, మధ్యతరహా పరిశ్రమలను కూడా అభివృద్ధి చేయడం ద్వారా ఈ ప్రాంతం నుంచి ఎగుమతులను మరింతగా పెంచేలా అభివృద్ధి చేయనున్నారు.

కేంద్రప్రభుత్వం ఈ పారిశ్రామిక కారిడార్ లో భాగంగా కృష్ణపట్నం నోడ్ ప్రత్యేక ప్రాజెక్టును అభివృద్ధి చేయనుంది. ఈ బాధ్యతను నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ (ఎన్ఐసీడీసీ) కి అప్పగించారు. అలాగే ఇందుకోసం ఒక స్పెషల్ పర్పస్ వెహికల్ (ఎస్ పివి)గా ఎం/ఎస్ ఎన్ఐసిడీఐసి కృష్ణపట్నం ఇండస్ట్రియల్ సిటీ డెవలప్ మెంట్ లిమిటెడ్ పేరుతో ఏర్పాటు చేసింది. నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ అండ్ ఇంప్లిమెంట్ ట్రస్ట్ (ఎన్ఐసిడిఐటీ) మరియు ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ భాగస్వామ్యంతో ఈ ప్రాజెక్టును జాయింట్ వెంచర్ గా అభివృద్ధి చేయాలని నిర్ణయించింది.

కృష్ణపట్నం ఇండస్ట్రియల్ క్లస్టర్ లో మొత్తం 11,340 ఎకరాలు అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. ఇందులో ప్రస్తుతం 2500 ఎకరాలలో పనులు సాగుతున్నాయి. ఈ 2500 ఎకరాలలో అంతర్గత వసతుల కల్పనకు 2149 కోట్ల రూపాయలు వ్యయం చేస్తున్నారు. ఎన్ఐసిడీసీ ఇప్పటికే మ్యాచింగ్ గ్రాంట్

గా 522 కోట్ల రూపాయలు విడుదల చేసింది. జాకబ్ కంపెనీ డీటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు, మాస్టర్ ప్లాన్ తయారీ కన్సల్టెంట్ గా పనిచేస్తోంది. ప్రస్తుతానికి ఈ క్లస్టర్ లో పనులకు రెండోదఫా టెండర్లు పిలిచారు.

## Hyderabad – Bangalore Industrial Corridor (HBIC)

ఓర్వకల్లు – నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ అండ్ ఇంప్లిమెంటేషన్ ట్రస్ట్ (ఎన్ఐసిడిఐటి) 2020 ఆగస్టు 19వ తేదీన జరిగిన సమావేశంలో ఓర్వకల్ పారిశ్రామిక ప్రాజెక్టును హైదరాబాద్ – బెంగుళూరు పారిశ్రామిక కారిడార్ పరిధిలో ప్రాధాన్యత కలిగిన ప్రాంతంగా ప్రాజెక్ట్ అభివృద్ధి కార్యకలాపాలను ప్రారంభించేందుకు ఆమోదం తెలిపింది. ఇందుకోసం ముందస్తుగా ప్రాజెక్టు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఓర్వకల్లు పారిశ్రామిక ప్రాంత అభివృద్ధి కోసం 9,800 ఎకరాల భూమిని గుర్తించింది. వివరణాత్మక మాస్టర్ ప్లానింగ్ & ప్రిలిమినరీ ఇంజనీరింగ్‌తో సహా ప్రాజెక్ట్ అభివృద్ధి కార్యకలాపాల కోసం కన్సల్టెంట్‌ని నియమించింది.

హైదరాబాద్–బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్ (HBIC) 575 కి.మీల దూరాన్ని హైదరాబాద్ మరియు బెంగుళూరు మెగా సిటీల ద్వారా విస్తరించి ఉంటుంది. నేషనల్ హైవే డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ యొక్క ఉత్తర–దక్షిణ కారిడార్‌లో భాగంగా ఉన్న NH 44, హైదరాబాద్ మరియు బెంగళూరు రెండు నోడ్‌ల మధ్య వెన్నెముకలా కనెక్టివిటీని అందిస్తుంది.

హైదరాబాద్ మరియు బెంగళూరు మధ్య ప్రతిపాదిత కారిడార్ కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ అంతటా ప్రభావం చూపుతుంది. **HBIC ఆంధ్రప్రదేశ్‌లోని రాయలసీమ ప్రాంతంలోని వెనుకబడిన అనంతపురం, కర్నూలు మరియు కడప జిల్లాల గుండా వెళుతుంది. హైదరాబాద్ మరియు బెంగళూరు మధ్య 575 కి.మీ NH44 మొత్తం పొడవులో 252 కి.మీ ఆంధ్రప్రదేశ్ అంతటా విస్తరించి ఉంది.** బలమైన కనెక్టివిటీ, భారీ భూ లభ్యత మరియు సమృద్ధిగా ఉన్న ఖనిజ సంపద కారణంగా ప్రతిపాదిత కారిడార్‌లో పెట్టుబడులు

పెట్టడానికి ఆంధ్రప్రదేశ్‌కు అధిక సంభావ్యత, సామర్థ్యం ఉంది. HBICలో అనంతపురం జిల్లా ఓర్వకల్ నోడ్ గుర్తించబడింది.

- ఓర్వకల్ ఇండస్ట్రియల్ నోడ్ లో గుర్తించిన మొత్తం ప్రాంతం: 9,305 Acs.
- NICDC కింద అభివృద్ధి చేయడానికి ప్రతిపాదించబడిన విస్తీర్ణం: 4,900 Acs
- ప్రారంభంలో అభివృద్ధి చేస్తున్న ప్రాంతం: 2,621 Acs.
- ఈజీఐఎస్ (EGIS) కంపెనీ డీటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (DPR) మరియు మాస్టర్ ప్లాన్ కన్సల్టెంట్ గా వ్యవహరిస్తోంది. ప్రస్తుతం మాస్టర్ ప్లాన్ తయారవుతోంది.

## ప్రత్యేక హోదా.. ప్రత్యేక సాయం

రాష్ట్ర విభజన చట్టం ప్రకారం నవ్యాంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇవ్వలేదని పదే పదే కేంద్రంపై పలువురు రాజకీయ వేత్తలు విమర్శలు గుప్పిస్తున్నారు. దీనిపై కేంద్రాన్ని విమర్శిస్తూ ప్రజలలో ఒక రకమైన అయోమయాన్ని సృష్టించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. **వాస్తవంగా రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఎందుకు రాలేదు? దీనికి గల కారణాలను పరిశీలించినపుడు, రాష్ట్ర విభజన సమయంలోనే అప్పటి యూపీఏ ప్రభుత్వం దీనిని చట్టబద్ధం చేయకపోవడం వల్లనే అమలుకు నోచుకోలేదు.**

14వ ఆర్థిక సంఘం తమ నివేదికను 2014 జూన్ నాటికల్లా పూర్తి చేసింది. అంటే... అంతకుముందే ఆ నివేదిక బ్రీఫింగ్స్ ను అప్పటి ప్రధానికి కూడా తప్పనిసరిగా అందజేసి ఉంటుంది. కొత్తగా ఏ రాష్ట్రానికి కూడా ప్రత్యేక హోదాను ఇవ్వడం లేదని 14వ ఆర్థిక సంఘం స్పష్టం చేసిన నేపథ్యంలో ఆ వివరాలు ముందే తెలిసి కూడా నాటి ప్రధాని ప్రత్యేక హోదా అంశాన్ని చట్టంలో పొందుపర్చలేదు. అంటే.. ప్రత్యేక హోదా ఇవ్వడం కుదరదని నాటి కాంగ్రెస్ ప్రభుత్వానికి ముందే తెలిసి కూడా ప్రజలను మోసగించారనడంలో ఎలాంటి సందేహం లేదు.

ఆంధ్రప్రదేశ్ విభజన నాటికే 14వ ఆర్థిక సంఘం నివేదిక నాటి కేంద్ర ప్రభుత్వం వద్ద అందుబాటులో ఉండీ కూడా కేవలం నాటి భారతీయ జనతా పార్టీ పెద్దల ఒత్తిళ్ల మేరకు ప్రత్యేక హోదాపై తూతూమంత్రంగా హామీ ఇచ్చి చేతులుదులుపుకుని ప్రజలను మోసం చేశారన్నది సుస్పష్టం. 14వ ఆర్థిక కమిషన్ తన నివేదికలో పేర్కొన్న ఈ కింది పేరాను పరిశీలిస్తే... 2014 జూన్ ముందు నాటికే ఈ నివేదిక పూర్తయ్యిందన్న విషయం స్పష్టంగా తెలుస్తోంది. ఈ పరిస్థితులలో ఆర్థికాంశాల విషయంలో ఆంధ్రప్రదేశ్‌కు అన్యాయం జరగకూడదనే ఉద్దేశంతో 14వ ఆర్థిక సంఘం కాలాన్ని మరో మూడు నెలలు పొడిగిస్తూ భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలకు సంబంధించిన ఆర్థిక కమిషన్ ను కొత్తగా ఏర్పాటైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెవెన్యూ లోటును పూడ్చడానికి మాత్రమే మరో మూడు నెలల పాటు భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం పొడిగించింది. కేవలం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, రెవెన్యూ లోటును భర్తీ చేయాలన్న ఉద్దేశంతో మాత్రమే బీజేపీ ప్రభుత్వం 14వ ఆర్థిక సంఘం కాలపరిమితిని 31 అక్టోబర్ 2014 నుంచి 31 డిసెంబరు 2014 దాకా పొడిగించింది.

The Commission was originally asked to make its report, covering a period of five years commencing on 1 April 2015, available by 31 October 2014. The Commission had completed all its State visits and consultations with all stakeholders, including most of Departments/ Ministries of the Government of India by June 2014 and the process of finalisation of its recommendations had reached an advanced stage. The bifurcation of Andhra Pradesh and the additional ToR required the Commission to examine again various comparable estimates for financial projections. Subsequently, in view of the additional ToR notified, the President through his order, published under S.O. No. 2806(E) dated 31 October 2014, extended the tenure of the Commission to 31 December 2014 (Annex 1.3)

అలాగే 14 ఆర్థిక సంఘం కూడా ప్రత్యేక హోదా ఉన్న రాష్ట్రాలకు, అది లేని రాష్ట్రాలకు మధ్యన నిధుల పంపకంలో ఏవిధమైన తేడాలు ఉండవని స్పష్టం చేసింది. దీంతో ప్రత్యేక హోదా అంశానికి ప్రాధాన్యం కూడా తగ్గింది.

"We did not make a distinction between Special and general category states in determining our norms and recommendations we believe that while there are certain common factors that Impact caste disability and fiscal capacity of states, there exists circumstances that are unique to individual states our endeavour has been to take comprehensive view of this commonalities and special characteristics of individual states while making your assessment and recommendations."

పద్నాలుగవ ఆర్థిక సంఘం తన నివేదిక 2.29 అధికరణంలో ఇలా చెప్పింది. "మేము మా నిబంధనలు మరియు సిఫార్సులను నిర్ణయించడంలో ప్రత్యేక మరియు సాధారణ కేటగిరీ రాష్ట్రాల మధ్య వ్యత్యాసం చూపలేదు, కులాల అంతరం మరియు రాష్ట్రాల ఆర్థిక సామర్థ్యాన్ని ప్రభావితం చేసే కొన్ని సాధారణ కారకాలు ఉన్నప్పటికీ, మా ప్రయత్నంలో కొన్ని రాష్ట్రాలకు ప్రత్యేకమైన పరిస్థితులు ఉన్నాయని మేము విశ్వసిస్తున్నాము. మీ అంచనా మరియు సిఫార్సులను చేస్తున్నప్పుడు ఆయా రాష్ట్రాల యొక్క ఈ సాధారణతలు మరియు ప్రత్యేక లక్షణాల యొక్క సమగ్ర వీక్షణను తీసుకోవాలి."

**14వ ఆర్థిక సంఘంలో సభ్యుడు ప్రొఫెసర్ అభిజిత్ సోన్ ఇలా వ్యాఖ్యానించారు.**

"The 14th FC has made at least five major shifts from the past. The first significant change is very sizeable increase in quantum of tax devolution. Second, to take in to account plan revenue expenditures While assessing revenue deficit grants. Third, to discontinue distinction between special category and other states Fourth, to dessist from awarding sector specific grants or to subject grants to conditionally. And Fifth, to suggest individual mechanisms for better monitoring of fiscal rules and to achieve cooperative fedaralism"

"14వ FC గతం నుండి కనీసం ఐదు ప్రధాన మార్పులు చేసింది. మొదటగా పన్నుల పంపిణీ పరిమాణంలో గణనీయమైన పెరుగుదల. రెండవది, రెవెన్యూ లోటు గ్రాంట్‌లను అంచనా వేసేటప్పుడు ప్రణాళికాబద్ధమైన ఆదాయ వ్యయాలను పరిగణనలోకి తీసుకోవడం. మూడవది, ప్రత్యేక కేటగిరీ మరియు ఇతర రాష్ట్రాల మధ్య వ్యత్యాసాన్ని నిలిపివేయడం. నాల్గవది, సెక్టార్ నిర్దిష్ట గ్రాంట్‌లను ప్రదానం చేయడం లేదా షరతులతో కూడిన గ్రాంట్‌లను ఇవ్వడం నుండి విరమించుకోవడం. మరియు ఐదవది, ఆర్థిక నియమాలను మెరుగ్గా పర్యవేక్షించడానికి మరియు సహకార సమాఖ్య విధానాన్ని సాధించడానికి వ్యక్తిగత యంత్రాంగాలను సూచించడం."

ప్రత్యేక హోదా ఉన్న రాష్ట్రాలకు హోదా లేని రాష్ట్రాలకు మధ్య ఏ విధమైన తేడాను పాటించమని స్పష్టం చేసింది 14 వ ఆర్థిక సంఘం. ఇది స్పష్టమయిన తర్వాత ఈ విషయాలను దృష్టిలో ఉంచుకుని సుదీర్ఘ చర్చల తర్వాత సాధ్యాసాధ్యాలను పరిశీలించిన అనంతరం బీజేపీ పెద్దలు చొరవ తీసుకుని, రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి కేంద్ర ఆర్థిక శాఖతో సుమారుగా ఆరు నెలలు ముమ్మరంగా చర్చలు జరిపిన తర్వాత.. **హోదా ఇచ్చే అవకాశం లేదు కాబట్టి ప్రత్యేక ఆర్థిక సహాయం, ప్రత్యేక మద్దతు ఎలా ఇవ్వాలన్న విషయంపై చర్చించారు. దానిని ప్రత్యేక సహాయం అన్నారు. కొందరు ప్రత్యేక ప్యాకేజి అన్నారు,. దాని పర్యవసానమే ఈ ప్రత్యేక సహాయం. అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూడా ప్రత్యేక ప్యాకేజిని స్వాగతిస్తూ ప్రకటన కూడా చేశారు.**

ప్రత్యేక హోదా ఉన్న రాష్ట్రాలకు లేని రాష్ట్రాలకు మధ్య తేడాను ఏమీ చూపడం లేదని, అలాగే ప్రత్యేక హోదా అనేది ఏ రాష్ట్రానికి కొత్తగా ఇవ్వడం లేదని 14వ ఆర్థిక సంఘం స్పష్టం చేసింది. గతంలో ప్రత్యేక హోదా కింద గుర్తించిన వాటికి కూడా ప్రత్యేక ఆర్థికసాయం మాత్రమే చేస్తున్నట్టుగా ప్రకటించింది. అందువల్ల ప్రత్యేక హోదాకు బదులుగా ప్రత్యేక ప్యాకేజీ తీసుకోవాల్సిందిగా యూపీఏ తర్వాత వచ్చిన కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం రాష్ట్రాన్ని కోరింది.

విభజన అనంతరం ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదాకు బదులుగానే ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీ ఇచ్చామని కేంద్రం ప్రకటించింది. ప్రత్యేక హోదా కలిగిన రాష్ట్రాలలో కేంద్ర ప్రభుత్వ పథకాలలో 90 శాతం కేంద్రం వాటా, 10 శాతం రాష్ట్ర వాటా ఉంటుంది. ఆ మేరకు పొందే ఆర్థిక ప్రయోజనాలను ప్రత్యేక ఆర్థిక సహాయం కింద ప్రకటించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కోరిన వెంటనే రాష్ట్రానికి ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీని కేంద్రం ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ చట్టంలో నిర్దేశించిన హామీలను నెరవేర్చే బాధ్యత ఉన్నందున, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి సాయపడాలని ఆర్థిక సంఘాలు, నీతి ఆయోగ్ ఉపాధ్యక్షుడు సిఫార్సు చేసినందున ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి అవసరమైన సహాయం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్రం ప్రకటించింది. దీనికి అనుగుణంగానే రాష్ట్రానికి ప్రకటించిన ప్రత్యేక ఆర్థిక ప్యాకేజి కింద 2015–16 నుంచి 2019–20 వరకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ఆర్థిక సహాయాన్ని అందిస్తూ వచ్చింది. 2015–16 నుంచి 2019–20 వరకు రాష్ట్ర ప్రభుత్వం ఎక్స్‌టర్నల్లీ ఎయిడెడ్ ప్రాజెక్ట్‌ల కింద చేపట్టిన వాటికి రుణం సమకూర్చడంతోపాటు ఆ రుణంపై వడ్డీని కూడా కేంద్ర ప్రభుత్వమే చెల్లిస్తోంది.

## ప్యాకేజీ ఫార్ములాలో ముఖ్యమైన అంశాలు

ప్రత్యేక హోదా ఉన్న రాష్ట్రాలకు కేంద్ర ప్రాయోజిత పథకాలకు 90 శాతం నిధులు ఇస్తుంది. 10 శాతం మొత్తం రాష్ట్రం భరించాలి. హోదా లేని వాటికి 60 శాతం నిధులు కేంద్రం ఇస్తుంది. మిగతా 40 శాతం రాష్ట్రం భరించాలి. ఇక్కడ తేడా 30 శాతం. ప్రత్యేక హోదా వలన కలిగే ఆర్థిక ప్రయోజనం కేంద్ర ప్రాయోజిత పథకాలలో 90 శాతం కేంద్రం భరించడం మాత్రమే. అందువల్ల 90 – 60 శాతం మధ్య తేడా 30 శాతాన్ని లెక్కకట్టి దానిని ప్రత్యేక ఆర్థిక సహాయం రూపంలో దాదాపు సంవత్సరానికి మూడు వేల కోట్ల రూపాయలకు పైగా రాష్ట్రానికి సహాయం చేయడానికి కేంద్రం అంగీకరించింది. ఆ సహాయాన్ని విదేశీ రుణ సంస్థల ద్వారా చేయాలని వచ్చిన ప్రతిపాదనకు కూడా ఒప్పుకోవడం జరిగింది. ఇది రాష్ట్రం, కేంద్రం కలిసి అంగీకరించిన ఫార్ములా. ఆ తర్వాత రుణాలను కేంద్రమే చెల్లిస్తుంది.

కేంద్రం 14వ ఆర్థిక సంఘం సిఫారుసుల దరిమిలా అంతకుముందు కేంద్ర పన్నులను రాష్ట్రాలకు బట్వాడా చేసే 32 శాతం నుంచి 42 శాతానికి కేంద్ర ప్రభుత్వం పెంచింది. దాంతో పాటు అయిదు శాతం స్థానిక సంస్థలకు, రెండు శాతం ప్రకృతి వైపరీత్యాలకు కూడా కేటాయించింది. ఆ తరువాత న్యాయ వ్యవస్థకు 0.50 శాతం కేటాయించింది. దాదాపు 50 శాతం నిధులను కేంద్రం రాష్ట్రాలకు బదిలీ చేసింది. ఇది చరిత్రాత్మకం.

ప్రపంచ బ్యాంకు, ఐఎంఎఫ్ లాంటి విదేశీ ఆర్థిక సంస్థల నుంచి ప్రాజెక్టులకు రుణం ఆమోదం పొందడానికి ఎక్కువ సమయం పట్టే పరిస్థితుల దృష్ట్యా, ప్రత్యేక ఆర్థిక సహాయాన్ని నాబార్డు, హడ్కో లాంటి స్వదేశీ ఆర్థిక సంస్థల నుంచి చేయాలని రాష్ట్రం జనవరి 2018లో కేంద్రాన్ని కోరింది. దానికి కూడా కేంద్రం అంగీకరించింది. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వానికి ఈ సహాయం వారి ఎఫ్ ఆర్ బిఎం పరిమితులకు ఇబ్బంది లేకుండా స్పెషల్ పర్పస్ వెహికల్ (ఎస్ పివి) ద్వారా చేస్తామని ప్రతిపాదించింది. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు ఎస్ పివిని ఏర్పాటు చేయలేదు.

**ఈ విషయమై కేంద్రం అనేకసార్లు అడిగినా రాష్ట్ర ప్రభుత్వం ఒక నిర్ణయానికి రాక ఆ పని ఆగిపోయింది. ఇప్పటికీ కేంద్రం దానికి సిద్ధంగా ఉంది. ఈ పరిస్థితిలో ఈ విషయాలను వదిలిపెట్టి ప్రత్యేక హోదా కావాలనే వివాదానికి ఆశ్చర్యకరంగా పలువురు నాయకులు తెరలేపారు.** అది వారి మారిన రాజకీయ పంథాలో భాగంగానే కనిపిస్తోంది. రాష్ట్ర విభజన సమయంలో ప్రత్యేక హోదా కావాలని డిమాండ్ చేయడంలో ముఖ్యోద్దేశం విభజన వలన రాష్ట్రానికి కలిగే ఆర్థిక లోటును పూడ్చడం. తదుపరి 14వ ఆర్థిక సంఘం సిఫారసులు రాష్ట్రానికి కలిగే ఆర్థిక లోటును నిర్ధారించి, కేంద్రం ఆ సహాయాన్ని అందించాలని సూచించడంతో ప్రత్యేక హోదా డిమాండ్ నెరవేరినట్టే అయ్యింది. ఈ ఆర్థిక సంఘం సిఫారసులు నిధుల కేటయింపులో ప్రత్యేక హోదా ఉన్న లేని రాష్ట్రాలకు మధ్య తేడాలను తొలగించాయి.

ఏ రాష్ట్రానికైనా ప్రత్యేక హోదా ఇవ్వాలంటే అయిదు నిబంధనలు ఉన్నాయి

1. పర్వత ప్రాంతాలు అయ్యుండాలి
2. అటవీ ప్రాంతం ఎక్కువగా ఉండాలి
3. గిరిజనులు ఎక్కువగా ఉండాలి .
4. సరిహద్దు రాష్ట్రాలు అయి ఉండాలి ( ఈశాన్య రాష్ట్రాలు.. జమ్ము కాశ్మీర్, హిమాచల్ ప్రదేశ్ మరియు ఉత్తరాఖండ్ రాష్ట్రాలు ఈ కోవలోకి వస్తాయి)
5. ఆర్థికంగా వెనుకబడి ఉండాలి

**పైన తెలిపిన ఐదు అంశాల కిందకు రాని ఏ ఒక్క రాష్ట్రానికి గతంలో ప్రత్యేక హోదా ఇవ్వడం జరగలేదన్న విషయాన్ని మనం గమనించాలి.**

ముఖ్యమంత్రుల కమిటీ సిఫార్సుల మేరకు ఈశాన్య రాష్ట్రాలకు, పర్వతశ్రేణి రాష్ట్రాలకు కేంద్ర ప్రాయోజిత పథకాలలో 90 శాతం కేంద్రం, 10 శాతం రాష్ట్రాలు భరిస్తాయి. ఇదే ప్రతిపాదనతో కేంద్రం ప్రత్యేక సాయం చేస్తోంది.

అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి మాటలలో (ఈనాడు, 27 జనవరి 2017)

**"హోదా వలన వచ్చేది కొంతే. హోదా సంజీవిని కాదు. ఇప్పటివరకు ఇచ్చినవాటికి ధన్యవాదాలు. మిగిలిన వాటి కోసం కేంద్రంపై ఒత్తిడి తెస్తాం. ప్రత్యేక హోదా, ఇండస్ట్రియల్ ఇన్సెంటివ్స్ వేరు వేరు. ఈ రెండింటిని కలిపి పోల్చడం సరికాదు.** రాయలసీమ, ఉత్తరాంధ్రకు ప్రత్యేక రాయితీలు ఇచ్చారు. చాలదు ఇంకా ఎక్కువ ఇవ్వాలని అడిగాం. ప్రత్యేక హోదా అంటే సంజీవిని అని, అది వస్తే అన్నీ వస్తాయంటున్నారు. ఆర్థిక మంత్రి ప్రత్యేక హోదా వస్తే ఎంత వస్తుందో అంతకంటే ఎక్కువ ఇస్తామంటున్నారు. **చట్టాన్ని యధావిధిగా అమలు చేయాలి. ఢిల్లీ పర్యటనలో ప్రధాని నాకు గంటన్నర సమయం కేటాయించారు. కేంద్ర ప్రభుత్వ అధికారులు ఉన్నారు. వారూ కొంత కసరత్తు చేశారు."**

ఇవన్నీఅప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి గారి మాటలే. ఇవన్నీ శాసనసభలో, బహిరంగ సభలలో, పత్రికా విలేకరుల సమావేశాలలో పలుమార్లు చెప్పినవే. ఇలా నాడు మాట్లాడిన తెలుగుదేశం నాయకులు నాలుగేళ్ల కాలంలో ఎన్ డిఏ ప్రభుత్వం ఏమీ ఇవ్వలేదని పేర్కొనడం ఎంతవరకు సమంజసం. **హోదా కన్నా ప్యాకేజి ప్రత్యేక సహాయం మిన్న అని సాక్షాత్తూ అప్పటి ముఖ్యమంత్రి ఎన్నోసార్లు బహిరంగంగా ప్రకటించారు. ప్రత్యేక సహాయాన్ని స్వాగతిస్తూ అసెంబ్లీ సాక్షిగా ధన్యవాద తీర్మానం చేశారు.** ఇప్పుడేమో నాలుగేళ్లలో ఒక్కటీ ఇవ్వలేదని పేర్కొనడం అసంబద్ధం.

చంద్రబాబు నాయుడు 2017 జనవరిలో అసెంబ్లీలో మాట్లాడిన మాటలు

- స్పెషల్ స్టేటస్ తో పాటు చాలా అడిగాం
- కానీ 14వ ఆర్థిక సంఘం స్పెషల్ స్టేటస్ ను తిరస్కరించింది.
- అది రాబోయే రోజులలో ఏ రాష్ట్రానికి కూడా ఇవ్వకుండా అవార్డ్ ఇచ్చింది.
- కేంద్ర ప్రభుత్వం ముందుకు వచ్చి దానికి సమాన స్థాయిలో ప్రత్యేక ప్యాకేజి ఇస్తామని చెప్పింది.
- ఒక విజ్ఞత ఉండే నాయకుడిగా.. అనుభవం ఉండే రాజకీయవేత్తగా ఒక ముఖ్యమంత్రిగా నేను నిర్ణయం తీసుకున్నాను.
- నా ప్రయోజనాల కోసం కాదు.., రాష్ట్ర ప్రయోజనాల కోసం
- కేంద్రం సహకారం మనకు అవసరం
- కేంద్రం సహకరించడానికి సిద్ధంగా ఉంది,
- అది మీరు (ప్రతిపక్షం) జీర్ణించుకోలేకపోతున్నారు.
- నేను అడిగాను. ఈరోజు స్పెషల్ స్టేటస్ లో ఇండస్ట్రియల్ ఇన్సెంటివ్స్ ఎక్కడ ఉన్నాయో చెప్పమన్నాను.
- అసత్యాలు మాట్లాడి యువతను రెచ్చగొట్టి, రాజకీయ లబ్ధి పొందాలని అనుకుంటున్నారు. కానీ తర్వాత అది బూమరాంగ్ అవుతుంది,.

**26 జనవరి 2017లో వెలగపూడిలోని సచివాలయంలో విలేకరులతో చంద్రబాబునాయుడు మాట్లాడుతూ చెప్పిన విషయాలు :**

**ప్రత్యేక హోదాకు పరిశ్రమల రాయితీలకు సంబంధం లేదు. అవి ఎప్పుడో తీసేశారు. పారిశ్రామిక రాయితీలు వెనుకబడిన జిల్లాలకు ఇచ్చారు. తెలంగాణలో 10 జిల్లాలకు వస్తే, మన రాష్ట్రంలో 7 జిల్లాలకు వచ్చాయి.**

**ప్రత్యేక హోదా వస్తే వంద శాతం ఆదాయపన్ను రాయితీ వస్తుందని అంటున్నారు. ఏ జీవోలో అలా వుందో చెప్పండి. ఎక్కడి నుంచి వస్తుంది. తప్పుడు ప్రచారం చేస్తే అమాయకులు మోసపోతారు,**

**ఆత్మగౌరవం అందరికన్నా నాకే ఎక్కువ ఉంది. నేను ఒక్కరికి కాదు... అందరికీ చెబుతున్నా. ముఖ్యంగా తల్లిదండ్రులకు విద్యార్థులకు విన్నవిస్తున్నా. ప్రత్యేక హోదాతో ఇంతకన్నా ఏం వస్తుందో ఆలోచించండి.**

ప్రత్యేక హోదా కన్నా ప్యాకేజీయే మేలు అని, ప్రత్యక హోదా సంజీవని కాదు అని, ఉద్యోగాల పేరుతో యువతను రెచ్చగొడుతున్నారంటూ తొలుత పేర్కొన్న తెలుగుదేశం అధినేత ఆ తర్వాత మాట మార్చడం సబబా?

తాను సాధించిన ప్రగతిని చెప్పుకుంటూ... దేశ ప్రగతి సింగిల్ డిజిట్ లో ఉంటే రాష్ట్రం ప్రగతి డబుల్ డిజిట్ కు వెళ్లిపోయిందని, ప్రతిరంగంలో ఆంధ్రప్రదేశ్ ముందంజలో ఉందని, తాము ఆర్థికంగా వేగంగా ముందుకు వెళ్తున్నామని నీతి ఆయోగ్ వైస్ చైర్మన్ సహా అందరి ముందు సభలో చంద్రబాబునాయుడు ప్రకటించడంతో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆర్థికంగా నాన్ – వయబుల్ అని చెప్పే అవకాశం లేకుండా పోయింది. ఇప్పుడు మేం ఆర్థికంగా వెనుకబడివున్నాం.. అందుకని ఈశాన్య సరిహద్దు పర్వత శ్రేణి రాష్ట్రాల ప్రాతిపదికన ప్రత్యేక హోదా ఎందుకివ్వరని ప్రశ్నిస్తున్నవాదనలో సహేతుకత ఎంత ఉండిందో ప్రజలే అర్థం చేసుకుంటారు.

అంతకుముందు ప్రత్యేక హోదా ఇచ్చిన రాష్ట్రాలు అస్సాం, నాగాలాండ్, అరుణాచల్ ప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్, మణిపూర్, మేఘాలయ, మిజోరాం,

సిక్కిం, త్రిపుర, ఉత్తరాఖండ్ ఆర్థిక సంఘం నిర్ధారించిన కేటగిరిలో ఉన్నాయి. అయితే ఈ రాష్ట్రాలన్నీ ఎంతమేరకు అభివృద్ధి చెందాయో గమనించాల్సి ఉంది.

## నీతి ఆయోగ్ సిఫార్సుతోనే వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక అభివృద్ధి నిధులు

మధ్యప్రదేశ్ లోని బుందేల్ ఖండ్, ఒడిశాలోని కొరాపుట్ – బొలాంగీర్ – కలహండి (కేబీకే) జిల్లాల మాదిరిగా ఉత్తరాంధ్ర, రాయలసీమ లోని ఏడు జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజి ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం –2014లో ఎక్కడా పేర్కొని లేదు. అయితే, నీతి ఆయోగ్ సిఫార్సులకు అనుగుణంగా కొత్తగా విభజితమైన ఆంధ్రప్రదేశ్ లోని ఈ ఏడు జిల్లాలకు పునర్విభజన చట్టం సెక్షన్స్ 46(2), (3) మరియు 94(2) ప్రకారం ప్రత్యేక అభివృద్ధి నిధులు కింద ఆర్థిక సహాయం చేయాలని కేంద్రం నిర్ణయించింది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం 1750 కోట్ల రూపాయలు విడుదల చేసింది. ఒక్కో జిల్లాకు ఏడాదికి 50 కోట్ల రూపాయల చొప్పున ఏడు జిల్లాలకు కలిపి సంవత్సరానికి 350 కోట్ల రూపాయల చొప్పున రాయలసీమలోని నాలుగు జిల్లాలు, ఉత్తరాంధ్రలోని మూడు జిల్లాలకు నిధులు విడుదల చేసింది.

వాస్తవంగా నీతి ఆయోగ్ డిప్యూటీ చైర్మన్ డిసెంబర్ 2015న కేంద్రానికి సమర్పించిన నివేదికలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వెనుకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమ జిల్లాలకు అయిదేళ్ల కాలానికిగాను ఒక్కో జిల్లాకు 300 కోట్ల రూపాయల ప్రత్యేక అభివృద్ధి నిధులు కోరినట్టు పేర్కొంది. ఆ తర్వాత దీన్ని పరిశీలించిన కమిటీ, బుందేల్ ఖండ్ లోని 13 జిల్లాలకు 296 కోట్ల చొప్పున, ఒడిశాలోని కొరాపుట్ – బొలాంగీర్ – కలహండి (కేబీకే) స్పెషల్ ప్యాకేజి కింద ఎనిమిది జిల్లాలకు, ఒక్కో జిల్లాకు ఇస్తున్న 325 కోట్ల అభివృద్ధి నిధులు మాదిరిగానే, విభజిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఉత్తరాంధ్ర, రాయలసీమలోగల ఏడు జిల్లాలకు ప్రత్యేక అభివృద్ధి నిధుల కింద జిల్లాకు 300 కోట్ల చొప్పున 2100 కోట్ల రూపాయలు ఇవ్వాలని కమిటీ కేంద్రానికి సిఫార్సు చేసింది. **ఆ మేరకు కేంద్ర ప్రభుత్వం ఇప్పటిదాకా ఏడాదికి 350 కోట్ల రూపాయల చొప్పున, అయిదు విడతలుగా 1750 కోట్ల**

**రూపాయలు విడుదల చేసింది. 2017-18 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఒక ఏడాది నిధులు విడుదల కావాల్సి ఉంది. ఇది కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో ఉంది.** రాష్ట్ర ప్రభుత్వం ఈ నిధులు వినియోగానికి సంబంధించి ధ్రువీకరణ పత్రాలను కేంద్రానికి సమర్పించాల్సి ఉంటుంది.

## పారిశ్రామిక రాయితీలు

ప్రత్యేక హోదా వుంటే ఇబ్బడిముబ్బడిగా పారిశ్రామిక రాయితీలు వస్తాయని, ఆదాయపు పన్ను చెల్లింపుల్లో వెసులుబాటు ఉంటుందని కూడా పలువురు నాయకులు ప్రజలలో లేనిపోని అపోహలు కల్పిస్తున్నారు. వాస్తవంగా కేంద్రం నిబంధనల మేరకు ప్రత్యేక హోదాతో ఏవిధమైన పారిశ్రామిక రాయితీలు అమలు కావన్నది నిజం. ప్రత్యేక హోదా అమలవుతున్న ఈశాన్య రాష్ట్రాలు, పర్వతశ్రేణి ప్రాంత రాష్ట్రాలలో అక్కడి పరిస్థితులకు అనుగుణంగా ఇతర ఉత్తర్వుల ద్వారా పారిశ్రామిక రాయితీలను ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు కల్పిస్తున్నాయి. ఎక్కడికక్కడ ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల ద్వారా పెట్టుబడులను ఆకర్షించానికి వీలుగా తమంత తామే కొన్ని రాయితీలను ఇస్తున్నాయి తప్ప ప్రత్యేక హోదా ద్వారా ప్రత్యేకంగా సమకూరే పారిశ్రామిక రాయితీలు ఏమీ లేవన్నది ఇక్కడ సుస్పష్టం.

వాస్తవంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పారిశ్రామిక వేత్తలతో పలుమార్లు పెట్టుబడుల భాగస్వామ్య సదస్సులు జరిగాయి. ఈ సందర్భంగా **పలువురు పారిశ్రామికవేత్తలు రాష్ట్ర ప్రభుత్వంతో లక్షల కోట్ల రూపాయల మేరకు పెట్టుబడులపై అవగాహనా ఒప్పందాలు చేసుకున్నారు. అయితే, ఇక్కడ ఏ ఒక్కరు కూడా ప్రత్యేక హోదా విషయం ప్రస్తావించలేదు. హోదా వుంటేనే రాష్ట్రంలో పెట్టుబడులు పెడతామని చెప్పలేదన్న విషయం గమనించాలి.**

## ఆంధ్రప్రదేశ్ రాజధాని నిర్మాణానికి సాయం

ఆంధ్రప్రదేష్ ప్రజలతో పాలక ప్రభుత్వాలు ఆటాడుకున్నాయి. **గతంలో చంద్రబాబు నాయుడు అమరావతి రాజధానిని ప్రపంచస్థాయిలో నిర్మిస్తామని**

**చెబుతూ, సింగపూర్, లండన్‌లను నిరంతరం ప్రస్తావించేవారు. భారీ సెట్టింగులతో ఆయన చేసిన హడావిడి ప్రజలందరికీ తెలిసిందే. అమరావతిలో రాజధాని నిర్మాణానికి జరిగిన శంకుస్థాపన కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ కూడా పాల్గొన్నారు. ఆ తర్వాత అక్కడ రాజధాని నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం 2015లో వెయ్యి కోట్లు, ఆ తర్వాత 1500 కోట్ల రూపాయలు విడుదల చేసింది. తరువాత 2019లో అధికారంలోకి వచ్చిన వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం మరో గేమ్ మొదలుపెట్టింది. మూడు రాజధానుల పేరుతో ఆ ప్రభుత్వం తాత్సారం చేస్తున్న విషయం ప్రజలందరూ గమనిస్తున్నారు.** ఎవరికి వారు ప్రజల సెంటిమెంట్ తో ఆటలాడుకుంటున్న విషయం ఇక్కడ సుస్పష్టం.

## విజయవాడ, విశాఖలకు మెట్రో రైల్

విజయవాడ, విశాఖపట్నానికి మెట్రో రైలు ప్రాజెక్టును కూడా కేటాయించడం జరిగింది. కానీ అమలు చేసే ఏజెన్సీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేయడం వల్ల, మరియు మెట్రో సలహాదారు శ్రీ శ్రీధరన్ రాజీనామా చేయడంతో ఆలస్యం జరిగి, ఈ లోగా కొత్త పాలసీ వచ్చింది. కొత్త మెట్రో పాలసీకి అనుగుణంగా ప్రతిపాదనలు పంపించమని కేంద్రం చెప్పినా ఇప్పటి వరకు రాష్ట్రం పంపించలేదు.

## విశాఖపట్నానికి రైల్వే జోన్

విభజన చట్టంలో పేర్కొన్న మేరకు విశాఖపట్నంలో కేంద్ర ప్రభుత్వం సౌత్ కోస్టల్ రైల్వే జోన్ ఏర్పాటు చేసింది. డీటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టుపై వచ్చిన సూచనలు సలహాలను పరిశీలించేందుకు ఒక కమిటీని ఏర్పాటు చేశారు. విభజన చట్టం 13వ షెడ్యూలులోని మౌలిక వసతుల అంశంలో విశాఖపట్నం రైల్వే జోన్ అంశం నివేదించబడి వుంది. ఉద్యోగుల విభజన, ఇతర పనులన్నీ చకచకా జరుగుతున్నాయి.

## జిల్లాలవారీగా కేంద్రం చేపట్టిన అభివృద్ధి పనులు

2014 సార్వత్రిక ఎన్నికలలో మన ప్రియతమ నాయకుడు శ్రీ నరేంద్ర మోదీ సారథ్యంలో భారతీయ జనతా పార్టీకి చరిత్రాత్మక విజయాన్ని సొంతం చేసుకుంది. గౌరవనీయులైన భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి యావత్ భారతదేశం గణనీయమైన అభివృద్ధి దిశగా పరివర్తన చెందుతోంది.

అభివృద్ధి, సంక్షేమం, ఆర్థిక వ్యవస్థ, రక్షణ, పాలన సహా అన్ని రంగాలలో పురోగతి నమోదవుతోంది. **ఆర్టికల్ 370 రద్దు, రామమందిర నిర్మాణంతో సహా బీజేపీ యొక్క ప్రధాన సైద్ధాంతిక లక్ష్యాలు గత ఎనిమిదేళ్లలో సాధించబడ్డాయి. మహిళలు, రైతులు, బీసీలు, ఎస్సీలు, ఎస్టీల కోసం అనేక సంక్షేమ పథకాలను కేంద్ర ప్రభుత్వం ప్రారంభించింది. డాక్టర్ బాబాసాహెబ్ భీమ్‌రావ్ అంబేద్కర్ యొక్క పంచ తీర్థాల అభివృద్ధి మన ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనం.**

గత 8 సంవత్సరాలలో, మన గౌరవనీయులైన ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం, AP పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014లో పేర్కొన్న వాటికి అదనంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి మరిన్ని నిధులు, ప్రాజెక్టులను కేటాయించింది.

**రూ. 3 లక్షల కోట్ల విలువైన జాతీయ రహదారి ప్రాజెక్టులు, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (అర్బన్) కింద 20,40,541 ఇళ్లు, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (గ్రామీణ) కింద 2,56,270 ఇళ్లు, 14 కంటే ఎక్కువ జాతీయ సంస్థలు, అమృత్ పథకం కింద 32 పట్టణాలకు నిధుల కేటాయింపు జరిగింది. 4 నగరాలు స్మార్ట్ సిటీలుగా అభివృద్ధి చెందుతాయి. వైజాగ్, తిరుపతి మరియు విజయవాడ విమానాశ్రయాలను అంతర్జాతీయ విమానాశ్రయాలుగా అభివృద్ధి చేయడం, కొత్త రాజధాని అమరావతి అభివృద్ధికి రూ.7500 కోట్లకు పైగా మంజూరు, కొత్త రక్షణ సంస్థలు, 7 ఈఎస్ఐ ఆసుపత్రులు కొన్ని ఉదాహరణలు. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది.**

24x7 నిరంతర విద్యుత్ సరఫరా కోసం 2014లో కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసిన మొదటి రాష్ట్రాల సమూహంలో ఆంధ్రప్రదేశ్ కూడా ఉంది. జెన్‌కోకు సకాలంలో చెల్లింపులు చేయడంలో ప్రస్తుత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం విఫలమవడంతో ఏపీ రాష్ట్రం ఇప్పుడు కరెంటు కోతలను ఎదుర్కొంటోంది. అదేవిధంగా పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం తాజాగా 12,000 కోట్లకు పైగా నిధులు విడుదల చేసింది. పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉన్నప్పటికీ గత టీడీపీ, ప్రస్తుత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాల స్వార్థ ప్రయోజనాల కారణంగా ఈ ప్రాజెక్టు ఇంకా పూర్తి కాలేదు.

ఉత్తరాంధ్ర, గోదావరి జిల్లాలు, కోస్తా, రాయలసీమ రీజియన్లలో జిల్లాల వారీగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల వివరాలను తీసుకుంటే...

## ఉత్తరాంధ్ర రీజియన్

శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు (అరుకు), విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి అనే 6 జిల్లాలతో కూడిన ఉత్తరాంధ్ర మండలం ఆంధ్రప్రదేశ్‌లో అత్యంత వెనుకబడిన ప్రాంతం. గత కాంగ్రెస్, తెదేపా, ప్రస్తుత YSRCP ప్రభుత్వాలు ఈ ప్రాంతాన్ని విస్మరించడమే ఇందుకు కారణం. గౌరవనీయులైన ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి మార్గదర్శకత్వంలో కేంద్ర ప్రభుత్వం గత 8 సంవత్సరాలలో ఈ ప్రాంత అభివృద్ధిలో అపూర్వమైన చర్యలు తీసుకుంది. కేంద్ర ప్రభుత్వ ఆస్పిరేషనల్ జిల్లాల కార్యక్రమం కింద, సామాజిక ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడం కోసం ఈ ప్రాంతంలోని విజయనగరం మరియు విశాఖపట్నం జిల్లాలు ఎంపిక చేయబడ్డాయి. ఇది ఈ ప్రాంత అభివృద్ధి పట్ల మా నిబద్ధతను తెలియజేస్తుంది.

## 1. శ్రీకాకుళం జిల్లా..

శ్రీకాకుళం పార్లమెంట్ జిల్లాలో భారత్ మాల ఫేజ్-1 కింద ఆనందపురం నుంచి రణస్థలం వరకు రూ.1467 కోట్లతో ఎన్‌హెచ్ 16 రహదారికి 6 లేనింగ్, రూ.1423 కోట్లతో రణస్థలం నుంచి నర్సన్నపేట వరకు ఎన్‌హెచ్-16 రహదారికి 6 లైన్లు, ఎన్‌హెచ్-16 రహదారి సామర్థ్యం పెంపుదల. నర్సన్నపేట నుండి ఇచ్ఛాపురం వరకు 562 కోట్ల రూపాయలతో NH-16 రద్దీని తగ్గించడానికి మరియు కనెక్టివిటీని మెరుగుపరచడానికి అభివృద్ధి పనులు చేపట్టారు.

శ్రీకాకుళంలో అమృత్ పథకంలో భాగంగా రూ.5.43 కోట్లతో 9292 తాగునీటి కుళాయి కనెక్షన్లు, 3 పార్కుల అభివృద్ధి పనులు చేపట్టారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న రోడ్ ఓవర్ బ్రిడ్జిలు, రోడ్ అండర్ బ్రిడ్జిలు రూ. 80 కోట్లకు పైగా అంచనా వ్యయంతో మంజూరు చేయబడ్డాయి మరియు వివిధ దశల్లో ఉన్నాయి. ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన (అర్బన్) PMAY-U కింద 1,08,176 గృహాలు మంజూరయ్యాయి. శ్రీకాకుళం జిల్లా నుండి 3,18,187 మంది రైతులు ఇప్పుడు PM కిసాన్ సమ్మాన్ యోజన లబ్ధిదారులుగా ఉన్నారు. 2015-2019 నుండి జిల్లాలో ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన కింద 100 కిలోమీటర్ల కంటే నిడివి గల గ్రామీణ రహదారుల అభివృద్ధికి నిధులు మంజూరయ్యాయి.

## 2. పార్వతీపురం మన్యం జిల్లా..

పార్వతీపురం మన్యం జిల్లాకు కేంద్ర గిరిజన విశ్వ విద్యాలయం మంజూరైంది. దీన్ని సాలూరు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఏర్పాటు చేశారు. భారత్ మాల ఫేజ్-1 కింద, కొత్త 6-లేన్ నేషనల్ ఎక్స్‌ప్రెస్ హైవే NH-130CD రూ.3000 కోట్లతో అభివృద్ధి పరుస్తున్నారు. అలాగే జిల్లాలోని ఆలూరు, జక్కువ, కొర్లాం ప్రాంతాల మీదుగా రాయ్‌పూర్ నుండి సబ్బవరం వరకు కలిపే రహదారి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. రూ.17కోట్లతో గరుగుబిల్లి, సిగడాం, చీపురుపల్లి సెక్షన్లకు రోడ్డు అండర్ బ్రిడ్జిలు మంజూరయ్యాయి.

## 3. అల్లూరి సీతారామరాజు (అరుకు) జిల్లా..

పర్యాటక ప్రాంతంగా ప్రాధాన్యం వున్న అరుకు ప్రాంత అభివృద్ధికి కేంద్రం చర్యలు తీసుకుంటోంది. పర్యాటకపరంగా ఆ ప్రాంతాన్ని అభివృద్ధి పర్చడంలో భాగంగా విశాఖపట్నం – అరుకు రైలుకు విస్తాడామ్ కోచ్ లను అనుసంధానం చేసింది. గిరిజన ప్రాంత స్వాతంత్ర్య సమరయోధుల సంస్మరణార్థం లంబసింగిలో ఒక గిరిజన మ్యూజియం మంజూరయ్యింది. కొత్తవలస – గోరఖ్ పూర్ రైల్వే లైనును 1414 కోట్ల రూపాయల వ్యయంతో అభివృద్ధి పరుస్తున్నారు. అలాగే కరకవలస – సిమిలిగూడ మధ్యలో రైల్వే లైన్ లో అండర్ బ్రిడ్జిలు, నిర్ణీత ఎత్తులోని సబ్ వేలను 2.5 కోట్ల వ్యయంతో నిర్మించారు. ముఖ్యంగా పాడేరులో కొత్త వైద్య కళాశాల మంజూరైంది. ఈ కళాశాల ఏర్పాటుకు అయ్యే వ్యయంతో కేంద్ర ప్రభుత్వమే 60 శాతం వ్యయం భరిస్తుంది.

## 4. విజయనగరం పార్లమెంట్ జిల్లా..

విజయనగరం పార్లమెంట్ జిల్లా పరిధిలోని వివిధ రైల్వే స్టేషన్లలో 12 కోట్ల రూపాయల వ్యయంతో ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు నిర్మాణం జరిగింది.అలాగే 94 కోట్ల రూపాయల వ్యయంతో నాలుగు రోడ్ ఓవర్ బ్రిడ్జిల నిర్మాణం, 51.4 కోట్ల వ్యయంతో 18 రోడ్ అండర్ బ్రిడ్జిల నిర్మాణం జరిగింది.

విజయనగరం – సంబల్ పూర్ మధ్య 379 కోట్ల రూపాయలతో చేపట్టిన 264 కిలోమీటర్ల రైల్వేలైన్ డబ్లింగ్ పనులు కొనసాగుతున్నాయి. అలాగే 3883 కోట్ల వ్యయంతో చేపట్టిన కొత్తవలస – కొరాపుట్ మధ్య 189 కిలోమీటర్ల రైల్వే లైన్ డబ్లింగ్ పనులు కూడా శరవేగంగా కొనసాగుతున్నాయి. కొత్తవలస – విజయనగరం మధ్య 34.7 కిలోమీటర్ల మేరకు 285 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన మూడో రైల్వే లైన్ పనులు పూర్తయ్యాయి. అలాగే 2325 కోట్ల రూపాయల వ్యయంతో విజయనగరం – టిట్లాఘడ్ మధ్య 264 కిలోమీటర్ల నిడివిలో మూడో రైల్వే లైన్ నిర్మాణ పనులు సాగుతున్నాయి.

ప్రధానమంత్రి ఆవాస్ యోజన (అర్బన్ ) కింద విజయనగరం జిల్లాకు 1,21,789 ఇళ్లు మంజూరయ్యాయి. ఈ జిల్లా నుంచి 2,59,316 మంది రైతు సోదరులు పీఎం కిసాన్ సమ్మాన్ యోజన (రైతు భరోసా) లబ్ధిని పొందుతున్నారు. 150 కిలోమీటర్లకు పైగా నిడివిగల గ్రామీణ రహదారులు ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన కింద అభివృద్ధికి నోచుకున్నాయి. అలాగే అటల్ మిషన్ ఫర్ రిజువెనేషన్ అండ్ అర్బన్ ట్రాన్స్‌ఫర్మేషన్ (AMRUT) పథకం కింద పట్టణ ప్రజానీకానికి 19,639 తాగునీటి కుళాయిలు ఏర్పాటు చేశారు.

## 5. అనకాపల్లి పార్లమెంట్ జిల్లా..

అనకాపల్లి పార్లమెంట్ జిల్లాను తీసుకుంటే, రాష్ట్ర ప్రభుత్వం భూమి కేటాయింపులు పూర్తి చేసిన తర్వాత కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం అండ్ ఎనర్జీ (IIPE) సబ్బవరంలో ఏర్పాటవుతుంది. భారత్ మాల ఫేజ్-1 కింద రూ.2527 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన అనకాపల్లి-పెందుర్తి-ఆనందపురం రహదారి సెక్షన్‌లోని 6 లేన్ల రహదారి పనులు పూర్తిస్థాయిలో పురోగతిలో ఉన్నాయి. నర్సీపట్నం, చోడవరం మీదుగా 230 కిమీ చింతపల్లి-గండిగూడెం రహదారి అభివృద్ధిలో ఉంది. అనకాపల్లి, నర్సీపట్నం, నర్సింగపల్లి, గుల్లిపాడులో రూ.6.5 కోట్ల అంచనాతో ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు, రూ.77.08 కోట్లతో రోడ్ ఓవర్ బ్రిడ్జిల (ఆర్ఓబి) నిర్మాణం ఎలమంచిలి నర్సింగపల్లి, బయ్యవరం-అనకాపల్లిలో కొనసాగుతున్నాయి. దువ్వాడ-విజయవాడ మధ్య రూ.4483 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన 335కి.మీ మూడో రైల్వే లైన్ పనులు పురోగతిలో ఉన్నాయి.

## 6. విశాఖపట్నం జిల్లా..

ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ జీ 2014లో బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి విశాఖపట్నానికి కేంద్ర ప్రభుత్వం రికార్డు స్థాయిలో కేటాయింపులు చేసింది. స్మార్ట్ సిటీస్ ప్రోగ్రామ్‌కు ఎంపికైన మొదటి నగరం విశాఖపట్నం. స్మార్ట్

సిటీ పథకం కింద నగరానికి రూ.2077.23 కోట్ల విలువైన 62 ప్రాజెక్టులు కేటాయించారు.

Pilgrimage Rejuvenation and Spiritual Augmentation Drive (PRASAD) అనే కేంద్ర ప్రభుత్వ పథకం కింద సింహాచలం దేవాలయాన్ని 53 కోట్ల రూపాయల వ్యయంతో అభివృద్ధి పర్చనున్నారు. వీటితో పాటు కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య పథకం (సీజీహెచ్ ఎస్) కింద వెల్ నెస్ సెంటర్ 400 పడకల ఈఎస్ఐ ఆస్పత్రి, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్ మెంట్ (ఐఐఎం), మెడ్ టెక్ పార్క్, సొసైటీ ఫర్ అప్లయిడ్ మైక్రో ఎలక్ట్రానిక్స్ అండ్ ఇంజినీరింగ్ రిసెర్చ్ (సమీర్), గంభీరం వద్ద ఎక్స్ పోర్ట్ ఇన్ స్పెక్షన్ కౌన్సిల్ టెస్టింగ్ ల్యాబ్ (ఈఐసీ), హిందూస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ (హెచ్ పీసీఎల్) రిఫైనరీ సామర్థ్యాన్ని ఏడాదికి 15 మిలియన్ టన్నులకు పెంపు చేయడం, విశాఖపట్నం – చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్‌లో భాగంగా ఈస్ట్ కోస్ట్ ఎకనామిక్ కారిడార్ ద్వారా పారిశ్రామిక అభివృద్ధికి శ్రీకారం చుడుతున్నారు. విశాఖపట్నం పోర్టు రోడ్డును నాలుగులైన్లుగా అభివృద్ధి పరుస్తున్నారు. అలాగే విశాఖపట్నం విమానాశ్రయంలోని అంతర్జాతీయ, దేశీయ సరకు రవాణా టెర్మినల్స్‌ను అభివృద్ధి పర్చనున్నారు. విశాఖపట్నం జిల్లా వడ్లపూడిలో ఓవర్ హాలింగ్ వర్క్ షాప్, డీజిల్, ఎలక్ట్రికల్ లోకోషెడ్లను ఏర్పాటు చేయనున్నారు.

అలాగే విశాఖపట్నం ఓడరేవు, నగరాన్ని మౌలిక వసతుల పరంగా అంతర్జాతీయ స్థాయిలో ఐఎఫ్ఆర్ ప్రమాణాలకు అనుగుణంగా అభివృద్ధి పర్చనున్నారు. విశాఖపట్నం నుంచి ప్రత్యేక రైళ్లు, కాంకర్ మల్టీ మోడల్ లాజిస్టిక్ పార్క్ (ఎంఎంఎల్ పి) వంటి అభివృద్ధి పనులకు కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించింది. **దశాబ్దాల నాటి ఉత్తరాంధ్ర వాసుల కల, ప్రత్యేక రైల్వే జోన్ ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నెరవేర్చారు. విశాఖపట్నం రైల్వే జోన్ ను ఈస్ట్ కోస్ట్ రైల్వే జోన్ పేరుతో ఏర్పాటు చేశారు. విశాఖపట్నం నగరంలోని పేద ప్రజలకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన (అర్బన్ ) కింద 58,000 ఇళ్ల నిర్మాణానికి 963 కోట్ల రూపాయలు మంజూరు చేశారు.**

## గోదావరి రీజియన్

గోదావరి రీజియన్ లో కాకినాడ, తూర్పుగోదావరి (రాజమండ్రి), కోనసీమ (అమలాపురం), పశ్చిమగోదావరి (నర్సాపురం), ఏలూరు, కృష్ణా (మచిలీపట్నం) అనే 6 జిల్లాలు ఉన్నాయి. కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం సహకారంతో ఈ ప్రాంతంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు అమలవుతున్నాయి.

## 7. కాకినాడ

కాకినాడ జిల్లాలో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్యాకేజింగ్ (IIP), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ (IIFT) వంటి ప్రముఖ సంస్థలను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చూసింది. కాకినాడలో హోప్ ఐలాండ్‌ను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తున్నారు. కాకినాడలో 450 కోట్ల రూపాయల వ్యయంతో కంటైనర్ కార్పొరేషన్ మల్టీ మోడల్ లాజిస్టిక్ పార్క్ స్థాపించబడింది. అలాగే కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసిన స్మార్ట్ సిటీస్ లో కాకినాడ నగరం ఉంది. ఈ పథకం కింద కాకినాడ నగర అభివృద్ధికి రూ.2006.8 కోట్లును కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసింది.

పోర్ట్ కనెక్టివిటీ మెరుగుదలలో భాగంగా ఎన్‌హెచ్ 16 కత్తిపూడి నుంచి కాకినాడ బైపాస్ వరకు, అలాగే సామర్లకోట నుంచి అచ్చంపేట జంక్షన్ వరకు నాలుగు లైన్ల రహదారులను అభివృద్ధి పరుస్తున్నారు. ఉప్పాడలో ఫిష్ ప్రాసెసింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నారు. అలాగే పాస్‌పోర్ట్ సేవా కేంద్రం ఏర్పాటయ్యింది. కాకినాడ నగరానికి అమృత్ పథకం కింద 24,415 వాటర్ కనెక్షన్లు మంజూరు చేసింది. అలాగే కాకినాడ – పిఠాపురాలను కలుపుతూ 221 కోట్ల అంచనా వ్యయంతో 22 కిలోమీటర్ల కొత్త రైల్వే మార్గాన్ని కేంద్ర రైల్వే శాఖ మంజూరు చేసింది.

## 8. తూర్పుగోదావరి (రాజమండ్రి)

కేంద్ర పౌర విమానయాన సంస్థ రాజమండ్రి విమానాశ్రయాన్ని నైట్ ల్యాండింగ్ సౌకర్యంతో అప్ గ్రేడ్ చేసింది. రాష్ట్రంలోనే పూల నర్సరీలకు అగ్రగామిగా నిలిచిన కడియంలో ఫ్లోరికల్చ్ రిసెర్చ్ సబ్ సెంటర్ ను ఏర్పాటు చేశారు. అలాగే రాజమండ్రి నగరాన్ని అమృత్ పథకం కింద తీసుకుని కొత్తగా 6871 కుళాయి కనెక్షన్లు కల్పించింది. నగరంలోని అన్ని పార్కులను అభివృద్ధి చేసింది. రాజమండ్రి – దువ్వాడ రైల్వే లైన్ ను మూడు లైన్లుగా సామర్థ్యం పెంచడానికి వీలుగా 4483 కోట్ల రూపాయలు మంజూరు చేసి పనులు ప్రారంభించింది. అలాగే 2155 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో భద్రాచలం – కొవ్వూరు మధ్య 151 కిలోమీటర్ల కొత్త రైల్వే లైన్ ను మంజూరు చేసింది. రాజమండ్రి పట్టణానికి ప్రధానమంత్రి ఆవాస్ యోజన – అర్బన్ కింద 1,86,095 ఇళ్లను మంజూరు చేసింది. అలాగే జిల్లాలో 4,38,040 మంది రైతులు పీఎం కిసాన్ సమ్మాన్ యోజన లబ్ధిని పొందుతున్నారు.

## 9. కోనసీమ (అమలాపురం)

కోనసీమ జిల్లాలోని అమలాపురం పార్లమెంట్ నియోజకవర్గంలోని అంతర్వేదిలో కేంద్ర ప్రభుత్వం 1800 కోట్ల అంచనా వ్యయంతో డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఏర్పాటు చేసింది. అలాగే ఒక మినిహార్బర్ ను మంజూరు చేసింది. అమలాపురం పట్టణంలో పాస్ పోర్టు సేవా కేంద్రం మంజూరు చేసింది. అమృత్ పథకం కింద అమలాపురం పట్టణాభివృద్ధిలో కేంద్ర ప్రభుత్వం భాగస్వామ్యమయ్యింది. అలాగే కోనసీమ ప్రాంతంలో దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న 57 నిడివి గల కొత్తపల్లి నరసాపురం రైల్వే లైన్ ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం 2193 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించడానికి ప్రతిపాదించి, మంజూరు చేసింది. అలాగే గౌతమి, వైనతేయ, వశిష్ట నదులపై వంతెనల నిర్మాణం పనులు చురుగ్గా సాగుతున్నాయి.

## 10. పశ్చిమ గోదావరి (నర్సాపురం)

పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపురం పార్లమెంట్ పరిధిలోని తాడేపల్లి గూడెంలో 300 కోట్ల రూపాయల వ్యయంతో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ ఐటీ)ని ఏర్పాటు చేసింది. 1429 కోట్ల రూపాయల వ్యయంతో నిడదవోలు – భీమవరం – నర్సాపురం మరియు గుడివాడ బీమవరం మధ్యలో చేపట్టిన రైల్వే లైన డబ్లింగ్ పనులు శరవేగంగా సాగుతున్నాయి. అలాగే ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద 2,00,987 ఇళ్లను నిరుపేదలకు మంజూరు చేసింది. 3,46,070 మంది రైతులు పీఎం కిసాన్ సమ్మాన్ యోజన కింద రైతు భరోసా సాయం పొందుతున్నారు.

## 11. ఏలూరు

ఏలూరు పార్లమెంట్ జిల్లా పరిధిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వం జాతీయ ప్రాజెక్టుగా గుర్తించి పూర్తి చేయడానికి కృత నిశ్చయంతో పనులు సాగిస్తోంది. దీనిపై ఇప్పటిదాకా సుమారు 12000 కోట్ల రూపాయలను కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది. అమృత్ పథకం కింద 2.39 కోట్ల వ్యయంతో ఏలూరు నగరంలో మూడు పార్కులను అభివృద్ధి చేయడంతో పాటు, కొత్తగా 6,110 మంచి నీటి కుళాయిలను మంజూరు చేసింది. భారత్ మాల ఫేజ్ – 1 కింద 2092 కోట్ల రూపాయల వ్యయంతో గుండుగొలను – దేవరాపల్లి – కొవ్వూరు పరిధిలోని ఎన్ హెచ్ 16ను నాలుగులైన్ల రోడ్డుగా అభివృద్ధి పరుస్తోంది. అలాగే గుండుగొలను – కాలపత్రు జాతీయ రహదారిని 600 కోట్ల రూపాయల వ్యయంతో ఆరు లైన్లుగా అభివృద్ధి పరుస్తోంది.

## 12. కృష్ణా జిల్లా (మచిలీపట్నం)

కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ పరిధిలోని డిఫెన్స్ రిసెర్చ్ డెవలప్ మెంట్ ఆర్గనైజేషన్ (డిఆర్ డివో) మచిలీపట్నం పార్లమెంట్ పరిధిలోని నాగాయలంక మండలం గొల్లలమోడలో 1000 కోట్ల రూపాయల వ్యయంతో మిసైల్ టెస్టింగ్ సెంటర్ ను ఏర్పాటు చేస్తోంది. నిమ్మకూరులో 250 కోట్ల రూపాయల

వ్యయంతో భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బీఈఎల్) నైట్ విజన్ డివైజెస్ మరియు థర్మల్ ఇమేజింగ్ కెమెరాలను తయారు చేసే యూనిట్ ను ఏర్పాటు చేస్తోంది. అలాగే గన్నవరంలో సెంట్రల్ రిసెర్చ్ యూనిట్ ఆఫ్ యోగా అండ్ నేచురోపతి ని ఏర్పాటు చేస్తున్నారు. దీర్ఘకాలంగా పెండింగ్ లో వున్న మచిలీపట్నం – విజయవాడ జాతీయ రహదారి ఎన్ హెచ్ 65 ను 1134.97 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నాలుగు లైన్ల రహదారిగా అభివృద్ధి చేయనున్నారు. అలాగే మచిలీపట్నంలో అమృత్ పథకం కింద 29,220 కొత్త తాగునీటి కుళాయిలను ఏర్పాటు చేశారు.

## కోస్తాంధ్ర రీజియన్

కోస్తాంధ్ర రీజియన్ లో మొత్తం ఏడు జిల్లాలు ఉన్నాయి. అవి ఎన్టీయార్ (విజయవాడ), గుంటూరు, పల్నాడు (నర్సారావుపేట), బాపట్ల, ప్రకాశం, శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు మరియు తిరుపతి. గత ఎనిమిదేళ్ల కాలంలో భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు ఈ ప్రాంత అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారు. జిల్లాల వారీగా చూస్తే...

## 13. ఎన్టీయార్ జిల్లా (విజయవాడ)

ఎన్టీయార్ జిల్లా (విజయవాడ) జిల్లాలో కేంద్ర ప్రభుత్వం గత ఎనిమిదేళ్లలో అనేక సంస్థలను ఏర్పాటు చేసింది. 300 కోట్ల రూపాయల వ్యయంతో విజయవాడలో నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డిజైన్ (ఎన్ ఐడీ)ని నెలకొల్పింది. అలాగే సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పెట్రో కెమికల్స్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (సీఐపీఈటీ), సెంటర్ ఫర్ స్కిల్ అండ్ టెక్నికల్ సపోర్ట్ (సీఎస్ టీఎస్), సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ బ్రాకిష్ వాటర్ ఆక్వాకల్చర్ (సీఐబీఏ) ప్రాంతీయ కార్యాలయం, చేపపిల్లల బ్యాంక్, రీజనల్ పాస్ పోర్ట్ కార్యాలయం, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డిజాస్టర్ మేనేజిమెంట్ సదరన్ క్యాంప్ విజయవాడలో ఏర్పాటు చేశారు.

విజయవాడ, అనంతపురం వైద్య కళాశాలలకు ప్రధానమంత్రి స్వాస్థ్య సురక్ష యోజన కింద 240 కోట్ల రూపాయలు మంజూరు చేశారు. దీర్ఘకాలంగా ఈ

ప్రాంతంలో పెండింగ్ లో వున్న ఎన్‌హెచ్ 9లో భవానీపురం వద్ద కనకదుర్గమ్మ వారధి నిర్మాణాన్ని 333.21 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మాణం పూర్తి చేశారు. అలాగే ఇబ్రహీం పట్నం – చంద్రగూడెం మధ్యన ఎన్‌హెచ్ 30ని 314.43 కోట్ల రూపాయల వ్యయంతో అప్ గ్రేడ్ చేయడంతో పాటు, జ్యోతిమహల్ జంక్షన్ వద్ద నుంచి రమేష్ హాస్పిటల్ జంక్షన్ వరకు ఫ్లై ఓవర్ వంతెన నిర్మాణాన్ని పూర్తి చేశారు.

భారత్ మాల ఫేజ్ –1 కింద నందిగామ – కంచికచర్ల బైపాస్ రోడ్డు, గొల్లపూడి – చిన్నకాకాని మధ్య 1200 కోట్ల రూపాయలతో చేపట్టిన ఆరులైన్ల రహదారి, చిన్నఅవుటుపల్లి నుంచి గొల్లపూడి మధ్యలో 998 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన ఆరులైన్ల బైపాస్ రోడ్డు, విజయవాడ అవుటర్ రింగ్ రోడ్డు, గుంటూరు – తెనాలి గ్రీన్ ఫీల్డ్ ఎలైన్ మెంట్ పనులు సాగుతున్నాయి. విజయవాడలో పింగలి వెంకయ్య పేరుతో దూరదర్శన్ కేంద్రం ఏర్పాటయ్యింది. విజయవాడ విమానాశ్రయంలో రన్ వే విస్తరణ, అంతర్జాతీయ విమానాల రాకపోకలకు అనువుగా కొత్త టెర్మినల్ నిర్మాణంతో పాటు సౌకర్యాల అప్ గ్రేడేషన్ పూర్తయ్యింది. జగ్గయ్యపేట నుంచి జన్ పహాడ్ వరకు 348.28 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన కొత్త రైల్వే ట్రాక్ నిర్మాణపనులు 50 శాతానికి పైగా పూర్తయ్యాయి. అలాగే విజయవాడలో అమృత్ పథకం కింద 4.51 కోట్ల రూపాయల వ్యయంతో ఆరు పార్కులు అభివృద్ధి చేయడంతో పాటు 5700 తాగునీటి కుళాయి కనెక్షన్లు ఏర్పాటు చేశారు. అలాగే ప్రధానమంత్రి ఆవాస్ యోజన – అర్బన్ కింద 2,40,402 ఇళ్లు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసింది.

## 14. గుంటూరు జిల్లా

గుంటూరు జిల్లా కోసం మంగళగిరిలో ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్), లాం గ్రామంలో ఆచార్య ఎన్జీ రంగా అగ్రికల్చర్ యూనివర్సిటీ (ANGRU), ఎడ్లపాడు గ్రామంలో స్పైసెస్ పార్క్ ఏర్పాటు చేశారు. అమరావతి సిటీ సెంటర్‌లో టూరిజం అభివృద్ధికి రూ.70 కోట్లు కేంద్రం విడుదల

చేసింది. రూ. 3887.4 కోట్ల అంచనా వ్యయంతో 405 కిలోమీటర్ల గుంటూరు–గుంతకల్ రైల్వే లైన్ డబ్లింగ్ పనులు పురోగతిలో ఉన్నాయి, గుంటూరు–తెనాలి రైల్వే లైన్ మధ్య 25 కిలోమీటర్ల డబ్లింగ్, రూ.197 కోట్లతో విద్యుద్దీకరణ పనులు పూర్తయ్యాయి.

స్మార్ట్ సిటీ పథకం కింద అమరావతి అభివృద్ధికి రూ.2046 కోట్లు మంజూరు చేశారు. గుంటూరు జిల్లాలో అమృత్ పథకంలో భాగంగా రూ.3.1 కోట్లతో 11,914 నీటి కనెక్షన్లు, 3 పార్కుల అభివృద్ధి పనులు చేపట్టారు. PMAY–U కింద 1,76,551 గృహాలు మంజూరు చేయబడ్డాయి మరియు గుంటూరు జిల్లాలో 4,22,582 మంది రైతులు ఇప్పుడు PM కిసాన్ సమ్మాన్ యోజన లబ్ధిదారులుగా ఉన్నారు. జిల్లాలో ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన కింద 2014 నుంచి 2019 వరకు 140KM కంటే ఎక్కువ గ్రామీణ రహదారులు మంజూరు చేయబడ్డాయి. గురజాల వైద్య కళాశాలకు కేంద్ర ప్రభుత్వం 60 శాతం నిధులు మంజూరు చేసింది.

## 15. పల్నాడు (నరసరావుపేట)

పల్నాడు(నర్సరావుపేట) జిల్లాకు సంబంధించి, భారత్ మాల ఫేజ్–1 కింద, NH–16 చిలకలూరిపేట బైపాస్ రోడ్డు 6 లేనింగ్‌లకు, NH–16ని కలుపుతూ గిద్దలూరు–కంభం–తోకపల్లి–వినుకొండ–నర్సరావుపేట రహదారిని రెండు లైన్ల విస్తరణ కోసం రూ.757 కోట్లు కేటాయించారు. చాలా ఏళ్లుగా పెండింగ్ లో వున్న 309 కిలోమీటర్ల నిడివిగల నడికుడి–శ్రీకాళహస్తి రైల్వే లైన్ కోసం రూ.2643 కోట్లు మంజూరుకాగా, పనులు పూర్తి పురోగతిలో ఉన్నాయి. మాచర్ల–నల్గొండ మధ్య రూ.458.26 కోట్ల అంచనా వ్యయంతో 92కిలోమీటర్ల కొత్త రైల్వే లైన్ మంజూరైంది. నరసరావుపేటలో అమృత్ పథకం కింద 2.02 కోట్ల రూపాయలతో 2511 నీటి కనెక్షన్లు, 12000 సీవర్ కనెక్షన్లు, 3 పార్కుల అభివృద్ధి పనులు సాగుతున్నాయి. అలాగే చిలకలూరిపేటకు 2.38 కోట్ల రూపాయలతో 3100 వాటర్ కనెక్షన్లు, 3 పార్కుల అభివృద్ధి పనులు చేపట్టారు.

## 16. బాపట్ల జిల్లా

బాపట్ల జిల్లాలో విజయవాడ – గూడూరు మధ్య 288 కిలోమీటర్ల మూడో రైల్వే లైన్ అభివృద్ధికి 3246 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టిన పనులు పూర్తిస్థాయిలో కొనసాగుతున్నాయి. అలాగే తెనాలి – రేపల్లె మధ్యలోని 34 కిలోమీటర్ల నిడివి గల రైల్వే లైన్ 25.98 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన విద్యుదీకరణ పనులు పూర్తయ్యాయి.

## 17. ప్రకాశం జిల్లా

ప్రకాశం జిల్లా పరిధిలో భారత్ మాల ఫేజ్ –1 కింద 1137 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో గిద్దలూరు – వినుకొండ మధ్యలో జాతీయ రహదారి ఎన్ హెచ్ 544డి అభివృద్ధి పనులు సాగుతున్నాయి. అలాగే ఎన్ హెచ్ 565 పరిధిలో గొట్లగట్టు నుంచి ఉప్పలపాడు మీదుగా ఒంగోలు వరకు జాతీయ రహదారి అభివృద్ధి పనులు సాగుతున్నాయి. ఒంగోలుకు నేషనల్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ మాన్యుఫేక్చరింగ్ జోన్ (ఎన్ఐఎంజడ్) మంజూరయ్యింది. గుండ్లకమ్మ ప్రాజెక్టు రిజర్వాయర్ అభివృద్ధి పనులకు కేంద్రం 261 కోట్ల రూపాయలు మంజూరు చేసింది. ప్రకాశం జిల్లాలో అమృత్ పథకం కింద 2.01 కోట్ల రూపాయల వ్యయంతో 4300 కొత్త కుళాయి కనెక్షన్లు మంజూరు చేయడంతో పాటు మూడు పార్కులను అభివృద్ధి చేయనున్నారు. అలాగే పీఎంఏవై – అర్బన్ కింద 1,07,547 ఇళ్లు మంజూరయ్యాయి. అలాగే 3,79,621 మంది రైతులు పీఎం కిసాన్ సమ్మాన్ యోజన కింద లబ్ధిపొందుతున్నారు. 2014–19 మధ్య కాలంలో ప్రధానమంత్రి గ్రామీణ్ సడక్ యోజన కింద 98 కిలోమీటర్ల మేరకు గ్రామీన రహదారులు అభివృద్ధికి నోచుకున్నాయి.

## 18. శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా

శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో కేంద్ర ప్రభుత్వం ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ ట్రావెల్ మేనేజిమెంట్ (ఐటిటిఎం) సంస్థను నెల్లూరు కేంద్రంగా ఏర్పాటు చేసింది. అలాగే కొండాపూర్ మండలంలోని

చింతలదీవిలో 250 కోట్ల రూపాయల వ్యయంతో నేషనల్ కామధేను యానిమల్ బ్రీడింగ్ సెంటర్ ను నెలకొల్పింది. నెల్లూరుకు సమీపంలోని తుపిలిపల్లం వద్ద 250 కోట్ల రూపాయల వ్యయంతో నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఓషన్ టెక్నాలజీ (ఇఎస్ఎస్ఒ–ఎన్ఐఒటి) సంస్థను నెలకొల్పింది. అలాగే కృష్ణపట్నంలో నేషనల్ లెదర్ కాంప్లెక్స్ ను ఏర్పాటు చేశారు. దీనికి అయ్యే మొత్తం వ్యయం 277 కోట్ల రూపాయలలో కేంద్ర ప్రభుత్వం 125 కోట్ల రూపాయలను సమకూర్చింది.

నెల్లూరు జిల్లా సర్వేపల్లిలో క్రిబ్కో బయో ఇథనాల్ ప్రాజెక్ట్ ను ఏర్పాటు చేసింది. నెల్లూరు జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం 24 కోట్ల రూపాయలు కేటాయించింది.

చెన్నై – బెంగుళూరు ఇండస్ట్రియల్ కారిడార్ లో భాగంగా కృష్ణపట్నం పారిశ్రామిక ప్రాంతం అభివృద్ధికి 2139 కోట్ల రూపాయలు కేటాయించింది. 360 కోట్ల రూపాయల వ్యయంతో నెల్లూరు – కృష్ణపట్నం పోర్టు రహదారిని నాలుగు లైన్లుగా అభివృద్ధి పరుస్తోంది. ముత్తుకూరు రోడ్డు జంక్షన్ వద్ద 42 కోట్ల వ్యయంతో నాలుగు లైన్ల ఉపరితల రవాణా వంతెనను నిర్మిస్తోంది. అలాగే ఉత్తర, దక్షిణ పారిశ్రామిక జోన్లను కలుపుతూ కండలేరు వాగుపై 462 కోట్ల రూపాయల వ్యయంతో గ్రీన్ ఫీల్డ్ రోడ్ ప్రాజెక్టను అభివృద్ధి పరుస్తున్నారు. అలాగే నాయుడు పేట – కృష్ణపట్నం పోర్టు మధ్య 704 కోట్ల రూపాయల వ్యయంతో నాలుగులైన్ల రహదారిని నిర్మిస్తున్నారు.

అమృత్ పథకం కింద నెల్లూరులో 2.67 కోట్ల రూపాయల వ్యయంతో మూడు పార్కులను అభివృద్ధి చేయడంతో పాటు 62000 తాగునీటి కుళాయిలను కల్పిస్తున్నారు. అలాగే కావలి పట్టణంలో 2.01 కోట్ల వ్యయంతో 2 పార్కులను అభివృద్ధి చేయడంతో పాటు 858 తాగునీటి కుళాయిలను ఏర్పాటు చేస్తున్నారు. పీఎంఏవై – అర్బన్ కింద జిల్లాకు 1,30,949 ఇళ్లు మంజూరు కాగా, 2,54,679 మంది రైతులు పీఎం కిసాన్ సమ్మాన్ యోజన కింద లబ్ధి పొందుతున్నారు. ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన కింద 2014 నుంచి 2019 దాకా జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలలో 88 కిలోమీటర్ల మేరకు రహదారులు రూపుదిద్దుకున్నాయి.

## 19. తిరుపతి

తిరుపతి జిల్లాకు మూడు ప్రముఖ కేంద్ర విద్యాసంస్థలను ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రభుత్వం మంజూరు చేసింది. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రిసెర్చ్ (ఐఐఎస్‌ఈఆర్), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐఐఐటీ) లను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అలాగే స్విమ్స్ పరిధిలో ఇండియన్ కలినరీ ఇన్‌స్టిట్యూట్ ను ఏర్పాటు చేసింది. ఇందుకోసం 57.87 కోట్ల రూపాయలు విడుదల చేసింది. భారత్ మాల ఫేజ్ –1 కింద 1863 కోట్ల వ్యయంతో రేణిగుంట – పొయ్య – నాయుడుపేటల మధ్య ఎన్ హెచ్–71 ఆరులైన్లుగా విస్తరణ పనులు పురోగతిలో ఉన్నాయి. తిరుపతి విమానాశ్రయాన్ని కేంద్ర పౌరవిమానయాన మంత్రిత్వ శాఖ అంతర్జాతీయ విమానాశ్రయంగా అప్‌గ్రేడ్ చేసి అందుకు అవసరమైన సౌకర్యాలను కల్పించింది. తిరుపతి నగరాన్ని స్మార్ట్ నగరాల జాబితాలో చేర్చి, మొత్తం 87 అభివృద్ధి ప్రాజెక్టులకు గాను 1695.70 కోట్ల రూపాయలను కేటాయించింది. తిరుపతి రైల్వే స్టేషన్ ను 77 కోట్ల రూపాయల వ్యయంతో ఆధునికీకరించింది.

అమృత్ పథకంలో భాగంగా తిరుపతి నగరంలో 21,572 తాగునీటి కుళాయిలు, 16,439 మురుగునీటి పారుదల కనెక్షన్లు కల్పించడంతో పాటు మూడు పార్కుల అభివృద్ధికి 2.71 కోట్ల రూపాయలు కేటాయించింది. అలాగే శ్రీకాళహస్తి పట్టణంలో 452 తాగునీటి కుళాయిలు కల్పించడంతో పాటు రెండు పార్కుల అభివృద్ధికి 1.87 కోట్ల రూపాయలు కేటాయించింది. పీఎంఏవై–అర్బన్ కింద 2,13,854 ఇళ్లు మంజూరయ్యాయి. పీఎం కిసాన్ సమ్మాన్ యోజన కింద 4,03,258 రైతులు లబ్ధి పొందుతున్నారు. 2014 నుంచి 2019 దాకా ప్రధానమంత్రి సడక్ యోజన కింద 120 కిలోమీటర్ల నిడివి గల గ్రామీణ రహదారులు మంజూరయ్యాయి.

## రాయలసీమ రీజియన్

కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీ సత్యసాయి (హిందూపూర్), వైఎస్ఆర్ (కడప), అన్నమయ్య (రాజంపేట), చిత్తూరు అనే 7 జిల్లాలతో కూడిన రాయలసీమ జోన్ ఆంధ్ర ప్రదేశ్‌లోని వెనుకబడిన ప్రాంతం. గత కాంగ్రెస్, తెదేపా, ప్రస్తుత YSRCP ప్రభుత్వాలు ఈ ప్రాంతాన్ని విస్మరించడమే దీనికి కారణం. గౌరవనీయులైన ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి మార్గదర్శకత్వంలో కేంద్ర ప్రభుత్వం గత 8 సంవత్సరాలలో ఈ ప్రాంత అభివృద్ధికి అనేక చర్యలు తీసుకుంది. కేంద్ర ప్రభుత్వ ఆస్పిరేషనల్ జిల్లాల కింద ఈ రీజియన్ పరిధిలోని కడప జిల్లా ఎంపికైంది. ఈ ప్రాంత ప్రజానీకం సామాజిక ఆర్థిక స్థితిగతులను మెరుగుపర్చడం ఈ పథక ముఖ్య ఉద్దేశం. వీటిని బట్టి ఈ ప్రాంత అభివృద్ధి పట్ల కేంద్ర ప్రభుత్వ నిబద్ధతను అర్థం చేసుకోవచ్చును.

### 20. కర్నూలు

కర్నూలు జిల్లాలో 125 కోట్ల రూపాయల వ్యయంతో కేంద్ర ప్రభుత్వం ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, డిజైన్ అండ్ మాన్యుఫేక్చరింగ్ సంస్థను ఏర్పాటు చేసింది. కర్నూలు – నదికొట్కూరు – ఆత్మకూరు – దోర్నాల జాతీయ రహదారి 340సి ను 1254 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తున్నారు.

భారత్ మాల ఫేజ్–1 కింద, రూ.91.55 కోట్లతో కర్నూలు టౌన్‌లోని ఐటీసీ జంక్షన్, డోన్ లోని కంబాలపాడు జంక్షన్, ఎన్‌హెచ్–44లో ధోన్ ఎగ్జిట్ వద్ద స్లిప్ రోడ్లతో పాటు ఆరు లైన్ల గ్రేడ్ సెపరేటెడ్ నిర్మాణాల నిర్మాణం రూ.91.55 కోట్లతో జరుగుతోంది. అమృత్ పథకంలో భాగంగా రూ.2.68 కోట్లతో కర్నూలులో 12,270 నీటి కనెక్షన్లు, 3 పార్కుల అభివృద్ధి పనులు చేపట్టారు. అలాగే ఆదోనిలో రూ.2 కోట్లతో 3,124 నీటి కనెక్షన్లు, 3 పార్కుల అభివృద్ధి పనులు చేపట్టారు.

రూ.6260 కోట్ల అంచనా వ్యయంతో 626 కిలోమీటర్ల అఖోలా–డోన్ రైల్వే లైను డబ్లింగ్ మంజూరైంది. 45 కిలోమీటర్ల డోన్ – పెండేకల్లు–ఎద్దులదొడ్డి లైన్ విద్యుదీకరణ పూర్తయింది. కర్నూలులో రూ.283 కోట్ల అంచనా వ్యయంతో

మిడ్‌లైఫ్ కోచ్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ పనులు కొనసాగుతున్నాయి. PMAY-U కింద 1,54,595 గృహాలు కర్నూలు జిల్లాకు మంజూరయ్యాయి. అలాగే 4,37,969 మంది రైతులు ఇప్పుడు కర్నూలు జిల్లా నుండి PM కిసాన్ సమ్మాన్ యోజన లబ్ధిదారులుగా ఉన్నారు. 2015-2015 నుండి జిల్లాలో ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన కింద 106 KM కంటే ఎక్కువ గ్రామ రహదారులు మంజూరయ్యాయి. సౌర విద్యుత్తు అభివృద్ధిలో భాగంగా వ్యక్తిగత గృహాల రూఫ్‌టాప్ సౌర విద్యుత్ యూనిట్లకు రూ.3.01 కోట్లు సబ్సిడీగా ఇవ్వబడింది. కర్నూలులో 1000మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటవుతోంది.

## 21. నంద్యాల

చాలా ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న రాయలసీమ ప్రాంత వాసుల డిమాండ్ నంద్యాల - ఎర్రగుంట్ల రైలుమార్గం నిర్మాణాన్ని కేంద్ర ప్రభుత్వం 967 కోట్ల వ్యయంతో పూర్తి చేసింది. అలాగే 39.89 కోట్ల రూపాయల వ్యయంతో నంద్యాల - డోన్ మధ్యలో రోడ్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేశారు. అమృత్ పథకం

కింద నంద్యాలలో 2.25 కోట్ల వ్యయంతో 5047 మంచినీటి కుళాయి కనెక్షన్లు ఇవ్వడంతోపాటు మూడు పార్కులను అభివృద్ధి చేశారు.

## 22. అనంతపురం

అనంతపురం జిల్లా కోసం, భారతదేశంలోనే అతిపెద్ద క్షిపణి వ్యవస్థ, తయారీ మరియు అనుసంధాన కేంద్రం BEL పాలసముద్రం, గోరంట్లలో 1200 ఎకరాల్లో స్థాపించబడింది. అనంతపురంలో సెంట్రల్ యూనివర్సిటీని స్థాపించారు. భారత్ మాల ఫేజ్-2 కింద తాడిపత్రి ముద్దనూరు-మైదుకూరు రహదారి అభివృద్ధి. ప్రధాన మంత్రి స్వాస్థ్య సురక్ష యోజన (పీఎంఎస్ఎస్‌వై) కింద అనంతపురం, విజయవాడ వైద్య కళాశాలలకు రూ.240 కోట్లు మంజూరు. గార్లెదిన్నలో ఉన్న సదరన్ రీజియన్ ఫార్మ్ మెషినరీ ట్రైనింగ్ అండ్ టెస్టింగ్ ఇన్‌స్టిట్యూట్ 4000 మంది రైతులు మరియు 100 మంది సాంకేతిక నిపుణులకు శిక్షణనిచ్చింది.

అనంతపురం జిల్లా తాడిపత్రి మండలం తలారిచెరువులో 500 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. రూ.995 కోట్ల అంచనా వ్యయంతో కర్ణాటక సరిహద్దు నుండి గుత్తి వరకు 4 లేన్ NH-63 అభివృద్ధి. రూ. 345 కోట్లతో గుంతకల్-రాయచూర్ మధ్య 81కి.మీ రైల్వే లైన్ డబ్లింగ్. అమృత్ పథకంలో భాగంగా అనంతపురంలో రూ.2.34 కోట్లతో 4586 నీటి కనెక్షన్లు, 3 పార్కుల అభివృద్ధి, 23900 సీవర్ కనెక్షన్లు, తాడిపత్రిలో రూ.2.04 కోట్లతో 3 పార్కుల అభివృద్ధి పనులు జరిగాయి.

PMAY-U కింద జిల్లాకు 1,58,204 గృహాలు మంజూరు చేయబడ్డాయి మరియు జిల్లా నుండి 5,18,956 మంది రైతులు PM కిసాన్ సమ్మాన్ యోజన లబ్ధిదారులుగా ఉన్నారు. జిల్లాలో ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన కింద 2014-2019 మధ్య కాలంలో 600 కి.మీ పొడవున గ్రామ రహదారులు మంజూరు చేయబడ్డాయి. దక్షిణ భారతదేశంలోని మొదటి కిసాన్ రైలు అనంతపురం నుండి ఢిల్లీకి ప్రారంభించబడింది.

## 23. సత్యసాయి జిల్లా (హిందూపూర్)

శ్రీ సత్యసాయి (హిందూపూర్) జిల్లాలో, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కస్టమ్స్, ఎక్సైజ్ మరియు నార్కోటిక్స్ (NACEN) రూ. 600 కోట్ల అంచనా వ్యయంతో మంజూరు చేయబడింది. ఈ ఏడాది మార్చిలో కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ నిర్మలా సీతారామన్ గారు శాశ్వత క్యాంపస్‌కు శంకుస్థాపన చేశారు. రూ. 13000 కోట్ల వ్యయంతో జిల్లాలో దక్షిణ కొరియా కంపెనీ ద్వారా కేంద్ర ప్రభుత్వ మేక్ ఇన్ ఇండియా ఇనిషియేటివ్ కింద కియా కార్ల తయారీ సంస్థ ఏర్పాటయ్యింది. దీని ద్వారా 1 లక్ష మందికి పైగా ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా ఉపాధిని కల్పించింది.

శ్రీ సత్యసాయి(హిందూపూర్) జిల్లాలోని NP కుంటలో 1500 MW అల్ట్రా మెగా సోలార్ పవర్ ప్లాంట్ స్థాపించబడింది. హిందూపురంలో రూ.2 కోట్లతో 20,410 వాటర్ కనెక్షన్లు, 3 పార్కుల అభివృద్ధి, ధర్మవరంలో రూ.1.96

కోట్లతో 5037 వాటర్ కనెక్షన్లు, 3 పార్కుల అభివృద్ధి, 6938 వాటర్ కనెక్షన్లు, గుంతకల్‌లో రూ.2.1 కోట్లతో 3 పార్కుల అభివృద్ధి పనులు చేపట్టారు. అమృత్ పథకం. 714 కోట్ల అంచనా వ్యయంతో మంజూరైన గుత్తి–ధర్మవరం మధ్య 91 కిలోమీటర్ల రైల్వే లైన్ డబ్లింగ్ పనులు తుది దశలో ఉన్నాయి. ధర్మవరం–పాకాల–కాట్పాడి మధ్య 290కిలోమీటర్ల రైల్వే లైను డబ్లింగ్ రూ.2900 కోట్లతో మంజూరైంది. ధర్మవరం–యెలహంక మధ్య 304కిలోమీటర్ల రైలు మార్గం విద్యుద్దీకరణ పూర్తయింది.

## 24. వైఎస్ ఆర్ (కడప)

వైఎస్ఆర్ (కడప) జిల్లా కోసం, భారత్ మాల ఫేజ్–1 కింద, కర్నూలు నుంచి కడప NH- 40 (గతంలో NH 18) రహదారి రూ. 835 కోట్లతో, మైదుకూరు మరియు బద్వేల్ మధ్య 4 లేన్ల రహదారి అభివృద్ధి, NH–716 కడప జిల్లా చిన్నఓరంపాడు నుంచి నాలుగు లైన్ల అభివృద్ధి పనులు చేపట్టారు. కడప విమానాశ్రయంలో కొత్త టెర్మినల్ బిల్డింగ్ పనులు కొనసాగుతున్నాయి. కడప జిల్లాలోని మైలవరం మండలంలో 1000 MW అల్ట్రా మెగా సోలార్ పార్క్ ను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. రూ. 967 కోట్లతో నంద్యాల నుంచి యర్రగుంట్ల వరకు 123 కిలోమీటర్ల కొత్త రైల్వే ట్రాక్‌ను పూర్తి చేశారు. కడప–బెంగుళూరు మధ్య కొత్త రైల్వే లైన్ రూ. 3,038 కోట్ల అంచనాతో మంజూరు చేయబడింది. కడప–పెండ్లిమర్రి మధ్య 21 కిలోమీటర్ల లైను పనులు పూర్తయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వ సహకారంలో జాప్యం ప్రాజెక్టును ఆలస్యం చేస్తోంది. రూ. 435 కోట్లతో చేపట్టిన 224 కిలోమీటర్ల రేణిగుంట–గుంతకల్ విద్యుదీకరణ పనులు పూర్తయ్యాయి.

అమృత్ పథకంలో భాగంగా కడపలో రూ.1.78 కోట్లతో 9292 వాటర్ కనెక్షన్లు, 4 పార్కుల అభివృద్ధి, 2128 వాటర్ కనెక్షన్లు, ప్రొద్దుటూరులో రూ.2.37 కోట్లతో 3 పార్కుల అభివృద్ధి పనులు జరిగాయి. PMAY–U కింద 1,21,023 గృహాలు మంజూరు చేయబడ్డాయి మరియు 2,72,107 మంది రైతులు ఇప్పుడు

కడప జిల్లా నుండి PM కిసాన్ సమ్మాన్ యోజన లబ్ధిదారులుగా ఉన్నారు. జిల్లాలో ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన కింద 2014-2019 మధ్యకాలంలో 70కి.మీ పొడవున గ్రామ రహదారులు మంజూరయ్యాయి.

## 25. అన్నమయ్య (రాజంపేట)

అన్నమయ్య (రాజంపేట) జిల్లాలో, భారత్ మాల ఫేజ్-2 కింద, మదనపల్లి-పీలేరు మరియు పీలేరు నుంచి ఎన్‌హెచ్-71 నుండి చెర్లోపల్లి వరకు 4 లైన్ల రహదారి అభివృద్ధి పనులు మంజూరు చేయగా, అవన్నీ పనులు పురోగతిలో ఉన్నాయి. అమృత్ పథకంలో భాగంగా మదనపల్లెలో రూ.1.83 కోట్లతో 5070 నీటి కనెక్షన్లు, 3 పార్కుల అభివృద్ధి పనులు చేపట్టారు. ఒంటిమిట్ట వద్ద రూ. 1.68 కోట్లతో రైల్వే ఫుట్ ఓవర్ బ్రిడ్జిని నిర్మించారు. ఓబులవారిపల్లె-కృష్ణపట్నం మధ్య నిర్మించిన 113 కి.మీ. రైల్వే లైన్ రూ.1165 కోట్లతో పూర్తయింది. 2900 కోట్ల అంచనా వ్యయంతో ధర్మవరం-పాకాల-కాట్పాడి డబ్లింగ్ మంజూరు.

## 26. చిత్తూరు జిల్లా

భారత్ మాల ఫేజ్ -1 కింద చిత్తూరు జిల్లాకు భారీస్థాయిలో కేటాయింపులు జరిగాయి. బెంగుళూరు - చెన్నై ఎక్స్ ప్రెస్ వేలో బంగారుపాళ్యం - గుడిపాల సెక్షన్ ఆరులైన్ల రహదారి నిర్మాణం జరిగింది. అలాగే నలగమపల్లి మీదుగా వెళ్తే ఎన్ హెచ్ 69ను 575 కోట్లతో, చిత్తూరు - తాచూర్ హైవేను 1500 కోట్లతో ఆరులైన్లుగా అభివృద్ధి చేస్తున్నారు. అలాగే చిత్తూరు - మల్లవరం రహదారిని 1800 కోట్ల రూపాయలతో అభివృద్ధి పరుస్తున్నారు.

చిత్తూరు జిల్లా కొక్కొరాలకొండలో ట్రెయినింగ్ ఆఫ్ ట్రూప్స్ అండ్ పర్సనల్ ఫెసిలిటీ సెంటర్ ను రూ. 600 కోట్ల వ్యయంతో నెలకొల్పారు. అలాగే ఏర్పేడు, సత్యవేడు, రేణిగుంట మండలాలలోని 708.67 ఎకరాలలో 500.96 కోట్ల వ్యయంతో గ్రీన్ ఫీల్డ్ ఎలక్ట్రానిక్ మ్యాన్యుఫేక్చరింగ్ క్లస్టర్ అభివృద్ధి చేస్తున్నారు. కుప్పం - మరికుప్పం మధ్య 25 కిలోమీటర్లు రైల్వే లైన్ నిర్మాణానికి రూ.249 కోట్లు, శ్రీనివాసపురం - మదనపల్లిల మధ్య 75 కిలోమీటర్ల నిడివితో మరో

రైలు మార్గం నిర్మాణానికి 466 కోట్ల రూపాయలు కేంద్ర రైల్వే శాఖ మంజూరు చేసింది. అమృత్ పథకం కింద 2.43 కోట్ల రూపాయలతో 2575 తాగునీటి కుళాయి కనెక్షన్లు, మూడు పార్కులను అభివృద్ధి చేయనున్నారు.

ప్రధానమంత్రి ఆవాస్ యోజన – అర్బన్ కింద 2,13,854 ఇళ్లు మంజూరయ్యాయి. అలాగే 4,03,258 మంది రైతులు పిఎం కిసాన్ సమ్మాన్ యోజన కింద లబ్ధి పొందుతున్నారు. 2014 నుంచి 2019 మధ్య కాలంలో ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన కింద 120 కిలోమీటర్ల మేరకు గ్రామీణ రహదారులు మంజూరు చేశారు.

**పునర్విభజన చట్టాన్ని దృష్టిలో ఉంచుకునే, కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవతో చట్టంలో పేర్కొన్నవే కాకుండా, పేర్కొననివి, ఎవరూ ఊహించని అనేక ప్రాజెక్టులు, విద్యాసంస్థలు, ఇతర సంస్థలు ఆంధ్రప్రదేశ్‌కు మంజూరు చేసింది. అనేక ప్రాజెక్టులకు భూ కేటాయింపులతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వచ్చింది. అయితే చాలా ప్రాజెక్టులకు సంబంధించి ఆయా భూములను కేంద్రానికి అప్పగించడంలో ఏళ్ల తరబడి సమయం తీసుకుంది. ఈ ఆలస్యం కారణంగా కొన్ని సంస్థల ప్రారంభంలో ఒకింత జాప్యం జరిగివుండవచ్చు. కానీ ప్రతి విషయాన్ని కేంద్రంపైనే నెపం మోపడం రాష్ట్ర ప్రభుత్వానికి భావ్యం కాదు.**

ఆంధ్రప్రదేశ్‌కు మేలు జరగాలనే కేంద్రం ప్రత్యేక ప్యాకేజీకానీ, వెసులుబాటు కానీ లేదా ప్రత్యేక సహాయం గానీ అందిస్తున్నది. భవిష్యత్తులో కూడా అందిస్తుంది. భారతీయ జనతాపార్టీకి తెలుగు ప్రజలతో అనుబంధం ఉంది. వారికి న్యాయం చేసేందుకు ఎల్లవేళలా కట్టుబడి ఉంటుంది. **ఆంధ్రప్రదేశ్‌కు అన్ని విధాల సహాయం చేసిందీ... చేయగలిగేదీ ప్రధానమంత్రి నరేంద్రమోదీగారి ప్రభుత్వమే.**

## చివరి మాట...

## భారతీయ జనతాపార్టీని బలపరుద్దాం...
## రాష్ట్ర పురోభివృద్ధికి బాటలు వేద్దాం


ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రగతిని విస్మరించి వ్యవహరిస్తున్న పార్టీల తీరును గమనించాం...

నాడు అధికారంలో వున్న తెలుగుదేశం గానీ, నేడు అధికారం చెలాయిస్తున్న వైఎస్సార్ కాంగ్రెస్ గానీ స్వీయప్రయోజనాలే పరమావధిగా పనిచేశాయని, చేస్తున్నాయన్నది నిష్ఠుర సత్యం. అనునిత్యం కేంద్ర ప్రభుత్వంపై అసత్య ప్రేలాపనలతో ప్రజానీకంలో అనుమానపు బీజాలు నాటుతూ ఆయా పార్టీలు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొడదాం. భారతదేశ సమగ్రాభివృద్ధే పరమావధిగా పనిచేస్తున్నగౌరవనీయ ప్రధాని శ్రీ నరేంద్ర మోదీగారి నాయకత్వాన్ని బలపరుద్దాం.

సామాన్య ప్రజానీకం ప్రయోజనాలే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు పరుస్తోంది. బడుగు, బలహీన వర్గాల ప్రజానీకం శ్రేయస్సు కోసమే భారత ప్రభుత్వం పనిచేస్తోంది. విభజన చట్టంలో పేర్కొన్న, పేర్కొనని అనేక అభివృద్ధి పథకాలు రాష్ట్రంలో అమలవుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం పేరుమీద అమలుజరుగుతున్న పలు సంక్షేమ పథకాల్లో కేంద్రప్రభుత్వ నిధులున్నాయి. పదుల సంఖ్యలో కేంద్ర విద్యాసంస్థలు ఇక్కడి యువతకు భవిష్యత్తు మార్గనిర్దేశం చేస్తున్నాయి. నిర్దిష్ట ప్రగతి మార్గంలో యావద్దేశం పయనిస్తుండగా, తద్విరుద్ధంగా వ్యవహరించడం ఏమేరకు జనామోదమో గమనించండి...

మీతో కలిసి నడుస్తూ, మీలో ఒకరిగా మసలుకుంటున్న భారతీయ జనతా పార్టీ నాయకత్వాన్ని బలపర్చండి... మీ అంతట మీరే రాష్ట్ర పురోభివృద్ధికి బాటలు వేయండి..

**జై భారత్... జై భారతీయ జనతా పార్టీ**


16245
WDM
GVK
ఆంధ్ర
అభివృద్ధే
ధ్యేయంగా
మా ప్రతి అడుగు
భారతీయ జనతా పార్టీ, ఆంధ్ర ప్రదేశ్.